

'ఇండియా టుడే' వారి ప్రతిష్ఠాత్మక 'ఫేస్ట్ ఆఫ్ ఫేస్ట్స్' అవార్డును ఉప ప్రధాని అద్వానీ చేతులమీదుగా అందుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

# రాష్ట్రానికి 'ఇండియా టుడే' అవార్డు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)
హైదరాబాద్, మే 10 : 90వ దశకంలో భారతదేశంలో వేగంగా ముందుకు వెళుతున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కు ఇండియాటుడే అవార్డు లభించింది. శనివారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎన్. ...

రవే అంశంపై ఇండియాటుడే పత్రిక 19 రాష్ట్రాలలో పరిశోధన జరిపింది. శాంతిభద్రతలు, బడ్జెట్ వనరులలో వృద్ధి, విద్య, ... వ్యవసాయం.

నా బాధ్యత పెరిగింది: బాబు

## AP ahead in march to progress

TIMES NEWS NETWORK

The Chief minister ... on Satur... the awards with his cabinet colleagues and the state's bureaucracy. He said Andhra Pradesh has launched an exercise to assess comparative performance. "We have worked out a series of performance indicators for objectively assessing government performance. The performance indicators help benchmark performance and therefore contribute towards motivating achievement at all levels," he said in his acceptance speech.

While claiming Andhra Pradesh has done well on some p... admitted that the ... so well in ...



L K Advani presents India Today's ... Minister N Chandrababu Naidu ... Related report on page ...

## AP, most improved State

FROM PAGE 1

have 969 indicators, out of which 150 are comm... reflected in si... the world ove... ther refining a... this process," ... Minister said.

The Chief Min... out that the or... the ratings ha... that drought w... tored into their ... "Four out the six ... been drought-... Naidu said.

"The findings o... exercise will help u... those areas where w... improve. While ... Pradesh had made ... progress in many a... still have a long way ... he said.

"I firmly believe In... rich country made p... wrong policies and l... vision. Indians are sec...

### రాష్ట్రానికి ఇండియా టుడే అవార్డు

(1వ పేజీ తరువాయి)
శాంతిభద్రతల విషయంలో కేరళ, విద్య, వైద్యం, మౌలికసదుపాయాలు, పెట్టుబడుల వాతావరణం రంగాలలో గోవా మొదటిస్థానాన్ని పొందగా, వ్యవసాయంలో పంజాబు, వినియోగదారుల మార్కెట్ అంశాలలో ఢిల్లీ ప్రథమస్థానాన్ని సాధించాయి. ఉపప్రధాని ఎల్.కె.అద్వానీ చేతులమీదుగా, శీఘ్రప్రగతి రాష్ట్ర అవార్డును అందుకున్న అనంతరం 'జనాకరక విధానా...

### రాష్ట్రానికి ఇండియా టుడే అవార్డు

(1వ పేజీ తరువాయి)
శాంతిభద్రతల విషయంలో కేరళ, విద్య, వైద్యం, మౌలికసదుపాయాలు, పెట్టుబడుల వాతావరణ రంగాలలో గోవా మొదటిస్థానాన్ని పొందగా, వ్యవసాయంలో పంజాబు, వినియోగదారుల మార్కెట్ అంశాలలో ఢిల్లీ ప్రథమస్థానాన్ని సాధించాయి. ఉపప్రధాని ఎల్.కె.అద్వానీ చేతులమీదుగా శీఘ్రప్రగతి రాష్ట్ర అవార్డును అందుకున్న అనంతరం 'జనాకర్షక విధానాలతో దివాళా' అన్న విషయంపై చంద్రబాబు కీలకోపన్యాసం ఇచ్చారు. జనాకర్షక పథకాలతో స్వల్పకాలంలో ప్రయోజనం సాధించినా, అది దీర్ఘకాలంలో దేశానికి రాష్ట్రానికి చేటు తెస్తుందని ముఖ్యమంత్రి హితవు చెప్పారు. 'ప్రజా సంక్షేమమే ప్రధానంగా, మానవతా దృక్పథంతో' ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్కరణలను అమలు చేస్తుందని, దీనిలో భాగంగానే విద్యుత్, పరిపాలన సంస్కరణలు అమలు చేస్తున్నామని వివరించారు. ప్రజలే ప్రధానంగా విధానాల రూపకల్పన జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ...

# పెరుగుదలలో ఆంధ్ర 'మెరుగు'

## అవార్డు అందుకున్న చంద్రబాబు



శనివారం ఢిల్లీలో 'ఇండియాటుడే' ... అవార్డును ... చేతులమీదుగా అందుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.

### మా జట్టు కృషికి ఫలితమిది

## AP is most improved State

FROM OUR BUREAU

New Delhi, May 10: Andhra Pradesh won the prizes for most improved State and the most improved in respect of consumer markets at a Chief Ministers' conclave.

The awards were announced by *India Today* after assessing the States on various parameters.

Accepting the award, Naidu attributed the development of the State to the team effort of his ministers and diligent civil servants, rather than a solo performance. "This is therefore an award for my team in govern... ment and more so, the people of Andhra Pradesh," he said.

The Chief Minister said "I am happy that *India Today* has assessed the performance of the States ... well thought ...

Andhra Pradesh has performed exceedingly well on some parameters and not so well on some others... We have launched a somewhat similar exercise to assess comparative performance. We have worked out a series of performance indicators for objectively assessing government performance. We

■ Turn to Page 6

## AP adjudged 'Most Improved State'

### ...eoplism, not populism, needed: Babu ■ Rabri walks out over 'Most Backward' billing for Bihar

...ESS NEWS SERVICE

...Delhi, May 10: Andhra ...esh has been adjudged as ...Most Improved State in the ...ry by the *India Today* ... of publications.

...f Minister N Chandrab...aidu received the award ...way in this regard at a ...y-arranged Chief Minis...onclave organised by ...oday here today. The ...as presented by Deputy ...inister L K Advani.

...as adjudged the best ...e over all category.

...of ministers who attended the function included N. ...bu Naidu (Andhra ... Rabri Devi (Bihar), ... Modi (Gujarat) and ...rrikar (Goa).

...KS OUT: However, ... angered over Bihar ...ed as the 'most bac... in the magazine's ... staged a walkout. ... was a victim of a wrong projection which she said she would not tolerate. RJD president Laloo Prasad Yadav, who joined her walkout, threatened to burn copies of the magazine. The organisers, however, managed to persuade him to stay on so that he could address the conclave.

This prompted Advani to say that Bihar, Uttar Pradesh, Madhya Pradesh and Rajasthan had been "historically *jujharu* (enterprising) states," having borne the brunt of foreign invasions for centuries. Socio-economic revival of these states was "one of the strategic components or our strategy to make India a developed nation by 2020," he said.

The deputy prime minister claimed that the NDA Government had "de-politicised and de-ideologised" the Centre-state relations. "A change has occurred at the Centre where many regional parties which have got together to play a major role in national politics."

**BABU'S FORMULA:** Making a computer presentation, Naidu said populism failed to satisfy the masses who were now backing performing governments. What was, therefore, needed now was peoplism, not populism. 'Peoplism' had helped his State make definitive progress in many areas though there was still a long way to go, he said.

Development is a team effort and not a solo performance and that he has been fortunate to lead a team of able ministers and diligent civil servants who have helped the state become a front-runner in many respects.

"We have worked out a series of performance indicators for objectively assessing government performance. The performance indicators help benchmark performance and therefore contribute towards motivating achievement at all levels."

Naidu was of the firm belief that India was a rich country made poor by wrong policies and lack of vision. He s... ted a time-frame for eradicating poverty, and achieving literacy and family planning.

Later, Naidu met Advani and discussed drought relief. Finance Minister Y Ramakrishn... udu, TD Parliamentary Party leader K Yerran Naidu, party leader in the Rajya Sabha C Ramachandraiah and several party MPs attended.



Chandrababu Naidu receiving the 'Fastest Mover in 1990s' award from Deputy Prime Minister L K Advani in New Delhi on Saturday.

# विकसित आंध्र को दो पुरस्कार

नई दिल्ली, 10 मई-(एजेंसियाँ) साप्ताहिक पत्रिका इंडिया टुडे' द्वारा कराए गये एक सर्वेक्षण के मुताबिक गोवा को देश के सबसे बेहतरीन राज्य का दर्जा मिला है, जबकि आंध्र प्रदेश को सबसे तेज तरक्की तथा उपभोक्ता बाज़ार में गणनीय प्रगति करने वाला राज्य बताया गया है। आज यहाँ इंडिया टुडे कांक्लेव में कई पैमानों पर आधारित सर्वेक्षण के परिणामों की घोषणा की गयी तथा राज्यों के प्रतिनिधियों को पुरस्कृत किया गया। समारोह में मुख्य अतिथि के रूप में मौजूद उप-प्रधानमंत्री लालकृष्ण आडवाणी ने पुरस्कार वितरित किये।

इंडिया टुडे द्वारा आंध्र-प्रदेश को तेज़ तरक्की तथा उपभोक्ता बाज़ार में गणनीय प्रगति करने वाले राज्य को पुरस्कार दिए जाने पर आभार प्रकट करते हुए मुख्यमंत्री नारा चंद्रबाबू नायुडू ने कहा कि यह पुरस्कार मेरे लिए नहीं, बल्कि राज्य की जनता तथा मेरे सहयोगियों की कर्मठ कार्यकुशलता के लिए है।

श्री नायुडू ने घोषणा की कि इसी तर्ज पर राज्य में ज़िलों को भी इसी प्रकार के पुरस्कार दिए जाएँगे। उन्होंने कहा कि सर्वश्रेष्ठ ज़िलों के चयन के लिए राज्य सरकार 969 मापदण्ड अपना रही है। उन्होंने बताया कि विश्व भर के इन्हीं मापदण्डों में से 150 का चयन कर इन्हें अपनाया गया है। उन्होंने कहा कि इंडिया टुडे का यह पुरस्कार राज्य को अपनी खामियों पर गौर करने का अवसर भी दिया है तथा आशा जताई कि अन्य क्षेत्रों में भी विकास के लिए सरकार और बेहतर प्रयास करेगी।

मुख्यमंत्री ने इस अवसर पर छोटे राज्यों की कमियों को उजागर करते हुए कहा कि बड़े राज्य ही सही मायने में विकास के पथ पर आगे बढ़ सकेंगे। उन्होंने उदाहरण के रूप में आंध्र-प्रदेश तथा कर्नाटक का उल्लेख किया।

# ఎనిమిదేళ్ళ ప్రగతి



# ప్రతి నీటి బొట్టును వినియోగిద్దాం సమృద్ధిగా దిగుబడులు సాధిద్దాం



గత 40 సంవత్సరాలుగా ఎన్నడూ లేనంత కరవు పరిస్థితులను రాష్ట్రం ఎదుర్కొంటున్నది. తీవ్ర వర్షాభావ పరిస్థితులవల్ల, అడవులు అంతరిస్తుండడం వల్ల, విచక్షణా రహిత వినియోగం వల్ల భూగర్భ జల మట్టాలు అంతకంతకూ తగ్గి పోతున్నాయి. ఈ స్థితిలో తక్కువ నీటితో ఎక్కువ భూమి సాగు చేసి, అతి ఎక్కువ దిగుబడి సాధించాల్సిన అవశ్యకత ఎంతో ఉంది.

సేద్యపు రంగంలో అధిక ఉత్పాదకత సాధించడం ప్రధానమైన అంశం. రైతాంగానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికీ సేద్యపు నీరు అతి ముఖ్యమైన వనరు. అయితే ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకుని అధిక ఉత్పత్తులు సాధించటానికి నీటిని పొదుపుగా, ప్రణాళికా బద్ధంగా, శాస్త్రీయంగా వినియోగించుకొని మంచి దిగుబడులు సాధించే విధానమే "డ్రిప్ఇరిగేషన్".

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మైక్రో ఇరిగేషన్ పథకానికి ఇదే ఆయువు పట్టు. భూగర్భ జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించుకునే మేలైన పద్ధతుల్లో డ్రిప్ ఇరిగేషన్, మైక్రోస్ప్రేయర్లు, స్ప్రింక్లర్లు వంటివి రైతులకు అందుబాటులోకి రావడంతో ఉద్యాన పంటలకు ప్రాధాన్యత పెరిగింది.

నీటి వినియోగంపై రాష్ట్రప్రభుత్వం ఈ నెల 5 నుండి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా జలచైతన్య కార్యక్రమాన్ని చేపట్టి ఒక ప్రజాఉద్యమంగా అమలు చేసింది. నీటిని పొదుపుగా ఎలా వాడుకోవాలో గ్రామ గ్రామాన ప్రజల భాగస్వామ్యంతో తెలియపరిచింది.

అదే స్ఫూర్తి రైతులలో కూడా రావాలని సేద్యపు రంగంలో మైక్రో ఇరిగేషన్ విధానాన్ని ప్రతిష్ఠాత్మకంగా రూపొందించింది. ఎంపిక చేసిన కొన్ని మండలాల్లో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు పర్చాలని నిర్ణయించింది.

## ప్రాజెక్టు స్వరూపం :

- ప్రాజెక్టు విలువ మొత్తం 1,120 కోట్ల రూపాయలు
- రాష్ట్రంలో గుర్తించబడిన కొన్ని మండలాల్లో అన్ని వర్గాల రైతులకు ప్రాతినిధ్యం. అయితే బోరు, విద్యుత్ సౌకర్యం కలిగి ఉండాలి.
- 50 శాతం సబ్సిడీ కాగా మిగిలిన 50 శాతం రైతు సొంతంగా కాని, బ్యాంక్ ద్వారా ఋణం రూపంలో కాని భరించాలి.
- ప్రసిద్ధి చెందిన అన్ని డ్రిప్ తయారీ కంపెనీల వారు ఇందులో పాల్గొంటున్నారు.
- అమలులో ఉన్న మండలాల్లో డ్రిప్ కంపెనీల డీలర్ నెట్‌వర్క్ స్థాపిస్తారు.
- 5 సంవత్సరాల పాటు డ్రిప్ కంపెనీల వారు మేలైన రకాల వినియోగం, మొక్కలు నాటే విధానం, నీటి పారుదల, ఫెర్టిలైజేషన్ వంటి అంశాలలో రైతులకు సహకరిస్తారు.
- ఉద్యానవన పంటలకే కాకుండా మల్బరి, చెరకు, అన్ని వ్యవసాయ పంటలకు మైక్రోఇరిగేషన్ సౌకర్యం ఉంటుంది.

## మైక్రోఇరిగేషన్ పద్ధతులు :

సన్నని ప్లాస్టిక్ గొట్టాల ద్వారా నీటిని తీసుకొని వచ్చి మొక్కల వేళ్ళ వద్ద డ్రిప్పర్ల ద్వారా బొట్లు బొట్లుగా నీరు, ఎరువు అందించే విధానమే "మైక్రోఇరిగేషన్-ఫెర్టిగేషన్" అంటారు.

## ప్రాజెక్టు పరిధి :

రాష్ట్రంలో ఎంపిక చేసిన మండలాల్లో మొదటి దశలో 2.5 లక్షల హెక్టార్లలో ఈ పథకాన్ని అమలు చేస్తారు.
ఇప్పటికే 22 జిల్లాలకు సంబంధించి ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేయడం జరిగింది. మొదటి దశ 2003 నుండి 2005 వరకు అమలులో ఉంటుంది.

## మైక్రోఇరిగేషన్ వల్ల లాభాలు:

- 50% వరకు సాగు నీరు ఆదా అవుతుంది.
- నీటిని దాదాపు రెండు నుంచి మూడింతల విస్తీర్ణమైన భూమికి అందించవచ్చు.
- మొక్కలు / చెట్లు ఏపుగా పెరిగి, త్వరితంగా పక్వానికి వచ్చి అధిక దిగుబడులను సాధించవచ్చు.
- మొక్కలకు నీరు నేరుగా అందించడం వల్ల ఉపరితలం నుండి నీరు వృధా అయ్యే అవకాశం వుండదు.
- కరెంటు వినియోగంలో దాదాపు 40-45% పొదుపు చేయవచ్చు.
- పోషక పదార్థాల వినియోగ సామర్థ్యం పెరిగి (80%-90%) రసాయనిక ఎరువుల పొదుపు.
- నేలను చదును చేయటం, గట్లు కట్టటం, కాలువలు తవ్వటం, బోదెలు చేయ్యటం నీటిని పారగట్టటం మొదలైన పనులు ఉండవు.
- ఎరువులు వేయడానికి అయ్యే ఖర్చు ఆదా.
- కలుపు మొక్కల సమస్య బాగా తగ్గిపోయి వాటి నిర్మూలనకు అయ్యే కూలీల ఖర్చులో కూడా ఆదా.
- లవణాలు కలిసివున్న నీటిని కూడా ఉపయోగించుకోవచ్చు.
- దీని వల్ల భూసారానికి మరియు భూసమతుల్యతకు ఎటువంటి హాని కలగదు.
- చీడ పీడల బెడద తక్కువగా వుంటుంది.
- దిగుబడి నాణ్యత కూడా పెరుగుతుంది.

సేద్యపు రంగంలో ఎన్నోమార్పులు వస్తున్నాయి. ఉద్యాన, వాణిజ్య పంటలకు ప్రాధాన్యత పెరుగుతోంది. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో రైతు ఆధునిక సేద్యపు పద్ధతులు అలవర్చుకోవాలి. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అందుకొని సలహాలను పాటించి సేద్యపు రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాలి. మైనర్ ఇరిగేషన్‌లో మరెన్నో అద్భుతాలు సాధించి ఆదర్శంగా నిలవాలి.



బంగారు గని కన్నా జలమే మిన్న

# విషయ సూచిక

హైదరాబాదు - 33

పేజీ సంఖ్య


1. ఎనిమిదేళ్ల ప్రగతి 1
2. జన్మభూమి 3
3. పచ్చదనం-పరిశుభ్రం 4
4. నీరు-మీరు, జల చైతన్యం 5
5. స్వయం సహాయక బృందాలు 8
6. వెలుగు 13
7. సంక్షేమ కార్యక్రమాలు 15
8. బలహీన వర్గాల గృహ నిర్మాణం 29
9. పౌర సరఫరాలు 30
10. త్రాగునీటి కల్పన 32
11. వైద్యం, ఆరోగ్యం 34
12. కుటుంబ సంక్షేమం 37
13. విద్య 40
14. క్రీడలు 46
15. ఐ.టి. 48
16. మౌలిక సదుపాయాలు (రోడ్లు, విద్యుత్, నీటిపారుదల) 51
17. వ్యవసాయం, అనుబంధ రంగాలు 64
18. అడవుల అభివృద్ధి 68
19. పారిశ్రామికాభివృద్ధి 69
20. పర్యాటక రంగం 72
21. సంస్కరణలు (ద్రవ్య, విద్యుత్, పి.ఎస్.యు.లు, గ్రామ, పట్టణ) 73
22. ప్రకృతి వైపరీత్యాలు 83
23. శాంతి సౌభాగ్యాలు 86
24. సుపరిపాలన 87
25. పనితీరు సూచికలు 89
26. కీలక రంగాలపై పెరిగిన వ్యయం 91
27. అవినీతిపై సమరం 92
28. ప్రశంసల జల్లు 92

# ఎనిమిదేళ్ళ ప్రగతి

'స్వర్ణాంధ్ర'! తెలుగుజాతిని తట్టిలేపిన చైతన్య నాదం! జనజాగృత మహా మహిమాన్విత మహత్తర వేదం.. జనన్నినాదం!! స్వర్ణాంధ్ర లక్ష్యంగా, 'విజన్ 2020' సాధనంగా జనచేతన కేతనమై మహోద్యమంగా సాగుతున్న 'జన్మభూమి' ప్రగతి మహాప్రస్థాన రథం అప్రతిహతంగా సముజ్వల భవిష్యత్తు వైపు పరుగులు తీస్తున్నది. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చి, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చేపట్టిన 'జన్మభూమి' జయజయ ధ్వానాలు అందుకుంటున్నది.

ప్రజల భాగస్వామ్యంతో గ్రామగ్రామాన చైతన్యస్ఫూర్తిని, దీప్తిని రగిలించిన ఈ శతాబ్దపు అత్యున్నత కార్యక్రమం 'జన్మభూమి'. 1997 జనవరి 1న రాష్ట్రమంతటా ప్రారంభించిన 'జన్మభూమి' కార్యక్రమం అనతి కాలంలోనే ప్రజలను మునుముందుకు నడిపించే మహోద్యమంగా రూపుదిద్దుకున్నది. సమాజ పునర్నిర్మాణానికి దోహదపడే త్యాగనిరతి, ఆత్మగౌరవం, కష్టించి పనిచేయడం, సమానత్వం, జవాబుదారీతనం, పారదర్శకత్వం మొదలైన సదాశయాల, సమున్నత లక్ష్యాల కేంద్రంగా 'జన్మభూమి' పరిణతి చెందింది. ఇప్పటివరకు జరిగిన 18 విడతల 'జన్మభూమి' కార్యక్రమాల కింద సుమారు రూ.1819.27 కోట్ల అంచనాతో 1,25,350 సామాజిక పనులు చేపట్టారు. ఇది నిజంగా తెలుగుజాతి గర్వించతగిన శుభ సందేశం...

రాష్ట్ర సర్వతోముఖ వికాసానికి, బడుగు, బలహీన వర్గాలు, మహిళల అభివృద్ధికి పెక్కు కార్యక్రమాలు చేపట్టారు. దేశంలోనే ప్రప్రథమంగా 'విజన్ 2020' అనే మహత్తర సుదీర్ఘ పథకానికి రూపకల్పన చేసి, ఆ దిశలో ప్రజల్ని జాగృతం చేయడమే కాకుండా పేదరిక నిర్మూలనలో, రాష్ట్ర పురోభివృద్ధిలో గణనీయమైన ప్రగతిని సాధించారని, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రమే సాధించిన బృహత్తర లక్ష్యమని పలు రంగాల నుంచి ప్రశంసల జల్లు కురిసింది. అఖిల భారత స్థాయిలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ముందడుగు వేస్తున్నదని 'ఇండియా టుడే' వంటి ప్రతిష్ఠాకరమైన పత్రిక ప్రశంసించడం మన ప్రభుత్వ కర్తవ్య దీక్షకు ప్రత్యక్ష తార్కాణంగా పేర్కొనవచ్చు. కరవు కరాళ నృత్యం చేస్తున్నప్పటికీ తుపానులు, వరదలు వంటి ప్రకృతి బీభత్సాలు నిర్దాక్షిణ్యంగా విరుచుకు పడినప్పటికీ గత 2000-2001 సంవత్సరంలో మన అభివృద్ధి రేటు 6.74 శాతంగా నమోదైంది. దీనిని దృష్టిలో ఉంచుకొని 'విజన్ 2020'లో 9 నుంచి 10 శాతం లక్ష్యంగా అభివృద్ధి రేటును నిర్దేశించడం జరిగింది. రాష్ట్రంలోని మన వనరులను సక్రమంగా వినియోగించుకుంటూనే సత్వర అభివృద్ధి కోసం ప్రభుత్వం వివిధ సంస్థల నుంచి, ముఖ్యంగా ప్రపంచ బ్యాంకు నుంచి అతి తక్కువ వడ్డీతో, కొంత సబ్సిడీతో పెద్ద ఎత్తున రుణాలు తెచ్చుకోగలిగింది.

సామాన్యుని సామాజిక, ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పెను సంస్కరణలకు శ్రీకారం చుట్టడం జరిగింది. సామాన్యునిపై ఎక్కువ భారాలు మోపకుండా బడ్జెట్‌లో మౌలిక కేటాయింపులు పెంచి ప్రగతికి కొత్త ద్వారాలు తెరచిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదే! అనేక సంక్షేమ, ప్రగతి పథకాలు చేపట్టి స్వర్ణాంధ్ర దిశగా ప్రయాణాన్ని వేగిరం చేయటం జరిగింది.

వైద్య, ఆరోగ్య రంగం, విద్య, క్రీడలు, వ్యవసాయం, నీటిపారుదల, స్థానిక సంస్థలు, ఉపాధికల్పన, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, పర్యాటక రంగం, సంక్షేమం, గృహ నిర్మాణ రంగం, మౌలిక సదుపాయాల కల్పన, విద్యుత్, పరిశ్రమలు, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ వంటి ఎన్నో రంగాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర సర్వతోముఖ వికాసానికి కృషిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం 'విజన్ 2020' లక్ష్యసాధనే దీక్షగా మునుముందుకు పయనిస్తోంది. గ్రామ సచివాలయాల ఏర్పాటుతో ప్రభుత్వం ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణులకు చేరువైంది.

సామాజిక ప్రగతికి అవరోధాలుగా నిలిచిన అనేక సవాళ్లను అధిగమించి, పన్నుల వసూళ్లను పటిష్టంగా అమలుపరిచి, అనుత్పాదక వ్యయాన్ని గణనీయంగా తగ్గించారు. సామాన్య ప్రజలపై భారం పడకుండా బడ్జెట్ బేస్‌ను విస్తృతం చేశారు.

గతంలో కేవలం స్వప్నాలుగా మిగిలిపోయిన ఎన్నో బృహత్కార్యాలను సుసఫలం చేసిన ఘనత కూడా ప్రస్తుత ప్రభుత్వానిదే. 'జల సంరక్షణ మిషన్, సంపూర్ణ అక్షరాస్యతా మిషన్, పేదరిక నిర్మూలనా మిషన్, ఉపాధి కల్పనా మిషన్' వంటి సమున్నత సత్సంకల్పాలను సుసాధ్యం చేసిన అపూర్వ గౌరవం ఈ ప్రభుత్వానిదే.

సుసంపన్నమైన గ్రామీణ వ్యవస్థను నిర్మించడానికి, ఆకలి, చీకటి లేని తేజోవంతమైన జాతిని తీర్చిదిద్దడానికి అనేక ప్రగతి పథకాలతో పాటు సంక్షేమ, చైతన్య కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ప్రజలను వివిధ అంశాలపై చైతన్యవంతం చేయడానికి ప్రభుత్వం అనేకసార్లు పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించింది. పచ్చదనం-పరిశుభ్రం, చదువుల పండుగ, జల చైతన్యం వంటి వాటిపై ప్రజల్లో ఎంతో అవగాహన పెంపొందించి సత్ఫలితాలు సాధించింది. దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిన 'డ్వాక్రా' పథకం లక్షలాది మంది మహిళల జీవితాల్లో వెలుగులు నింపింది.

సమున్నత లక్ష్యంతో ప్రారంభించిన 'వాటర్‌షెడ్లు' బంజరు భూముల్లో బంగారు పంటలు పండిస్తున్నాయి. సాగునీటి సంఘాలు, వనసంరక్షణ సమితులు వంటి అనేక సంఘాలు గ్రామీణ వ్యవస్థ స్వరూపాన్నే మార్చివేశాయి. 'చెట్ల పెంపకం, చదువుల పండుగ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన' వంటి పెక్కు సదాశయాలు ప్రజల్లో సామాజిక ప్రగతి పట్ల సదవగాహనను, నిబద్ధతను పెంపొందించాయి.

"మన భవితకు మనమే బాధ్యులం. దృఢదీక్ష, సంకల్పబలం ఉంటే సాధించలేనిది ఏదీ లేదు. గతించిన మన తాతల తండ్రుల సుసంపన్నమైన వారసత్వ సంపదకు వారసులమైన మనం ఇంతకంటే ఘనమైన చరిత్రను రాబోయే తరాలకు అందించినపుడే మన జన్మ చరితార్థమవుతుంది. అందుకే వర్తమానాన్ని స్వర్గధామం చేద్దాం' '... ఈ వ్యాఖ్యలు మన ప్రభుత్వాధినేత విజన్ 2020 సృష్టికర్త మాన్య శ్రీ చంద్రబాబునాయుడు గళంలోంచి జాలువారిన స్వర్ణాంధ్ర స్వరదీపికలు.





# జన్మభూమి

- ★ తెలుగుజాతి చరిత్రలో సువర్ణాధ్యాయం 'జన్మభూమి'
- ★ రైతులు, మహిళలు, బలహీన వర్గాలకు ప్రయోజనాలు
- ★ 18 విడతల్లో సాగిన అభివృద్ధి ప్రక్రియ
- ★ ప్రతి విడతలో 70,898 జనావాసాలు, వార్డులలో కార్యక్రమాన్ని అమలు చేసారు
- ★ ఆర్థికేతరావసరాలకు సంబంధించిన 2.70 లక్షల విజ్ఞప్తులు పరిష్కరించారు.
- ★ వ్యక్తిగత కుటుంబ అవసరాలకు సంబంధించిన 62.78 లక్షల విజ్ఞప్తులు పరిష్కరించారు.



తెలుగుజాతి చరిత్రలో సువర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టిన ప్రజా ఉద్యమం ఇది. ప్రజల భాగస్వామ్యంతో గ్రామగ్రామాన చైతన్యం వెల్లివిరుస్తోంది. వ్యక్తిగతంగా, సమిష్టిగా ప్రజలందరూ అభివృద్ధికి తమ వంతు కృషిచేసే ఈ మహోన్నత కార్యక్రమాన్ని 1997, జనవరి 1వ తేదీన రాష్ట్రమంతటా ప్రారంభించారు. సమాజ పునర్నిర్మాణానికి ఉపయోగపడే త్యాగనిరతి - నిరంతర కృషి - నిజాయితీ - ఆత్మగౌరవం - కష్టించి పనిచేయడం - సమానత్వం - చురుకైన భాగస్వామ్యం - పారదర్శకత్వం - జవాబుదారీతనం మొదలైన విలువలు జన్మభూమికి ఉన్న ప్రత్యేకతలు.

'జన్మభూమి' కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదు - ప్రజల భాగస్వామ్యంతో కొనసాగే నిరంతర అభివృద్ధి ప్రక్రియ అది. ప్రతి ప్రభుత్వ శాఖ, ప్రజా సంస్థ జన్మభూమికి స్ఫూర్తినిస్తున్నాయి. ఇప్పటివరకు 18 విడతల జన్మభూమి కార్యక్రమాలు పూర్తి అయ్యాయి. కడచిన జన్మభూమి కార్యక్రమాలు సాధించిన విజయాల స్ఫూర్తితో పదిహేడవ జన్మభూమిని 'రైతు-మహిళా జన్మభూమి'గా అమలు చేశారు. ఈ జన్మభూమి ద్వారా రైతులకు పలు ప్రయోజనాలు కల్పించారు. మహిళా సంక్షేమానికి సంబంధించిన ఎన్నో చర్యలను అమలు చేశారు. అక్షర సంక్రాంతి, వైద్య, ఆరోగ్య శిబిరాలు, పశువైద్య శిబిరాలు, ఖరీఫ్ సూచనలు, జల సంరక్షణ, వాటర్‌షెడ్స్ నిర్వహణ, మహిళలకు పించన్లు, గ్యాస్ కనెక్షన్ల పంపిణీ తదితర కార్యక్రమాలను అమలుచేశారు. బాల కార్మికులకు విముక్తి, కుటుంబ సంక్షేమం, జనాభా విధానం, వికలాంగులకు వస్తు, పరికరాల పంపిణీ, హెచ్.ఐ.వి./ఎయిడ్స్‌పై అవగాహన వంటి అంశాలకు ఈ సందర్భంగా ప్రాధాన్యత లభించింది. 18వ జన్మభూమి జనవరి 2003లో అమలు చేశారు.

రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ మెరుగైన జీవనాన్ని సమకూర్చే లక్ష్యంతో చేపడుతున్న 'జన్మభూమి' కార్యక్రమంలో భాగంగా ప్రతిసారి అన్ని గ్రామ పంచాయతీలలోనూ, మునిసిపల్ వార్డులలోనూ గ్రామసభలను నిర్వహించారు. ప్రజలు తమ అవసరాలను గుర్తించి వాటికి ప్రాధాన్యతలు నిర్ణయించడం, తద్వారా ప్రభుత్వం వాటి పరిష్కారానికి కృషి చేపట్టడం జరుగుతోంది.

18వ విడతగా కడపటిసారి జరిగిన 'జన్మభూమి'లో బలహీన వర్గాల సంక్షేమంపై ప్రధానంగా దృష్టిని సారించారు.

## 18 విడతలుగా అమలు జరిగిన జన్మభూమిలో సాధించిన విజయాలు :

- ◆ ప్రతి విడతలో 70,898 జనావాసాలు, వార్డుల్లో కార్యక్రమాన్ని అమలు చేశారు. 18వ విడతలో 1,256 బృందాలను ఏర్పాటు చేశారు. 25,580 గ్రామసభలు నిర్వహించారు.

- ఆర్థికేతర అవసరాలకు సంబంధించిన 3.09 లక్షల విజ్ఞప్తులను స్వీకరించి, 2.79 లక్షల మేర పరిష్కరించారు.
- వ్యక్తిగత కుటుంబ అవసరాలకు సంబంధించిన 75.34 లక్షల విజ్ఞప్తులు అందగా, వాటిలో 62.85 లక్షల మేర విజ్ఞప్తులను పరిష్కరించారు.
- 9.44 లక్షల మంది అర్హులైన దంపతులకు కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను తెలియజేశారు.
- 3.94 లక్షల ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించి 269.44 లక్షల మందికి చికిత్స చేశారు. 8.11 లక్షల మందికి వ్యాధి నిరోధక టీకాల మందు పంపిణీ చేశారు. మలేరియా నివారణ క్రింద 3.58 లక్షల మందికి వైద్య సేవలు అందించారు.
- ప్రాణాంతక వ్యాధి 'ఎయిడ్స్' నివారణకు 3.57 లక్షల వైద్య శిబిరాలను నిర్వహించారు. 11,876 దంత వైద్య చికిత్సా శిబిరాలను కూడా ఏర్పాటుచేసి 3.64 లక్షల మంది పిల్లలకు చికిత్స చేశారు.
- 1.75 లక్షల మంది క్షయ రోగులను చికిత్స నిమిత్తం గుర్తించారు.
- కంటి జబ్బులున్న 8.63 లక్షల మందిని గుర్తించి చికిత్సకు ఏర్పాట్లు చేశారు.
- పర్యావరణ పరిరక్షణ కింద 1087.06 లక్షల మొక్కలు నాటారు.
- పారిశుధ్యంలో భాగంగా 14.60 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశారు.
- 62,130 మంచినీటి వనరులకు మరమ్మతులు జరిగాయి. 89,390 నీటి వనరుల్లో లక్షా 76 వేల పొగరాని పొయ్యిలు పంపిణీ చేశారు.
- 29.80 లక్షల వాహనాలను కాలుష్య పరీక్షల నిర్వహించి అందులో 8.17 లక్షల వాహనాలకు సర్టిఫికెట్లు మంజూరు చేశారు.
- 4.93 లక్షల ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించి 1495.18 లక్షల పశువులకు చికిత్స చేశారు. 11 నుండి 18 విడతల జన్మభూమి కార్యక్రమాలలో 143.22 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చారు.
- 2.49 లక్షల మంది వికలాంగులకు లబ్ధి చేకూరింది. వీరితో అవసరమైన వారికి మూడు చక్రల సైకిళ్లు, కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు, ఊతకర్రలు పంపిణీ చేశారు. పింఛన్లు అందజేశారు. 68,976 మందికి పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఎం.ఆర్. స్కాలర్‌షిప్‌లు, నిరుద్యోగ భృతి, వివాహ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

## పచ్చదనం - పరిశుభ్రం

- ★ 55 విడతల నిర్వహణ
- ★ 'గ్రీన్ సిటీ', 'క్లీన్ సిటీ' గా హైదరాబాద్‌కు అవార్డు
- ★ పాఠశాలల్లో గ్రీన్ బ్రిగేడ్స్
- ★ 8.57 కోట్ల మొక్కలు నాటారు
- ★ విద్యార్థులు, ప్రభుత్వోద్యోగుల క్రియాశీల పాత్ర



పర్యావరణ పరిరక్షణకు ప్రపంచమంతటా అమిత ప్రాధాన్యం ఇస్తున్నారు. రాష్ట్ర ప్రజల్లో ప్రతి ఒక్కరు పరిశుభ్రమైన వాతావరణంలో సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే సదాశయంతో రాష్ట్ర ప్రభుత్వం 'పచ్చదనం-పరిశుభ్రం' కార్యక్రమాన్ని ప్రారంభించింది. సెప్టెంబర్ 10, 1998లో శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమం మే 2003





వరకు 55 విడతలు పూర్తయ్యాయి. ఇందులో భాగంగా 8.57 కోట్ల మొక్కలు నాటి 'పచ్చదనం' కార్యక్రమానికి ఉద్యమ రూపాన్ని, విశిష్టతను కల్పించారు.

### విజయాలు

- హైదరాబాద్ నగరానికి 4 సార్లు క్లీన్ సిటీ, గ్రీన్ సిటీ అవార్డు లభించింది.
- మొత్తం 532.54 లక్షల మంది విద్యార్థులు, ప్రభుత్వోద్యోగులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

### 'పచ్చదనం-పరిశుభ్రం' 55 విడతలలో...

- 857.82 లక్షల మొక్కలను వివిధ సంస్థల ప్రాంగణాల్లో నాటారు.
- 2.07 లక్షల గ్రీన్ బ్రిగేడ్స్‌ను పాఠశాలల్లో ఏర్పాటు చేశారు.
- 7.92 లక్షల ర్యాలీలు నిర్వహించారు.
- 622.37 లక్షల మంది ప్రజలు ఈ ర్యాలీలలో పాల్గొన్నారు.
- 72,495 కి.మీ. పొడవైన మురుగుకాల్వలలో పూడిక తీసే పనులు నిర్వహించారు.
- 20.82 లక్షల మంచినీటి వనరులు శుభ్రం చేసి క్లోరిన్ చల్లారు.
- సుమారు 11.33 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించారు.
- 79,597 మార్కెట్ ప్రాంతాలు, 28,705 పశువధశాలలు, 12,275 మున్సిపల్ పార్కులు శుభ్రం చేశారు.
- 25.23 లక్షల సంస్థల ప్రాంగణాలను పరిశుభ్రపరిచారు.

## నీరు-మీరు మరియు జల చైతన్యం

- ★ ఇప్పటి వరకు ఆరు విడతల నిర్వహణ.
- ★ 31,10,584 నిర్మాణాల ఏర్పాటు.
- ★ ఇందుకు గాను 1,767 కోట్ల రూపాయలు ఖర్చు చేయటం జరిగింది.



వృథాగా పోయే నీటిని నిల్వచేసి ప్రజల భాగస్వామ్యంతో భూగర్భ జలాలను రీచార్జి చేయవలసిన ఆవశ్యకత ప్రస్తుతం ఎంతైనా ఉంది. మన రాష్ట్రంలో ఏడాదికి సగటు వర్షపాతం 898 మి.మీ., అయితే ప్రాంతానికీ ప్రాంతానికి మధ్య వర్షపాతంలో తేడా వుంది. సగటు వర్షపాతం కోస్తా ప్రాంతంలో 1037 మి.మీ.లు, తెలంగాణాలో 956 మి.మీ.లు కాగా, రాయలసీమలో 671 మి.మీ.లు. ఈ వర్షపాతం ద్వారా 8,691 శతకోటి ఘనపు టడుగుల (టిఎంసి) నీరు లభిస్తుండగా అందులో 9 శాతం అంటే 777 టిఎంసిలు మాత్రమే భూగర్భ జలాల్లోకి చేరుతోంది. వాన నీటిలో 41 శాతం ఆవిరైపోతుండగా, 41 శాతం ప్రవాహం రూపంలో వ్యర్థమై పోతోంది. మిగిలిన 9 శాతం నేలలో తేమగా ఇంకిపోతుంది.

సుస్థిర జల సంరక్షణ, సమర్థ వినియోగం లక్ష్యాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీరు-మీరు కార్యక్రమాన్ని ప్రారంభించింది. నీటి సంరక్షణ కార్యక్రమాలలో నిమగ్నమైన వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించడం, ప్రజా భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం

దీని లక్ష్యం.

12వ విడత జన్మభూమి సందర్భంగా 2000 మే 1వ తేదీన 'నీరు-మీరు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాన నీటిని సంరక్షించి భూగర్భ జల మట్టాలను పెంచే దిశలో నీరు-మీరు కార్యకలాపాలను ముమ్మరంగా చేపట్టారు.

## నీటి సంరక్షణ మిషన్

ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం 2000 మే లో రాష్ట్ర స్థాయి జల సంరక్షణ సమితిని ఏర్పాటుచేసింది. జల సంబంధమైన విషయాలలో నిపుణులైన అన్నాహజారే, చండీ ప్రసాద్ భట్, రాజేంద్రసింగ్, సిహెచ్ హనుమంతరావు, టి. హనుమంతరావు మొదలైనవారు ఇందులో సభ్యులు. గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ దీనికి ముఖ్య కార్యనిర్వహణాధికారిగా వ్యవహరిస్తున్నారు. జల సంరక్షణ, దాన్ని జాగ్రత్తగా వాడుకోవడంపై విధానాల రూపకల్పనలో మార్గదర్శకత్వం వహించేందుకు జల సంరక్షణ సమితి ఎప్పటికప్పుడు సమావేశమవుతుంది.

## మిషన్ లక్ష్యాలు

- రాష్ట్ర స్థాయిలో నీటి సంరక్షణ, సక్రమ వినియోగాలపై నిర్దిష్ట ప్రణాళికకు రూపకల్పన.
- నీటి సంరక్షణ, వినియోగంలో పాలుపంచుకుంటున్న వివిధ ప్రభుత్వ శాఖల ప్రణాళికలను, కార్యక్రమాలను అనుసంధానం చేస్తూ నిర్దిష్ట కాలపరిమితితో కూడిన ప్రణాళికలకు రూపకల్పన.
- నీటి సంరక్షణ, వినియోగంలో తక్కువ ఖర్చుతో కూడిన, సమర్థమైన పద్ధతుల ప్రోత్సాహానికి కృషి.
- నీటి సంరక్షణ, సమర్థ నీటి వినియోగ విధానాలలో సిద్ధాంతపరమైన అంశాలపై చర్చ ప్రారంభించి ప్రజలలో అవగాహన పెంపొందించడం.

## నీటి కొరత గల ప్రాంతాల వర్గీకరణ

జల సంరక్షణకు ప్రాధాన్యత నిచ్చేందుకు 494 మండలాలను భూగర్భ జలశాఖ భూగర్భ నీటి లోతు ఆధారంగా ఐదు తరగతులుగా విభజించింది. వీటిలో మొదటి మూడు తరగతులకు నీటి సంరక్షణలో అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది.

| తరగతి | భూగర్భ జలమట్టం |
|---|---|
| 1 | 20 మీటర్ల కంటే ఎక్కువ. |
| 2 | 15-20 మీటర్ల మధ్య |
| 3 | 10-15 మీటర్ల మధ్య |
| 4 | 5-10 మీటర్ల మధ్య |
| 5 | 5 మీటర్ల కంటే తక్కువ. |

భూగర్భ నీటి వినియోగం, భూమిలోకి ఇంకే నీటి కన్న అధికమైన ప్రాంతాలను డార్క్ ప్రాంతాలుగా ప్రకటించింది.

## వినూత్న ప్రయోగాలు, విజయాలు

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వాన నీటిని సంరక్షించేందుకు అనేక వినూత్న పద్ధతులను అభివృద్ధి చేశారు. అవి :

- చెరువుల అనుసంధానం : చెరువులు నిండినప్పుడు పొంగిపొర్లే నీరు వృధా కాకుండా తక్కువ నీటి వనరులున్న చెరువులకు మళ్ళేందుకు చెరువులను చిన్న చిన్న కాల్వలతో అనుసంధానం చేసి గట్లను పటిష్ఠం చేస్తారు.





- ఎండిన బావుల ద్వారా రీచార్జి : ఎండి, పాడుబడిన బావులలోకి వాన నీటి ప్రవాహాలను మళ్ళించి భూగర్భజలాలను రీచార్జి చేస్తారు.
- ఆక్రమణల తొలగింపు : చెరువు గట్లు, అడవుల హద్దులలో ఆక్రమణల తొలగింపు.
- మళ్ళింపు వ్యవస్థలు : చిన్న చిన్న ఆనకట్టలు నిర్మించి వాగులు వంకలు నీటిని పిల్ల కాల్వల ద్వారా చెరువుల్లో నింపుతారు.
- సంకెన్ పిట్‌లు : గల్లీలలో రీచార్జికి తక్కువ ఖర్చుతో కూడిన సదుపాయం ఇది.
- చెక్‌డ్యామ్‌ల పరంపర : వరుసగా చెక్‌డ్యాంల నిర్మాణం ద్వారా వాగుల్లో ప్రవాహాన్ని పెంచుతారు.
- భూగర్భ డ్యామ్‌ల నిర్మాణం : నది, నాలాలలో ఇసుక ప్రాంతాలలో భూగర్భంలో నల్లమట్టిలో భూగర్భ నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేయటం వలన నీటిని నిలువ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

## నీరు-మీరు ప్రభావం

2000 మే నుండి నిర్వహించిన 6 విడతల నీరు-మీరు పనుల ఫలితంగా భూగర్భ జలాల స్థాయి ఎంత పెరిగిందో తెలుసుకోవడానికి భూగర్భ జల శాఖ అధ్యయనాలు నిర్వహించింది. 2002 మే వరకు వర్షపాతం 9 శాతం తక్కువగా ఉన్నప్పటికీ 2001 మే తో పోలిస్తే భూగర్భ జలమట్టాల్లో 0.79 మీటర్ల నికర పెరుగుదల ఉన్నట్లు ఈ అధ్యయనాల్లో వెల్లడైంది.

- వేసవిలో ఎండిపోయే బోరుబావులు, చేతిపంపుల సంఖ్య 12,663 నుంచి 4111కి పడిపోయింది. (2001 మే - 2002 మే)
- మంచినీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయవలసిన ఆవాసాల సంఖ్య 817 నుంచి 537కి తగ్గింది.
- సుదీర్ఘ వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు మెట్ట ప్రాంతాల్లో ముందు జాగ్రత్తల వల్ల ఉత్పాదకతలో వృద్ధి.
- రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అటవీశాఖ నీరు-మీరు కార్యక్రమం అమలుజరుపుతున్నది.
- ఈ కార్యక్రమం క్రింద 275.00 కోట్ల ఖర్చుతో 458.00 లక్షల క్యూబిక్ మీటర్ల కందకం పనులను, 7231 చెక్‌డ్యాంలు, 3,13,000 రాక్‌ఫిల్ డ్యాములు, 6847 పెర్కొలేషన్ ట్యాంకుల నిర్మాణం పూర్తి చేసింది.
- 1308 లక్షల క్యూబిక్ మీటర్ల నీటి నిల్వ వసతుల కల్పన.
- 33.49 కోట్లతో ఆరో దశ నీరు-మీరు కార్యక్రమం అమలు.

## జల చైతన్యం

కరవు ప్రత్యక్ష సాక్షిగా ప్రజలలో నీటి సంరక్షణ మరియు సక్రమ వినియోగంపై పెద్దఎత్తున అవగాహన తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని 15 రోజుల పాటు ఏప్రిల్ 2003లో నిర్వహించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నీటి వనరులు కాపాడుకోవటం, పంటలు పండించటంలో నీటి సక్రమ వినియోగం, ఆరుతడి పంటలు పండించడం, బిందు మరియు తుంపర్ల సేద్యం, గ్రామ నీటి ఆడిట్ మరియు గ్రామ నీటి సంరక్షణ వినియోగ ప్రణాళిక అంశాలలో అవగాహన తీసుకురావడం జరిగింది. తక్కువ ఖర్చుతో చక్కటి ఫలితాల్నిచ్చే నిర్మాణాలను ప్రోత్సహించటానికి 'చతుర్విధ జలప్రక్రియ' పుస్తక రూపంలో సాంకేతిక విజ్ఞానాన్ని అందజేయడం జరిగింది.

# స్వయం సహాయక బృందాలు

## డ్వాక్రా

* పొదుపు ద్వారా స్వయం సహాయక చర్యలు
* సుమారు 4.52 లక్షల మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా లక్షలాది మంది నిరుపేద మహిళల అభ్యున్నతి.
* డ్వాక్రా బృందాల ఏర్పాటులో దేశంలోనే అగ్రస్థానం



తలసరి ఆదాయాన్ని పెంచి, జీవన ప్రమాణాలను మెరుగుపరచి ప్రజల కొనుగోలు శక్తిని అధికం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని ఈ స్వయం సహాయక బృందాలు సాకారం చేస్తున్నాయి. రాష్ట్రంలో సుమారు 4.52 లక్షల మహిళా స్వయం సహాయక బృందాలలో దాదాపు 60.60 లక్షల మంది గ్రామీణ నిరుపేద మహిళలు సభ్యులుగా వున్నారు.

దేశ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిన పథకం డ్వాక్రా. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఈ పథకం - గ్రామీణ మహిళలకు వరప్రసాదంగా మారింది.

- రాష్ట్రంలో ప్రస్తుతం 4.52 లక్షల స్వయం సహాయక బృందాలు పనిచేస్తున్నాయి. దేశ వ్యాప్తంగా కేవలం 5.60 లక్షలు మాత్రమే ఇలాంటి బృందాలు ఉన్న విషయం గమనార్హం.
- డ్వాక్రా పథకం కింద రాష్ట్రంలో 4 లక్షల 36 వేల 579 పొదుపు సంఘాలు ఏర్పాటయ్యాయి. దాదాపు 56 లక్షల మంది వీటిలో పనిచేస్తున్నారు.
- ప్రపంచ వ్యాప్తంగా కోటి మంది మహిళలు పొదుపు కార్యక్రమాల్లో పాల్గొంటుంటే మన రాష్ట్రంలో వీరి సంఖ్య 60.60 లక్షల వరకు ఉంది.
- దేశంలోనే రికార్డు స్థాయిలో 1435 కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ ఫండ్‌ను ఈ సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకోగలిగారు. 1435 కోట్ల రూపాయల కార్పస్ ఫండ్‌లో ప్రభుత్వం 672.00 కోట్ల రూపాయలను సహాయంగా అందించింది.
- స్వయం సహాయక బృందాలలోని సభ్యులు 450 రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నారు.
- 48,567 జనావాసాలలో డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి.
- అన్ని జిల్లాలలో డ్వాక్వా బజార్లు ఉన్నాయి.
- మండల స్థాయిలో 350 మహిళా బ్యాంకులు పనిచేస్తున్నాయి.
- మార్చి 2003 వరకు మహిళ బృందాలు బ్యాంక్ లింకేజ్ ద్వారా మొత్తం రూ. 1042 కోట్ల రుణాలు పొందారు.
- డ్వాక్రా మహిళలకు 14.83 లక్షల గ్యాస్ కనెక్షన్లు (దీపం పథకం కింద) కేటాయించారు. మరో 9 లక్షల కనెక్షన్లను పంపిణీ చేయనున్నారు.

## డ్వాక్వా

- గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద మహిళలను సంఘటిత పరచి వారిలో సాంఘిక, ఆర్థిక చైతన్యం కలిగించిన డ్వాక్రా గ్రూపులను ప్రేరణగా తీసుకొని పట్టణ మురికి/పేద ప్రాంతాల మహిళల కోసం 1997లో డ్వాక్వా పథకం ప్రవేశపెట్టబడింది.
- సమాజంలో సగభాగమైన మహిళల శక్తిని సద్వినియోగం చేసుకొనే ఉద్దేశంతో పట్టణ మురికి వాడల అభివృద్ధి కోసం





ప్రభుత్వం మొదటిసారిగా పేద, బలహీన వర్గాల మహిళలను కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ఏర్పాటుతో సంఘటిత పర్చింది.

- ప్రభుత్వం ప్రయోగాత్మకంగా 110 మహిళా గ్రూపులకు 58 మున్సిపాలిటీల్లో కమ్యూనిటీ సానిటేషన్ బాధ్యతను అప్పగించగా 91 గ్రూపులు సమర్థవంతంగా పనులను నిర్వర్తిస్తున్నాయి.
- పచ్చదనం-పరిశుభ్రత, జన్మభూమి, అక్షరాస్యత, పల్స్‌పోలియో మొదలైన ప్రభుత్వ కార్యక్రమాల్లో కూడా వీరిని భాగస్వాములను చేసింది.
- పట్టణాల్లోని మురికివాడలలో మౌలిక వసతులకు సంబంధించిన పనులను ఈ గ్రూపులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయి.

# నీటి నిల్వ కమిటీలు

## వాటర్‌షెడ్‌లు (నీటి నిల్వ)

* రాష్ట్ర వ్యాప్తంగా వాటర్‌షెడ్ కార్యక్రమానికి 1,038 కోట్ల రూపాయలు ఖర్చు చేయటం జరిగింది.
* వాటర్‌షెడ్స్‌తో 10 ఏళ్ల కాలంలో 100 లక్షల హెక్టార్ల భూమి అభివృద్ధి.
* గ్రామీణ ప్రాంతాలలో పెరిగిన ఉపాధి అవకాశాలు.
* బావులలో నీటి ఊటల పునరుద్ధరణ.



కరవును పారదోలి, బంజరు, బీడు భూములను సస్యశ్యామలంగా మార్చే తరుణోపాయం నీటి నిల్వ పథకాలు. తీవ్ర కరవుతో సతమతమవుతున్న రాష్ట్రంలో 100 లక్షల హెక్టార్ల భూమిని రూ.4000 కోట్ల పెట్టుబడితో 1997 నుంచి 2007 మధ్య 10 ఏళ్ళ కాలంలో ఈ పథకం కింద అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నీటి నిల్వ (నీటి పరీవాహక ప్రాంతం) అభివృద్ధి కార్యక్రమాన్ని గ్రామీణాభివృద్ధి శాఖ అమలు చేస్తున్నది. ఈ పథకానికి కరవు ప్రాంతాల కార్యక్రమం, ఎడారి ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం తదితర కార్యక్రమాల (డిపిఎపి, డిడిపి, ఐడబ్ల్యుపి, ఆర్ఐడిఎఫ్, ఇఎఎస్, ఎపిహెచ్ఎ, ఇసిఆర్‌పి, డబ్ల్యు.డి.ఎఫ్.) కింద నిధులు అందుతున్నాయి. గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ, అటవీ శాఖలు ఇందులో పాలుపంచుకుంటున్నాయి. నీటి నిల్వ పథకాల వల్ల గ్రామీణ ప్రాంతాలలో గణనీయమైన స్థాయిలో ఉపాధికల్పనకు అవకాశం ఏర్పడుతోంది. ఈ పథకాన్ని ఒక పద్ధతి ప్రకారం అమలు చేయడం సత్ఫలితాల నిచ్చింది. ప్రతి నీటి నిల్వ కింద సగటున 43 శాతం బావుల్లో నీటి ఊటలను పునరుద్ధరించగలిగారు. వర్షాభావ పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించడం, బంజరు, సారవంతంకాని నేలలను అభివృద్ధి పరచడం అనే లక్ష్యాన్ని సమర్థవంతంగా సాధించగలుగుతున్నారు. ఈ కార్యక్రమం కింద 500 హెక్టార్ల విస్తీర్ణాన్ని యూనిట్‌గా తీసుకొంటారు. నీటి నిల్వ అభివృద్ధికి కేంద్రం ప్రకటించిన మార్గదర్శక సూత్రాల ఆధారంగా ఆ ప్రాంతం లేదా సమీప గ్రామాలలోని ప్రజలతో వాటర్‌షెడ్ కమిటీలను ఏర్పాటు చేస్తారు. వీటిని ఆంధ్రప్రదేశ్ సహకార చట్టాల కింద రిజిస్టర్ చేస్తారు. నీటి నిల్వ అభివృద్ధికి అయ్యే ఖర్చులో 5 నుంచి 25 శాతాన్ని ఈ సంఘాలు భరిస్తాయి. ప్రభుత్వం నిర్దేశించిన ప్రాజెక్టు అమలు సంస్థ (పిఐఎ) మార్గదర్శకత్వంలో, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నీటి నిల్వ అభివృద్ధి పనులు పూర్తి చేయడం ఈ సంఘాల ప్రధాన బాధ్యత. మౌలిక పనులకు కేటాయించే నిధులే ఈ సంఘాలకు ఆర్థిక వనరులు.

**ముఖ్యాంశాలు :**

- దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం (డిపిఏపి)లో భాగంగా 2966 వాటర్‌షెడ్‌ల కింద 14.83 లక్షల హెక్టార్ల భూమిని అభివృద్ధి చేస్తున్నారు.
- ఎడారి ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం (డిడిపి) కింద 552 వాటర్‌షెడ్ల ద్వారా 2.76 లక్షల హెక్టార్ల భూమిని, చౌడు భూముల అభివృద్ధి కార్యక్రమం (ఐడబ్ల్యుడిపి) కింద 842 వాటర్‌షెడ్ల ద్వారా 4.78 లక్షల హెక్టార్ల భూమిని సాగులోకి తెస్తున్నారు.
- ఉపాధి హామీ పథకం (ఇఎఎస్) కింద 1884 వాటర్‌షెడ్ల ద్వారా 9.52 లక్షల హెక్టార్లు, ఆంధ్రప్రదేశ్ తుపాను, ప్రకృతి వైపరీత్యాల సహాయ కార్యక్రమం కింద 100 వాటర్‌షెడ్ల ద్వారా 50 వేల హెక్టార్ల భూమిని అభివృద్ధి చేస్తున్నారు.
- వాటర్‌షెడ్ అభివృద్ధి (డబ్ల్యుడిఎఫ్) కింద 25 వాటర్‌షెడ్‌ల ద్వారా 25 వేల హెక్టార్ల భూమిని అభివృద్ధి చేస్తున్నారు.
- నాబార్డ్ - ఆర్ఐడిఎఫ్ సహాయంతో 1533 వాటర్‌షెడ్ ప్రాజెక్టుల ద్వారా 4.11 లక్షల హెక్టార్ల భూమిని అభివృద్ధి చేస్తున్నారు.
- 1995-96 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 7,902 వాటర్‌షెడ్ ప్రాజెక్టుల కింద 36.75 లక్షల హెక్టార్ల భూమి అభివృద్ధి అవుతున్నది.
- వాటర్‌షెడ్ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి పరిస్థితులు మెరుగు పడటంతో పట్టణాలకు వలసలు 61 శాతం తగ్గాయి.

రాష్ట్ర వ్యాప్తంగా నీటినిల్వ పథకాలు విస్తృత స్థాయిలో అమలు జరుగుతున్నాయి. ఈ నీటినిల్వ పథకాలను ప్రజలే కమిటీలుగా ఏర్పడి నిర్వహించుకుంటున్నారు. వీటిలో మహిళా కమిటీలు కూడా ఉండడం విశేషం. ఎందుకూ పనికి రావనుకున్న బంజరు భూములలో నేడు నీటినిల్వ వల్ల బంగారు పంటలు పండుతున్నాయి.

అనంతపురం, మహబూబ్‌నగర్, కడప, కర్నూలు, ప్రకాశం, మెదక్, నల్గొండ వంటి జిల్లాల్లో నీటినిల్వ పథకాలు ఎన్నో విజయవంతంగా అమలు జరుగుతున్నాయి. నీటినిల్వ ఇప్పుడు విజయానికి ప్రతీక! అనేక గ్రామాలలో సేద్యపు సౌకర్యాలు పెరగడం వల్ల గ్రామాల రూపురేఖలు మారిపోయాయి.

- రాష్ట్ర వ్యాప్తంగా 36.75 లక్షల హెక్టార్ల అభివృద్ధికి 1300 కోట్ల రూపాయలతో 7902 నీటినిల్వ కార్యక్రమం అమలు.
- ఉమ్మడి అటవీ యాజమాన్యం కింద 17.25 లక్షల హెక్టార్లలో అటవీ భూముల సాగుకు అభివృద్ధికై నీటినిల్వ కృషి.
- రూ.989.63 కోట్ల ఖర్చుతో 1,25,129 నీటినిల్వ కట్టడాల నిర్మాణం.
- అనంతపురం, మహబూబ్‌నగర్, నల్గొండ, ప్రకాశం, కర్నూలు జిల్లాలకు రూ.320 కోట్ల (డిఎఫ్ఐడి) గ్రామీణ జీవనోపాదుల పథకం గ్రాంటు మంజూరు.
- 500 హెక్టార్ల నీటినిల్వ ప్రణాళిక రూ.20 లక్షల నుండి 30 లక్షల రూపాయల వరకు, కాలపరిమితి 4 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వరకు పెంపుదల.
- 2.78 లక్షల హెక్టార్లలో 22 జిల్లాలలో 1243 ఆర్ఐడిఎఫ్-6 నీటినిల్వ ప్రాజెక్టులకు 139.03 కోట్లతో 3 సంవత్సరాలలో అభివృద్ధికి వీలుగా నాబార్డు నిధుల కేటాయింపు.
- శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు, కడప, రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో నీటినిల్వ అభివృద్ధి నిధులతో రూ.4.371 కోట్లతో నాబార్డు ద్వారా డబ్ల్యుడిఎఫ్ నీటినిల్వ పథకాల అమలు.

## సాగునీటి సంఘాలు

నీటిపారుదల రంగంలో సాగునీటి సంఘాల ఏర్పాటు విప్లవాత్మకమైన మార్పులు తెచ్చింది. నీటిపారుదల వ్యవస్థపై రైతులకే అధికారాన్ని, బాధ్యతను అప్పగించిన విశిష్ట, వినూత్న, విప్లవాత్మక ప్రయోగమే సాగునీటి సంఘాల ఏర్పాటు. దేశంలో ఎక్కడా చేపట్టని ఈ ప్రక్రియవల్ల రైతులు తమ వ్యవహారాలను తామే నిర్ణయించుకొనే అవకాశం లభించింది.





- సాగునీటిని సమర్థవంతంగా, సమానంగా పంపిణీ చేయడం, నీటిపారుదల వ్యవస్థను రైతులే పద్ధతి ప్రకారం అభివృద్ధిపరచటం, నిర్వహించటం ఈ వ్యవస్థలోని ప్రయోజనాలు.
- సాగునీటి సంఘాలను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 1997 ఏప్రిల్‌లో రైతుల నీటిపారుదల నిర్వహణా చట్టాన్ని తీసుకువచ్చి 1997 జూన్‌లో ఎన్నికలు నిర్వహించింది.
- ఈ ఎన్నికల్లో 10,292 సాగునీటి సంఘాలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికయ్యాయి. 1997 నవంబరులో జరిగిన ఎన్నికల్లో 173 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికలు జరిగాయి.
- సాగునీటి సంఘాలు జూన్ 1997లో ప్రారంభమయ్యాయి. ప్రపంచ బ్యాంకు సహాయంతో అమలయ్యే ఆర్థిక పునర్నిర్మాణ ప్రాజెక్టు క్రింద నీటిపారుదల రంగానికి అత్యధిక మొత్తంలో 1481.58 కోట్ల రూపాయలను సవరించిన అంచనాలతో కేటాయించబడినది.
- 1998-1999 సంవత్సరంలో నీటి సంఘాలు 21,406 పనులను రూ.118.82 కోట్ల రూపాయలతో పూర్తి చేశాయి.
- 1999-2000 సంవత్సరంలో సాగునీటి సంఘాలు 17,185 పనులను రూ.139.60 కోట్లతో పూర్తి చేశాయి.
- 2000-2002 సంవత్సరంలో (2 సం.లలో) 4948 చిన్న నీటి చెరువులను 225.81 కోట్ల రూపాయలతో కనీస పునరుద్ధరణ చేసేందుకు చేపట్టడం జరిగింది. దీనివలన 5 లక్షల 78 వేల హెక్టార్ల విస్తీర్ణానికి ప్రయోజనం కలుగుతుంది.
- 2000-2001 సంవత్సరంలో సాగునీటి సంఘాలు 6950 పనులు, 147 చెరువులు మరమ్మత్తు పనులు రూ.105 కోట్లతో పూర్తి చేశాయి.
- 2001-2002 సంవత్సరంలో సాగునీటి సంఘాలు 6,100 పనులు, 1,144 చెరువుల మరమ్మత్తు పనులు 112.81 కోట్ల రూపాయలతో పూర్తి చేశాయి.
- 2002-2003 సంవత్సరంలో 820 పనులు 1703 చెరువుల మరమ్మత్తు పనులు 103.00 కోట్ల రూపాయలతో పూర్తి చేశాయి.
- నేటి వరకు అనగా 1998-2003 (మార్చి 2003 వరకు) సుమారు 52,500 పనులను, సుమారు రూ.579 కోట్లతో పూర్తి చేసి సుమారు 10.08 లక్షల ఎకరాల చివరి భూములకు సాగునీటిని అందించడం జరిగింది.
- క్లిష్టమైన పరిస్థితులలో క్రితం సంవత్సరం అనగా 2000-2001 రబీ సీజనులో గోదావరి డెల్టా నీటి సంఘాలు 60 శాతం నీటితో 15 శాతం ఎక్కువ ఉత్పత్తిని సాధించగలిగారు.
- అదేవిధంగా క్రిష్టా డెల్టా నీటి సంఘాలు 2001 ఖరీఫ్ సీజనులో 50 శాతం నీటితో పూర్తి ఆయకట్టును సాగుచేశారు మరియు 2002 ఖరీఫ్ సీజనులో కూడా క్రిష్టా డెల్టాలో నీటి ఎద్దడి పరిస్థితిని సమర్థ నీటి యాజమాన్య పద్ధతులతో అధిగమించారు.

## వన సంరక్షణ సమితులు

'వన సంరక్షణ - మన సంరక్షణ' అనే భావన పెరగడంతో అడవుల పెంపకానికి ప్రాధాన్యం పెరిగింది. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి అటవీ యాజమాన్యం అనే బృహత్తర పథకాన్ని అమలు చేస్తోంది. ప్రపంచ బ్యాంకు సహాయంతో, ప్రజల భాగస్వామ్యంతో ఈ పథకం ఒక ఉద్యమంగా అమలు అవుతోంది.



రాష్ట్రంలో 64 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో అటవీ భూమి ఉంది. ఈ అటవీ భూమి రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 1992 నుండి ఒక

వినూత్న పంథాలో వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేసింది.

- ఉమ్మడి అటవీ యాజమాన్య పథకం ద్వారా అడవులకు రక్షణ.
- ఉమ్మడి అటవీ యాజమాన్యం కింద రాష్ట్రంలో 7090 వన సంరక్షణ సమితులు, 13 లక్షల 6 వేల మంది సభ్యులతో 17,36,051 హెక్టార్ల అటవీ భూములకు రక్షణ.
- రాష్ట్రంలో 1992 నుంచి 2000 సంవత్సరం వరకు అడవుల విస్తీర్ణం 939 చ.కి.మీ.ల మేర విస్తరించినట్లు ఫారెస్టు సర్వే ఆఫ్ ఇండియా వారి సమాచారం.
- ఈ పెరుగుదల వన సంరక్షణ సమితి సభ్యుల నిర్విరామ కృషి ఫలితమే.

## యువత కోసం ముఖ్యమంత్రి యువశక్తి పథకం (సి.ఎం.ఇ.వై)



అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం సాధ్యమయ్యే విషయం కాదు. దీనిదృష్ట్యా యువతకు స్వయం ఉపాధి కల్పించి గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించేలా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 1996 డిసెంబర్ 1 నుండి సి.ఎం.ఇ.వై. పథకాన్ని అమలులో పెట్టింది.

- యువతలో దాగివున్న శక్తి సామర్థ్యాలను సరైన మార్గంలో మళ్ళించి సద్వినియోగపరచడానికి రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ద్వారా పలు యువజన సంక్షేమ పథకాలు అమలు.
- చదువుకున్న మరియు చదువులేని నిరుద్యోగులైన యువతీ యువకులకు (18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు) ముఖ్యమంత్రి యువశక్తి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించి స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు.
- 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల భూమిలేని నిరుపేద కుటుంబాలకు చెందిన యువతీ యువకులు 10 నుండి 15 మంది కలిసి ఒక యువజన సంఘంగా ఏర్పడి 6 నెలలపాటు సంఘంలోని ప్రతి సభ్యుడు రోజుకు 2 రూపాయలకు తగ్గకుండా పొదుపు చెయ్యాలి. సంఘంలోని సభ్యులందరు అన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొంటూ, నిరంతరాయంగా పొదుపు చేస్తుంటే అలాంటి సంఘాలకు స్వయం ఉపాధి కోసం 2 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందచేయబడుతుంది.
- 1996 నుండి 2000 సంవత్సరం వరకు 320.74 కోట్ల రూపాయల ప్రాజెక్టు వ్యయంతో 33,603 యువజన సంఘాలకు ఆర్థిక సహాయం. దీనితో 2.70 లక్షల యువజనులకు ప్రయోజనం చేకూరింది.
- 2002-2003 ఆర్థిక సంవత్సరంలో '8945' 'ఎ' కేటగిరీ గ్రూపులకు గాను 5012 యువజన సంఘాలకు 100 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం. దీని ద్వారా 75 వేల మంది యువజనులకు ఉపాధి.
- 2003-2004 ఆర్థిక సంవత్సరానికి గాను 15 వేల కొత్త గ్రూపుల ఏర్పాటుకు లక్ష్యం.

## పాఠశాల విద్యా కమిటీలు

రాష్ట్రంలో విద్యావ్యాప్తికి నిరంతర కృషి జరుగుతోంది. విద్యాప్రగతిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరం అని భావించడంతో విద్యా కమిటీలు ప్రాణం పోసుకున్నాయి. 1998లో ప్రారంభమైన విద్యా కమిటీలు రెండు సంవత్సరాల పాటు పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలలో తమ వంతు సహాయాన్ని అందించాయి.





2000 సంవత్సరం డిసెంబరు, మరియు 2001 జనవరిలో ఏర్పడిన పాఠశాల కమిటీలు అనేక కార్యక్రమాలలో భాగం పంచుకుంటూ ఎన్నో ప్రయోజనకరమైన పనులను చేపడుతున్నాయి. 2002 సంవత్సరం ఆగష్టులో నిర్వహించిన "చదువుల పండుగ" కార్యక్రమంలో పాఠశాల కమిటీలు, పంచాయతీ విద్యా కమిటీలు, మండల విద్యా కమిటీలు కలిసికట్టుగా పనిచేయడం వల్ల బడిబయటనున్న పిల్లలను పాఠశాలలో తిరిగి చేర్చడమయింది.

### సాధించిన విజయాలు

- రాష్ట్రంలో 64,834 పాఠశాల విద్యాకమిటీలు ఏర్పాటయ్యాయి. 23,197 పంచాయతీ విద్యా కమిటీలు, 1,119 మండల విద్యా కమిటీలు ఏర్పడ్డాయి.
- రూ.322.72 కోట్లతో డి.పి.ఇ.పి. క్రింద 26,150 పాఠశాల గదుల నిర్మాణం చేపట్టడం జరిగింది.
- దాతల నుండి పాఠశాల భవనాల నిర్మాణానికి నగదు రూపంలో రూ.1,00,06,307 సమీకరించారు. రూ.1,19,14,550 విలువ గల స్థలాన్ని దాతలు పాఠశాల నిర్మాణానికి ఇవ్వడం జరిగింది.
- డి.పి.ఇ.పి. క్రింద చేపట్టిన 26,150 గదుల నిర్మాణంలో 23,673 గదుల నిర్మాణం పూర్తయింది. వీటికి అయిన మొత్తం ఖర్చు రూ.294.34 కోట్లు.

## వెలుగు

- ★ మౌలికావసరాల విషయంలో ఏ కుటుంబానికీ లోటు ఉండదు
- ★ దాదాపు 26 లక్షల కుటుంబాలను దారిద్ర్యరేఖకు ఎగువకు చేర్చేందుకు కృషి.
- ★ అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి, వ్యక్తి వికాసానికి తోడ్పాటు
- ★ సహజ వనరుల అభివృద్ధి
- ★ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన



నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో చర్యలు తీసుకుంటోంది. ఆహారం, వస్త్రాలు, ఇల్లు వంటి మౌలికావసరాల విషయంలో ఏ కుటుంబానికీ లోటు ఏర్పడకూడదన్న విజన్ 2020 'స్వర్ణాంధ్రప్రదేశ్' లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 'వెలుగు' పథకాన్ని అమలు చేస్తోంది. గత రెండేళ్లలో ఆరు జిల్లాల్లో 'వెలుగు' ప్రాజెక్టును ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. పేదరికంలో మగ్గుతున్న దాదాపు 26 లక్షల కుటుంబాలను దారిద్ర్యరేఖకు ఎగువకు తెచ్చేందుకు తద్వారా కృషి జరుగుతోంది.

ముఖ్యమంత్రి శ్రీ యన్. చంద్రబాబునాయుడు 2000 సంవత్సరం జూన్ 16వ తేదీన, రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లా ఆదిలాబాద్‌లోని ఉట్నూరులో దీన్ని ప్రారంభించారు. వెలుగు రెండోదశ ప్రాజెక్టును 17వ విడత జన్మభూమి సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా పొదిలిలో జూన్ 1వ తేదీన ప్రారంభించారు.

- ప్రాజెక్టు తొలిదశ కింద ఆరు జిల్లాలు - ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, అనంతపురం, చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరంలోని 180 వెనుకబడిన మండలాలలో 2000, జూన్ నుంచి పనులు జరుగుతున్నాయి. ఈ జిల్లాల్లోని మరో 133 మండలాలలో

2003 సంవత్సరం ఏప్రిల్ నుండి పనులు ప్రారంభమయ్యాయి. అలా తొలిదశలో 313 మండలాలలో వెలుగు కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి.

- వెలుగు ప్రాజెక్టు రెండో దశ కింద 16 జిల్లాల్లోని 548 వెనుకబడిన మండలాలను, కోస్తా మత్స్యకారుల గ్రామాలను ఎంపిక చేశారు. అలా రాష్ట్ర వ్యాప్తంగా 861 గ్రామీణ మండలాలు ఈ ప్రాజెక్టు పరిధిలోకి వచ్చాయి.
- వెలుగు పథకం అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి, వ్యక్తి వికాసానికి తోడ్పడుతుంది.
- వెలుగు పథకం కింద ఎంపిక చేసిన ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక, మౌలిక సదుపాయాల కల్పనకు, సహజ వనరుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారు.
- నిరుపేదలైన ఎస్.సి., ఎస్.టి.లతోపాటు వికలాంగులు, ఆధారంలేని మహిళలు, అలాంటి మహిళలపై ఆధారపడిన కుటుంబాలు, భూమిలేని వృత్తిపని వారిని వెలుగు పథకం పరిధిలోకి తెచ్చారు.
- భూమిలేని కుమ్మరులు, కంసాలి, వడ్రంగి, చాకలి, క్షురకులు, మత్స్యకారుల సంఘాలను సమీకరించి వారికి చేయూత నిస్తున్నారు. పథకంలో ఇది ఒక ముఖ్య భాగం.
- భూమి, నీరు, సహజ వనరుల అభివృద్ధికి వెలుగు పథకం మార్గదర్శకం అవుతుంది.
- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, వికలాంగుల సంక్షేమానికి వెలుగు పథకం దారిచూపుతుంది.

## పేదరిక నిర్మూలన

- ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి పేదరికం నిష్పత్తి (కంబైన్డ్ పావర్టీ రేషియో) అఖిల భారత స్థాయికంటే తక్కువగా వుంది.

1999-2000

| | | |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | - | 15.77% |
| ఇండియా | - | 26.01% |

- దారిద్ర్యరేఖకు దిగువన వున్న వారి శాతం (బి.పి.ఎల్.) 1993-94లో 22.19% వుండగా 1999-2000 సంవత్సరానికి 15.77% శాతానికి తగ్గింది.
- గ్రామీణ పేదరిక నిష్పత్తి (ఆర్.పి.ఆర్) అఖిల భారత స్థాయి కన్న, అనేక రాష్ట్రాలలో కన్న ఆంధ్రప్రదేశ్‌లో చాలా తక్కువగా వుంది.

### గ్రామీణ పేదరిక నిష్పత్తి (1999-2000)

| | |
|---|---|
| అఖిల భారత స్థాయి | 27.09% |
| గుజరాత్ | 13.17% |
| కర్నాటక | 17.38% |
| మహారాష్ట్ర | 23.72% |
| తమిళనాడు | 20.55% |
| ఆంధ్రప్రదేశ్ | 11.05% |





# అన్నింటా సంక్షేమం...

రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూనే... ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు జరుపుతున్నది. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి బాటలు పరుస్తున్నది. వెనుకబడిన తరగతుల వారి సంక్షేమం కోసం "ఆదరణ" పథకాన్ని, షెడ్యూల్డు కులాల సంక్షేమానికి "ముందడుగు", షెడ్యూల్డు తెగల సంక్షేమానికి "చైతన్యం", మైనారిటీల సంక్షేమానికి "రోష్ని" లాంటి అనేక పథకాలను చేపట్టి చిత్తశుద్ధితో అమలు జరుపుతున్నది. మహిళా, శిశు సంక్షేమానికి, వికలాంగుల సంక్షేమానికి అనేకానేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టింది. స్వర్ణాంధ్ర లక్ష్యంగా సాగుతున్న ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాల నడుమ సమతూకం పాటిస్తున్నది. ఆమాటకొస్తే, ఎస్.సి., ఎస్.టి.ల సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్రం దేశంలోనే తలమానికంగా ఉంది.

## సాంఘిక సంక్షేమంలో విజయాలు

* ఎస్.సి., ఎస్.టిల విద్యాభివృద్ధికి ప్రాధాన్యం.
* షెడ్యూల్డు కులాల 'ముందడుగు'
* తోళ్ళ పరిశ్రమ కోసం 'మలుపు'
* 22 కోర్టులతో అంటరానితనం కేసుల విచారణ
* కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలు
* 'మాబడి' పథకం కింద 1841 పాఠశాలలు

- సాంఘిక సంక్షేమ శాఖ వార్షిక బడ్జెట్‌లో సుమారు 82.68 శాతం మొత్తాన్ని విద్యా రంగానికి కేటాయించడం ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నది.
- బలహీన వర్గాల వారి పిల్లల కోసం రాష్ట్రంలో 2210 హాస్టళ్ళ ఏర్పాటు. ఇందులో 1625 బాలుర హాస్టళ్ళు. 585 బాలికల హాస్టళ్ళు.
- ఒక్కో హాస్టల్‌లో వందమంది చొప్పున 2,46,000 మందికి ఈ హాస్టళ్ళలో వసతి కల్పన.
- సాంఘిక సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థుల పరీక్షా ఫలితాలు మెరుగుపరిచేందుకు ఒక్కో జిల్లాలో 30 నుంచి 50 వరకు ప్రత్యేక హాస్టళ్ళ ఏర్పాటు.
- 1226 హాస్టళ్ళకు సొంత భవనాలు (825 బాలురవి, 401 బాలికలవి)
- ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు సివిల్ సర్వీసు పరీక్షలకు శిక్షణ ఇవ్వడం కోసం ఎ.పి. స్టడీ సర్కిల్ ఏర్పాటు. ప్రతి సంవత్సరం హైదరాబాద్ కేంద్రంలో 71 మందికి, విశాఖ కేంద్రంలో 30 మందికి శిక్షణ ఇస్తున్నారు.
- 294 సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యాబోధన.
- ఎస్.సి., ఎస్.టి., బి.సి. తదితరులకు ఉచితంగా ఇళ్ళ స్థలాల పంపిణీ. 70 వేల ఎకరాలను 20 లక్షల మందికి పంపిణీ చేశారు. 2003-2004 లో 10 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ జరుగుతుంది.
- ఎస్.సి., ఎస్.టి.లపై అత్యాచారాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు. అత్యాచారాలకు గురైన ఎస్.సి., ఎస్.టి.లకు ఆర్థిక సహాయం. హత్య లేదా అసహజ మరణం చోటు చేసుకుంటే రెండు లక్షల రూపాయల పరిహారం, కుటుంబ సభ్యులకు పెన్షన్, పిల్లలకు ఉచిత విద్య. మానభంగం వంటి సంఘటనల్లో రూ.50 వేలు పరిహారం.
- కులాంతర వివాహాలకు నగదు ప్రోత్సాహకాలు.
- అనాథ పిల్లల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు.
- ప్రభుత్వ శరణాలయాలు, విముక్తి హాస్టళ్ళను విలీనం చేసి 'ఆనంద నిలయాల' పేరిట సమీకృత సంస్థల ఏర్పాటు.
- హైదరాబాద్‌లో వయోవృద్ధుల శరణాలయం నిర్వహణ.

- పేద వితంతువులకు నెలకు 50 రూపాయల పెన్షన్.
- సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటున్న స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించి ఆర్థిక సహాయం అందించేందుకు సాంఘిక సంక్షేమ నిధి ఏర్పాటు.
- 2002-03 వెలుగు రెండవ దశ కింద 16 జిల్లాల్లో పనిచేసే బాలికల కోసం 64 రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించారు. ఈ సంవత్సరంలో 8800 బాలికలను పని నుంచి విముక్తి చేసి రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించారు.

## ఎస్.సి.లలో 'ముందడుగు'

రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల సంక్షేమానికి వినూత్న పథకాలు అమలు జరుగుతున్నాయి. ఈ వర్గాల ఆర్థిక, సామాజికాభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతున్నది. 1991 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల వారు 105.29 లక్షల మంది ఉన్నారు. మొత్తం రాష్ట్ర జనాభాలో వీరు 15.93 శాతం వున్నారు. వీరి అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం ముందడుగుతోపాటు భూమి కొనుగోలు పథకం, భూమి అభివృద్ధి పథకం, తోటల పెంపకం పథకం, స్వయం ఉపాధి పథకాలు, పారిశుద్ధ్య పనివారి పునరావాస పథకం, జోగినుల అభ్యున్నతి, వెట్టి కార్మికుల పునరావాసం తదితర పథకాలను అమలుపరుస్తున్నది. షెడ్యూల్డు కులాల ఆర్థిక సహకార సంస్థ ద్వారా షెడ్యూల్డు కులాల వారి ఆదాయం పెంపొందించడానికి, ఆర్థిక వనరులు కల్పించడానికి కృషి చేస్తున్నది.

షెడ్యూల్డు కులాల వారి బహుముఖ ప్రగతిని కాంక్షిస్తూ 1999-2000 సంవత్సరంలో "ముందడుగు" పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం కింద పలు పథకాలు చేపట్టి, ఎస్.సి.లు నివసించే ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నది. ఆర్థిక వికాస పథకాలు చేపట్టి నిరుపేద షెడ్యూల్డు కులాల వారిని ఆదుకుంటున్నది.

అంతేకాదు... తోళ్ళ పరిశ్రమ కార్మికుల కోసం "మలుపు" అనే నూతన పథకాన్ని చేపట్టింది. రాష్ట్రంలో ఒక భారీ తోళ్ళ పరిశ్రమ పార్కును, 20 చిన్నతరహా తోళ్ళ పరిశ్రమల పార్కులను ప్రారంభించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. వీటివల్ల 7.5 లక్షలకు పైగా షెడ్యూల్డు కులాల లబ్ధిదారులకు ఉపాధి లభిస్తుంది. షెడ్యూల్డు కులాల సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతున్నది.

**ఈ రంగంలో సాధించిన ఫలితాలు ఇలా ఉన్నాయి.**

- షెడ్యూల్డు కులాల ఆర్థిక సహకార సంస్థ ద్వారా రూ.794.22 కోట్ల ఖర్చుతో 7,48,518 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం.
- చిన్నతరహా సాగునీటిపారుదల కింద 1,53,850 మందికి రూ.141.98 కోట్ల ఖర్చుతో ఆర్థిక సహాయం.
- భూమి అభివృద్ధి పథకం కింద 53,169 రైతులకు రూ.14.63 కోట్లతో ప్రయోజనం.
- భూమి కొనుగోలు పథకం కింద రూ.89.80 కోట్ల ఖర్చుతో 35,549 మందికి 40,514 ఎకరాల భూమి పంపిణీ.
- రూ.30.24 లక్షల ఖర్చుతో 1227 మందికి పంట రుణాలు.
- పండ్ల తోటల పెంపకం పథకం కింద 81,841 మందికి రూ.36.05 కోట్ల ఆర్థిక సహాయం.
- పట్టు పరిశ్రమలో 3848 మందికి రూ.5.41 కోట్ల సహాయం.
- మత్స్య పరిశ్రమలో 1392 లబ్ధిదారులకు రూ.3.55 కోట్ల ఆర్థిక సహాయం.
- పశు సంవర్ధక శాఖ రంగంలో 33,966 మందికి రూ.29.15 కోట్ల ఖర్చుతో సహాయం.
- స్వయం ఉపాధి కింద 90,435 మందికి రూ.275.44 కోట్ల ఖర్చుతో సహాయం.
- 21,267 మంది పారిశుద్ధ్య కార్మికులకు రూ.59.59 కోట్ల ఖర్చుతో సహాయం.





- 30,909 మంది వెట్టిచాకిరి కార్మికులకు 16,216 మంది జోగినులకు పునరావాసం.
- తోళ్ళ పరిశ్రమలోని 16,680 మందికి రూ.26.96 కోట్ల ఆర్థిక సహాయం.
- 1,50,267 మంది స్వయం సహాయక సంఘాల వారికి రూ.32.86 కోట్ల ఆర్థిక సహాయం.
- 2,209 మంది రిక్షా కార్మికులకు రూ.56.12 కోట్ల ఆర్థిక సహాయం.
- ఇతరత్రా పథకాల కింద 88,480 మంది లబ్ధిదారులకు రూ.56.12 కోట్ల ఖర్చుతో సహాయం.
- తాము చదువుతున్న కళాశాలల హాస్టళ్ళలో ప్రవేశం లభించని ఎస్.సి. బాలికల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఒకటివంతున ప్రత్యేక హాస్టళ్ళు.
- చదువులో బాగా ప్రతిభ కనబరిచిన ఎస్.సి. విద్యార్థులకు ఉత్తమ పాఠశాలల్లో ప్రవేశం. ఈ పథకం కింద ఒక్కో విద్యార్థికి గరిష్టంగా రూ.20 వేల స్కాలర్‌షిప్ ఇస్తున్నది.
- అన్ని విద్యా స్థాయిల్లోని అర్హులైన పోస్ట్‌మెట్రిక్ ఎస్‌సి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు.
- మెడిసిన్, ఇంజనీరింగ్ వంటి పి.జి. కోర్సులు చేస్తున్న ఎస్.సి. విద్యార్థులకు ఏడాదికి వేయి రూపాయల పుస్తకాల అలవెన్స్.
- ఇంజనీరింగ్, మెడిసిన్, వెటర్నరీ, అగ్రికల్చర్, పాలిటెక్నిక్ వంటి కోర్సులు చేస్తున్న వారి కోసం బుక్ బ్యాంకు పథకం.
- ప్రతి జిల్లాలో ఏటా నలుగురు ఎస్.సి. 'లా' గ్రాడ్యుయేట్లను ఎంపిక చేసి వారికి నెలకు రూ.500 స్టయిఫండ్‌తో మూడేళ్ళ శిక్షణ.
- అంటరానితనానికి సంబంధించిన కేసుల విచారణకు 22 సంచార కోర్టుల ఏర్పాటు.
- అత్యాచారాల కేసుల సత్వర పరిష్కారానికి నెల్లూరు, కర్నూలు, కడప, మెదక్, కరీంనగర్, కృష్ణ, నిజామాబాద్, మహబూబ్‌నగర్, గుంటూరు జిల్లాల్లో తొమ్మిది డిఎస్‌పి పోస్టులు మంజూరు.
- కులాంతర వివాహాలు ప్రోత్సహించే లక్ష్యంతో వివాహం చేసుకున్న జంటలో ఒకరు షెడ్యూల్డు కులాలకు చెందిన వారైతే రూ.10 వేల ప్రభుత్వ ప్రోత్సాహక అవార్డు. గతంలో ఇది మూడు వేల రూపాయలే ఉండేది.
- ప్రాథమిక విద్య స్థాయిలో మధ్యలోనే చదువు మానేసిన బాలబాలికల కోసం 1997లో 'మళ్ళీబడికి' కార్యక్రమం ప్రారంభం. 2000-01లో ఇలా బడిమానేసిన ఎస్.సి. బాలబాలికలు 43.99 శాతం మంది ఉన్నారు.
- ఎస్.సి. కార్పొరేషన్, జాతీయ షెడ్యూల్డు కులాల ఆర్థిక అభివృద్ధి సంస్థ సహకారంతో, కేంద్ర ప్రత్యేక సహాయం, మార్జిన్‌మనీ లోనుతో కలిపి, షెడ్యూల్డు కులాల వారి స్వయం ఉపాధి పథకాల అమలు. మినీ డైరీ, ఆటో డీజిల్, ఆటో, టాక్సీ, ఆటోమొబైల్ సర్వీసింగ్ సెంటర్ తదితర ఉపాధి పథకాలను ఆర్థిక సహాయం.

## "ముందడుగు" విజయాలు

- హాస్టల్ విద్యార్థుల డైట్ చార్జీలు 7వ తరగతి విద్యార్థులకు నెలకు రూ.230/- నుంచి రూ.270/-కి పెంపు. 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.330 వరకు హెచ్చింపు.
- కాస్మటిక్ చార్జీలు నెలకు బాలురకు రూ.20/-, బాలికలకు రూ.25/-.
- రూ.400 వరకు స్కాలర్‌షిప్‌లు 25% హెచ్చింపు.
- 17 జిల్లాల్లో దీర్ఘకాలిక రెసిడెన్షియల్ బ్రిడ్జ్ కోర్సు పాఠశాలలు.
- దీర్ఘకాలిక ఐటిఐ శిక్షణ.
- 12 దీర్ఘకాలిక ఎంసెట్ శిక్షణ కేంద్రాలు.
- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి డాక్టర్ పున్నయ్య అధ్యక్షుడిగా అంటరానితనం నిర్మూలన, ఎస్.సి.లపై అత్యాచారాల నిరోధంపై కమీషన్ ఏర్పాటు.

- రాష్ట్ర స్థాయిలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కమీషన్ ఏర్పాటుకు అసెంబ్లీ ఆమోదం.

## ఎస్.టి.లకు 'చైతన్యం'

- ★ 'చైతన్యం'తో గిరిజనుల అభ్యున్నతి
- ★ 1,50,051 శాశ్వత గృహాలు
- ★ 7,441 గిరిజన గ్రామాలకు రక్షిత మంచినీరు
- ★ 89,887 హెక్టార్లలో పండ్ల తోటలు

నాగరిక ప్రపంచానికి దూరంగా కొండ కోనల్లో, అడవుల్లో దుర్భర దారిద్ర్యంతో, చదువు సంధ్యలు లేక, వైద్య సౌకర్యాలు లేక ఆటవిక జీవితం గడుపుతున్న గిరిజనుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషిచేస్తున్నది. ప్రభుత్వ కృషి ఫలితంగా గిరిజనులలో విద్యాపరంగా, ఆరోగ్యరీత్యా, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వారి జీవన ప్రమాణాలు చెప్పుకోదగిన స్థాయిలో మెరుగుపడ్డాయి.



గిరిజనుల వికాసం కోసం ఏర్పాటుచేసిన సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలు తమ పరిధిలో సత్ఫలితాలే సాధిస్తున్నాయి. 'మాబడి' పథకం కింద ఏర్పాటు చేసిన 1841 పాఠశాలలు గిరిజనులలో అక్షరాస్యతను పెంచాయి. గిరిజనుల కోసం ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్) షెడ్యూల్డు తెగల ఆర్థిక స్థోమత పెంచడానికి కృషి చేస్తున్నది. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలతో పాటు చెంచులకు, యానాదుల కొరకు విడివిడిగా పథకాలను అమలు పరుస్తున్నది. "ఆంధ్రప్రదేశ్ గిరిజన ఖనిజ ప్రైవేట్ సంస్థ" గిరిజన ప్రాంతాలలో మైనింగ్ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నది. మధ్య దళారుల బాధ తప్పించి, షెడ్యూల్డు తెగల సామాజిక, ఆర్థిక ప్రగతి కోసం 'గిరిజన సహకార సంఘాన్ని' ఏర్పాటు చేసింది. ఇది గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేసి, మార్కెట్ చేస్తుంది. రాష్ట్ర జనాభాలో 41.99 లక్షల మంది అంటే 6.30 శాతం మంది ఉన్న షెడ్యూల్డ్ తెగల వారి కోసం ప్రభుత్వం ఇంకా అనేక కార్యక్రమాలు చేపట్టింది.

### ఎనిమిదేళ్ళ పాలనలో ఎస్.టి.ల అభ్యున్నతిలో ప్రభుత్వం సాధించిన విజయాలు :

- గిరిజన ప్రాంతాలలో 1850 సామాజిక పాఠశాలల ఏర్పాటు. 1999-2000లో 50 ఆశ్రమ పాఠశాలలు మంజూరు. బోర్డర్ల సంఖ్య 1.40 లక్షల నుంచి 2.04 లక్షలకు పెరుగుదల.
- పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు 29,200 నుంచి 58,205కు పెరుగుదల.
- ఐటిడిఏ ప్రాంతాల్లో 271 స్కూలు కాంప్లెక్స్‌ల తనిఖీకి 542 మంది రిసోర్స్ పర్సన్ల నియామకం.
- హాస్టళ్ళలో, ఆశ్రమ పాఠశాలల్లో గిరిజనులు 10వ తరగతి ఉత్తీర్ణత 50 నుంచి 72 శాతానికి హెచ్చింపు.
- గిరిజనుల కోసం 65 రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు. 27 చోట్ల జూనియర్ కళాశాలలుగా స్థాయి పెంపు.
- అక్షరాస్యత తక్కువ గల ప్రాంతాల్లో బాలికలకు 41 ప్రాథమిక రెసిడెన్షియల్ పాఠశాలలు. 9 కళాశాలల్లో వొకేషనల్‌లో విద్య.
- జీపు, అంబులెన్స్ సౌకర్యంతో 114 సంచార ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. 147 పిహెచ్‌సిలకు వైర్‌లెస్ సెట్లు.





- రూ.14.39 కోట్ల వ్యయంతో గిరిజన ప్రాంతాల్లో 176 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం.
- 7,993 గిరిజన గ్రామాలకు రూ.58.33 కోట్ల వ్యయంతో రక్షిత మంచినీరు.
- రూ.48.51 కోట్ల వ్యయంతో 595 విద్యాసంస్థల భవనాల నిర్మాణం.
- 5873 గ్రామాలకు/గిరిజన తండాలకు, 2,436 వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్లు.
- 1,50,051 శాశ్వత గృహాల నిర్మాణం.
- ఇందిరా ఆవాస్ యోజన కింద గిరిజన గృహాల నిర్మాణ వ్యయం రూ.16,500 నుంచి రూ.20 వేలకు, విటిజిలకు 22,000కు హెచ్చింపు.
- రూ.18.15 కోట్లతో 89,887 హెక్టార్లలో పండ్ల తోటల పెంపకం.
- పాడేరు ఐటిడిఎలో 6936 ఎకరాలలో కాఫీ తోటల పెంపకం. పార్వతీపురం ఐటిడిఎలో రూ.7.09 కోట్లతో 12,000 హెక్టార్లలో తోటల పెంపకం.
- మారుమూల ప్రాంతాల్లో 200 డి.ఆర్. డిపోలు. అటవీ ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తుల వార్షిక వ్యాపారం రూ.14.84 కోట్ల నుంచి రూ.26.92 కోట్లకు చేరిక. డి.ఆర్. డిపోల విక్రయాల వార్షిక వ్యాపారం రూ.41.20 కోట్ల నుంచి రూ.92.00 కోట్లకు చేరిక.
- ఆహార భద్రత పథకం కింద చెంచులు నివసించే ప్రాంతాల్లో 58 గ్రెయిన్ బ్యాంకులు. అదనంగా మరో 847 ఏర్పాటు.
- 2,09,913 గిరిజన కుటుంబాలకు మార్జిన్ మనీగా రూ.36.58 కోట్లు.
- ఎల్.టి.ఆర్.ను అనుసరించి 1,07,992 గిరిజన కుటుంబాలకు చెందిన 43,922 హెక్టార్ల భూమి తిరిగి వారికే అప్పగింత.
- గిరిజనుల కోసం 1804 వి.ఎ.ఒ. పోస్టుల మంజూరు.
- 6.91 లక్షల హెక్టార్ల అటవీ భూముల సంరక్షణకు 2965 వనసంరక్షణ సమితులు ఏర్పాటు.
- 2599 స్వయం సహాయక గ్రూపులు, 4842 డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు.
- ఆరు నుంచి 14 ఏళ్ళ లోపు బాలలందరినీ "మాబడి" పథకం కింద గల పాఠశాలల్లో తప్పనిసరిగా చేర్పించాలని 1999 జనవరి ఉత్తర్వులు జారీ.

## బి.సి.లకు 'ఆదరణ'

- ★ బి.సి. విద్యార్థుల కోసం 'మెరుగు'
- ★ బి.సి. హాస్టళ్ళలోని విద్యార్థుల సంఖ్య 1,40,530
- ★ 2.25 లక్షల మంది బి.సి.లకు స్కాలర్‌షిప్‌లు
- ★ 11,07,247 మంది బి.సి.లకు ఇళ్ళ స్థలాల పంపిణీ

రాష్ట్ర జనాభాలో 40 శాతం మేరకు ఉన్న వెనుకబడిన తరగతుల వారిని అన్నివిధాలా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. వెనుకబడిన తరగతుల జాబితాలో 92 కులాలను చేర్చారు. వీరిలో 21 కులాల వారు వృత్తిపరమైన గ్రూపులుగా ఉన్నారు. ఈ వర్గాల వారి సామాజిక, ఆర్థికాభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు పరుస్తున్నది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆదరణ" పథకం తలమానికలాంటిది. సంప్రదాయ వృత్తులను జీవనోపాధిగా చేసుకున్న నిరుపేదలైన వృత్తిపనివారికి చేయూత ఇవ్వాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ పథకానికి రూపకల్పన చేసింది. ఈ పథకం కింద లక్షలాది మంది ప్రయోజనం పొందారు. 92 కులాలకు చెందిన 5,43,930 మంది వెనుకబడిన తరగతుల చేతివృత్తుల లబ్దిదారులకు ఆధునిక టూల్‌కిట్స్, శిక్షణ ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం రూ.142 కోట్లు వెచ్చించారు.



అదేవిధంగా బి.సి. విద్యార్థులలో విద్యానంతర శిక్షణతోపాటు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సర్వీసుల వివిధ పోటీ పరీక్షలు రాసేందుకు విద్యార్థుల మేధస్సులు మెరుగుపరచడానికి 'మెరుగు' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్నది. ప్రతి ఏటా వెయ్యిమంది విద్యార్థులను స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేసి, దసరా, సంక్రాంతి వేసవి సెలవులలో ఆయా పరీక్ష అంశాలలో వారికి శిక్షణ ఇస్తున్నది. ఇవిగాకుండా కంప్యూటర్ అప్లికేషన్ డాటా ఎంట్రీలో, డిటిపిలో విద్యావంతులైన వెనుకబడిన తరగతుల యువతకు ఒక్కొక్క జిల్లాకు 20 మంది చొప్పున శిక్షణ ఇస్తున్నది.

వెనుకబడిన తరగతుల వారిలో సాంఘిక సమైక్యత, విశాల దృక్పథం, కులాంతర వ్యవస్థ పట్ల ఆకర్షణ కలిగించే లక్ష్యంతో కులాంతర వివాహాలు చేసుకున్న వెనుకబడిన తరగతుల యువతకు ఐదువేలు రూపాయల పారితోషికం ఇచ్చే ప్రోత్సాహక పథకం అమలుపరుస్తున్నది.

**బి.సి.ల సంక్షేమంలో ప్రభుత్వం సాధించిన ఫలితాలు :**

- వెనుకబడిన తరగతుల హాస్టళ్ళలో అభ్యర్థుల సంఖ్య 1996-97లో 1,05,433 ఉండగా, 2002-03 జూలై నాటికి 1,40,530కి చేరుకున్నది.
- పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల సంఖ్య 1996-97లో 1,85,686 కాగా, 2002-03లో 2.25 లక్షలకు చేర్చాలని భావిస్తున్నది. 2002లో 3,01,991 మందికి ఉపకార వేతనాలు మంజూరు.
- మళ్ళీబడికి పథకం కింద 1997 నుంచి 2002 జూలై వరకు 4,99,750 మందిని తిరిగి బడిలో చేర్పించడం జరిగింది.
- పదవతరగతి వరకు బి.సి. విద్యార్థులకు పాఠ్య పుస్తకాల ఉచిత పంపిణీ.
- ఇళ్ళ స్థలాల పంపిణీ పథకం కింద ఈ ఏడేళ్ళలో 11,07,274 మందికి ఇళ్ళ స్థలాల కేటాయింపు.
- బి.సి. విద్యార్థుల కోసం 27 ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు. వీటిలో 9 పాఠశాలలను బాలికల కోసం ప్రత్యేకించారు.
- పోటీ పరీక్షలకై బి.సి. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు.
- మత్స్యకారుల పిల్లలకై 61 ఆశ్రమ పాఠశాలలు వడ్డెర, గొర్రెల కాపరుల పిల్లల కోసం 22 ఆశ్రమ పాఠశాలలు.
- ఉపకార వేతనాల చెల్లింపులో బాలికలకు 33 1/3 శాతం రిజర్వేషన్.
- ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సహాయ సంస్థ ద్వారా బిసిల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్నది. జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థ కూడా బిసిల అభ్యున్నతికి పాటుపడుతున్నది.
- బిసి విద్యార్థుల కోసం 1427 హాస్టళ్ళు నిర్వహిస్తున్నది. వీటిలో 266 హాస్టళ్ళు బాలికలకు ప్రత్యేకం.

## మైనారిటీలలో వెలుగులు నింపిన 'రోష్ని'

★ మైనారిటీలలో 'రోష్ని' వెలుగులు
★ వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటు
★ అనాథలైన మహిళల కోసం 'తత్కాల్'
★ హైదరాబాద్‌లో హాజ్ భవనం
★ 'డ్వాక్రా' తరహాలో 'డోమ్వా'

మన రాష్ట్రంలో ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధమతస్థులు, జోరాస్ట్రియన్లు (పార్సీలు) మైనారిటీలు. వీరి సంఖ్య 72 లక్షలు. రాష్ట్ర జనాభాలో వీరు 11 శాతం మంది ఉన్నారు. వీరిలో అధిక శాతం దారిద్ర్యరేఖ దిగువ నివసిస్తున్నారు. వీరి







అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నోవిధాలుగా కృషిచేస్తున్నది. 1993-94లో మైనారిటీ సంక్షేమానికి 4.81 కోట్లు కేటాయించగా, 1996లో రూ.25 కోట్లకు 2003-04లో రూ.38.73 కోట్లకు పెంచారు. మైనారిటీ సంక్షేమం కోసం ప్రభుత్వం 1996లో "రోష్ని" పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకానికి 1996లో రూ.4.81 కోట్లు కేటాయించగా, 2002-03 సంవత్సరంలో ఆ కేటాయింపులను రూ.36.61 కోట్లకు పెంచారు. 'రోష్ని' పథకం నిరుపేద అల్పసంఖ్యాకుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపింది.

మైనారిటీ యువకుల్లో విద్యావ్యాప్తికి, ఉర్దూ వికాసానికి, సామాజిక అభివృద్ధి, వక్ఫ్ ఆస్తుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు.

- 13 జిల్లాల్లో ఉర్దూ రెండవ అధికార భాష.
- కొత్తగా 200 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలు; 100 ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఉర్దూ పాఠశాలలు.
- 204 షాదీఖానాలు పూర్తికాగా, 396 షాదీఖానాలు మంజూరు.
- 6,847 మసీదులకు నిధులు.
- వక్ఫ్ నిధుల నుంచి 19 షాపింగ్ కాంప్లెక్స్‌లకై రూ.3.15 కోట్లు మంజూరు.
- మైనారిటీల కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి.
- జాబ్ ఓరియెంటెడ్ శిక్షణా కార్యక్రమాలైన మారుతీకారు సర్వీసింగ్, టైలరింగ్ శిక్షణ, అప్పారల్ పార్కు వద్ద (గుండ్లపోచంపల్లి) శిక్షణ, సెక్యూరిటీ గార్డులు, కన్‌స్ట్రక్షన్ వర్కర్ల శిక్షణ.

**మైనారిటీల సంక్షేమంలో సాధించిన ఫలితాలు :-**

- వక్ఫ్ వివాదాల సత్వర పరిష్కారానికి ఎ.పి. వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటు.
- హాజ్ యాత్రికుల కోసం హైదరాబాద్ నుంచి జెద్దాకు నేరుగా విమానాల రాకపోకలు.
- రూ.10 కోట్లతో హైదరాబాద్‌లో హాజ్ భవనం నిర్మాణం. ఇలా హాజ్‌హౌజ్ నిర్మించడం దేశంలో ఇదే ప్రథమం.
- 396 ఉర్దూఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణానికి అనుమతి.
- 6847 వక్ఫ్‌కు, ఇతర వక్ఫ్ సంస్థలకు రూ.18.50 కోట్ల ఆర్థిక సహాయం.
- రాష్ట్రంలోని 13 జిల్లాలలో ఉర్దూ రెండవ అధికార భాషగా ప్రకటన.
- డ్వాక్రా తరహాలోనే "డోమ్వా" పథకం ప్రారంభం. 3,780 బృందాల ఏర్పాటు. 144.49 లక్షల రివాల్వింగ్ ఫండ్‌తో 1009 బృందాలకు సహాయం.
- అనాథలైన మహిళలకు కోసం "తత్కాల్" పథకం. రూ.11.61 కోట్లతో 18,374 మంది లబ్దిదారులకు ప్రయోజనం.
- ఆదరణ పథకం కింద మైనారిటీ వృత్తి పనివారలకు రూ.1.29 కోట్ల వ్యయంతో పనిముట్ల పంపిణీ.
- మైనారిటీ విద్యార్థుల కోసం 19 ఉర్దూ కంప్యూటర్ కేంద్రాల ఏర్పాటు.
- ఆర్థికాభివృద్ధి పథకాలలో మైనారిటీలకు 10 శాతం కేటాయింపు.

- 3 ఐటిఐలు, 3 పాలిటెక్నిక్‌లు, 4 రెసిడెన్షియల్ పాఠశాలలు, 8 రెసిడెన్షియల్ కళాశాలల ఏర్పాటు.
- మక్దూమ్ మొహిద్దీన్ పేరిట ప్రతిష్ఠాత్మక అవార్డు ఏర్పాటు.
- ఉర్దూ భాష అభ్యున్నతికి కృషిచేసిన వారికి లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు.
- వంద ఉర్దూ ఓపెన్ పాఠశాలల ఏర్పాటు.
- ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత పాఠశాల స్థాయి వరకు 84,611 మంది ఉర్దూ మీడియం విద్యార్థులకు రూ.208.70 లక్షల స్కాలర్‌షిప్‌ల మంజూరు.
- హైదరాబాద్‌లో మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ ఉర్దూ విశ్వ విద్యాలయం ఏర్పాటు.
- మైనారిటీల విద్యాభివృద్ధి కేంద్రం ద్వారా ఎపిపిఎస్‌సి, ఎంసెట్, సీప్, డిఎస్‌సి, ఎడ్‌సెట్ తదితర పరీక్షలకు కోచింగ్.
- ఉర్దూ పాఠశాలల ఏర్పాటు కోసం కార్పస్ ఫండ్‌లో రాయితీ.
- 42,199 మందికి రూ.585.43 లక్షల మేర పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు మరియు 28108 మందికి 121.88 లక్షల మేర ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు మంజూరు.
- డిఎస్‌సి ద్వారా టీచర్ల నియామకం.
- డైట్‌ల ద్వారా ఉర్దూ బోధనా సౌకర్యాలు.
- మైనారిటీల అభ్యున్నతి కోసం ఉద్దేశించిన 1996 ఫిబ్రవరిలో నూతన విధానాల ప్రకటన.
- ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల ప్రోత్సాహానికి ఎపిఐటిసిఓ ద్వారా కృషి.
- కొత్తగా చదువు నేర్చుకున్న వయోజన మహిళలకు జన శిక్షణా సంస్థాన్ ద్వారా వృత్తి విద్యలో శిక్షణ.
- భక్తుల సౌకర్యార్థం మక్కా మసీదు, రాయల్ మసీదుల్లో జైనమీజ్, షాదియానాల ఏర్పాటు.

### బడ్జెట్ కేటాయింపులు

కోట్ల రూపాయలలో

| ఏ రకం | 1999-2000 | 2000-2001 | 2001-02 | 2002-03 | 2003-04 |
|---|---|---|---|---|---|
| ప్రణాళిక క్రింద | 32.37 | 32.37 | 32.37 | 34.5 | 36.24 |
| ప్రణాళికేతర | 1.04 | 1.61 | 2.03 | 2.11 | 2.49 |
| మొత్తం | 33.41 | 33.98 | 34.4 | 36.61 | 38.73 |

## వికలాంగులకు 'చేయూత'

**★ వికలాంగుల సంక్షేమ శాఖ కమీషనరేట్ ఏర్పాటు.**
**★ 'చేయూత' పథకంతో వికలాంగులకు బాసట. ★ వికలాంగులకు మల్టీపర్పస్ ఐడెంటీ కార్డులు**

వికలాంగుల సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్‌కు సముచిత స్థానం ఉన్నది. వికలాంగుల ఆర్థిక సహకార సంస్థను స్థాపించి, వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక శాఖను, మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేసిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కే దక్కుతుంది. అంధులూ, బధిరులూ, అంగవికలులూ, మానసిక వికలాంగులూ, కుష్ఠువ్యాధి నుంచి విముక్తి పొంది అవయవ లోపాలు ఉన్నవారు వికలాంగులుగా పరిగణిస్తున్నారు. వీరి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాల చేపట్టింది. వికలాంగుల సంక్షేమానికై







బడ్జెట్ కేటాయింపులను ఏ యేటి కాయేడు పెంచుతున్నది. 2002-2003 నాటికి ఈ కేటాయింపు రూ.21.68 కోట్లకు చేరుకున్నాయి.

1991లో నేషనల్ సాంపుల్ సర్వే ఆర్గనైజేషన్ సర్వే ప్రకారం రాష్ట్రంలో 12.50 లక్షల అంగవికలురు ఉంటే 2001 నాటికి 45 లక్షలకు చేరుకున్నారు. రాష్ట్ర జనాభాలో వీరు 6 శాతం మంది ఉన్నారు.

### వీరి సంక్షేమానికి చేపట్టిన చర్యలు:-

- ఒకటవ తరగతి నుంచి పి.జి. స్థాయి దాకా ఉపకార వేతనాలు.
- 38 హాస్టళ్ళు, 3 హోమ్‌లలో 3800 మంది అంగవికలురకు వసతి.
- అంధులకు 5, బధిరులకు 6 ఆశ్రమ పాఠశాలలు. ఇలా ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలు నిర్వహించడం దేశంలోనే ప్రథమం.
- ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలలో పేర్లు నమోదు చేసుకొని, ఉపాధి పొందని అంగవికలురుకు నిరుద్యోగ భృతి. జీవనోపాధి నిమిత్తం ఆర్థిక సహాయం. అంగవికలురను వివాహం చేసుకున్న వారికి ప్రోత్సాహక అవార్డులు.
- ఆయా వికలాంగులకు ఉపయోగకరమైన వృత్తి పనులలో శిక్షణ కోసం అనేక సంస్థల ఏర్పాటు.
- ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు.
- 1998లో ఏడవ విడత జన్మభూమిలో 'చేయూత' అనే ప్రత్యేక పథకం ప్రారంభం.
- 18వ విడత జన్మభూమి వరకు 86025 మంది వికలాంగులకు రూ.1315.11 లక్షల విలువ గల వివిధ ఉపకార సహాయక పరికరాలు, సాధనాలను మంజూరు చేయడం జరిగింది. 525422 మంది వికలాంగులు రూ.2910.49 లక్షల విలువ గల వివిధ ఆర్థిక ప్రయోజనాలను పొందారు. 855050 మంది వికలాంగులు వివిధ ఆర్థిక ప్రయోజనాలు పొందారు. ఆవిధంగా రూ.4225.60 లక్షలతో 1466497 మంది వికలాంగులకు ఈ 'చేయూత' పథకం క్రింద ప్రయోజనం చేకూర్చడమైనది.
- 2002-03 సంవత్సరంలో, 1995 అంగవైకల్యం గల వ్యక్తుల చట్టంలోని 33వ విభాగం ప్రకారం 3 శాతం రిజర్వేషన్ క్రింద వికలాంగులకు రిజర్వుచేసిన 2000 బ్యాక్‌లాగ్ ఖాళీలను గుర్తించడమయింది. వికలాంగులకు రిజర్వు చేసిన బ్యాక్‌లాగ్ ఖాళీలన్నింటిని 30.9.2003 తేదికి ముందే భర్తీ చేయవలసినదిగా 26.2.2002, 3.9.2002 మరియు 31.3.2003 తేదీల నాటి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం మరియు వికలాంగుల సంక్షేమ శాఖ ఎం.ఎస్.నెం.9, 41 అండ్ 19 జి.ఓ.ల ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటివరకు 1026 పదవులను భర్తీ చేయడమైనది. మిగిలిన పదవులను 30.9.2003 నాటికి భర్తీ చేయడమవుతుంది.
- 1995లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వికలాంగుల (సమాన అవకాశాలూ, హక్కుల పరిరక్షణ, సంపూర్ణ భాగస్వామ్యం) చట్టంలోని అంశాలనన్నిటినీ యధాతథంగా అమలు జరుపుతున్న ఘనత ఆంధ్రప్రదేశ్‌కే దక్కుతుంది.
- ఈ చట్టం మేరకు వికలాంగుల సంక్షేమ శాఖ కమిషనరేటు ఏర్పాటు.
- ప్రతి జిల్లాలో వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాలు ప్రారంభం.

### జిల్లా స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక

- దేశంలో మొట్టమొదటగా పేదరిక నిర్మూలన కోసం 3 శాతం ప్రత్యేక నిధులతో జిల్లాలో కార్యాచరణ ప్రణాళిక చేపట్టిన మొదటి రాష్ట్రం మనది.
- అన్ని శాఖలు చేపట్టే పేదరిక నిర్మూలనా కార్యక్రమాల్లో 3 శాతం కేటాయింపులు వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం.

## బహుళార్ధ గుర్తింపు కార్డులు

- రూ.250 లక్షల వ్యయంలో 25 లక్షల మంది మల్టీపర్పస్ ఐడెంటీ కార్డులిచ్చే కార్యక్రమానికి శ్రీకారం.
- అంగవికలురను గుర్తించటం, సర్టిఫికెట్లు జారీ చేయటం, రైలు, బస్సు ప్రయాణ రాయితీ సౌకర్యాలు కల్పించటం, ఇతర ఉపయుక్త ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం కోసం మండల స్థాయిలో ప్రత్యేక క్యాంపులు.

# మహిళా-శిశు సంక్షేమం

- ★ అంగన్‌వాడీలతో పిల్లల్లో వికాసం
- ★ 23 జిల్లాల్లో బాలికా శిశు సంరక్షణ పథకం
- ★ అనాథ శిశువుల రక్షణకు శిశు విహార్‌లు



జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు, అధికారం కల్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో కృషి చేస్తున్నది. 'స్వర్ణాంధ్రప్రదేశ్' సాధనలో మహిళా సాధికారతను అతి ముఖ్యమైన లక్ష్యంగా నిర్దేశించారు. సంపూర్ణమైన సాధికారత సాధించి పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాలలో ముందంజవేయాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ అహర్నిశలు కృషిచేస్తున్నది. అక్షరాస్యతా యజ్ఞంలో వారిని పాల్గొనేలా చేసి, పొదుపు ఉద్యమంలో వారిని ప్రధాన భాగస్వాములుగా తీర్చిదిద్దారు. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా, ఉపాధి రంగాలలో మహిళలకు 33 1/3 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించి స్త్రీల సంపూర్ణ అభ్యున్నతికి పెద్దపీట వేశారు.

మహిళా శిశు సంక్షేమం కోసం ప్రత్యేక విభాగం, సెక్రటేరియట్‌లోనూ ప్రత్యేక శాఖలను ఏర్పాటుచేసిన అతికొద్ది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. గత ఎనిమిది సంవత్సరాలుగా అనేక రకాలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రగతి పథంలో పయనిస్తున్నది. 'లింగవివక్షలేని సామాజిక న్యాయం' అన్న నినాదంతో 1997 సంవత్సరాన్ని మహిళాభివృద్ధి ప్రత్యేక సంవత్సరంగా పరిగణించి పలు చర్యలు చేపట్టారు. దేశ వ్యాప్తంగా పలువురు సామాజిక శాస్త్రవేత్తలను, నిపుణులను, మేధావులను ఆహ్వానించి, ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించి మహిళా సాధికారత కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించడం జరిగింది. అన్ని శాఖలూ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల బడ్జెట్‌లో మూడవ వంతు బడ్జెట్‌ను మహిళాభివృద్ధి దిశలో ఖర్చుపెట్టాలని ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు.

## సమగ్ర శిశు వికాస పథకం : (ఐ.సి.డి.ఎస్)

- ఆరేళ్ళలోపు పిల్లలకు పోషకాహారం అందిస్తూ, ఆరోగ్య ప్రమాణాలు పెంపొందించడం, శిశువు మానసిక, శారీరక, సామాజిక అభివృద్ధికి పటిష్టమైన పునాది వేయడం, శిశు మరణాలను తగ్గించడం లక్ష్యాలుగా వివిధ శాఖల సమన్వయంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు.





- కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమం కింద రాష్ట్రంలో 351 బ్లాకులు ఉన్నాయి. అంగన్‌వాడి సెంటర్ల ద్వారా శిశు వికాసానికి సంబంధించి ప్రధాన బాధ్యత వహించే ఈ పథకాన్ని అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్స్ అమలు చేస్తారు.
- ప్రతి వేయి మందికి ఒక అంగన్‌వాడి కేంద్రం పనిచేస్తుంది.
- గత 1995-96 సంవత్సరంలో 7220 లక్షల రూపాయల బడ్జెట్ కేటాయించడం జరిగింది.
- సమయానుగుణంగా కేటాయింపు పెరుగుతూ వచ్చింది.
- 2001-2002 సంవత్సరంలో 30805 లక్షలు కేటాయించడం జరిగింది.
- 2002-2003 సంవత్సరంలో 52703 లక్షలు కేటాయించడం జరిగింది.
- 1995-96 సంవత్సరంలో 209 ప్రాజెక్టులలో 29,615 అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా 4,73,840 మంది మహిళలు, 20,13,620 మంది పిల్లలు లబ్ధిపొందారు.
- 2001-2002 సంవత్సరం వచ్చేసరికి 251 ప్రాజెక్టులలో 37,420 అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా 7,39,466 మంది మహిళలు, 31,43,654 మంది పిల్లలు ప్రయోజనం పొందగలిగారు.
- స్త్రీ, శిశువుల పట్ల వివక్ష రూపుమాపేందుకు, బాలికా విద్య కోసం, చిన్న వయసులో పెళ్ళి కాకుండా విద్యావసతి కల్పించడానికి కిశోర బాలికా పథకం, బాలికా సమృద్ధి యోజన, స్త్రీ, శిశు సంరక్షణ పథకాలెన్నో అమలులో ఉన్నాయి.
- ఈ ఏడాది 16,708 అంగన్‌వాడి కేంద్రాలతో 100 ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టులను ప్రపంచబ్యాంకు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసారు. వీటి ద్వారా 20,75,135 మంది పిల్లలు, 5,86,451 మంది స్త్రీలు, 1,16,956 మంది బాలికలు లబ్ధిపొందుతారు.
- 1996-97 నుంచి బాలికా శిశు సంరక్షణ పథకాన్ని 23 జిల్లాలలో ప్రారంభించారు. ఈ పథకం కింద ఇప్పటికి 2,82,382 మంది బాలికలు లబ్ధిపొందారు. మొత్తం 221.18 కోట్ల రూపాయలను వ్యయం చేశారు. 2002-03 సంవత్సరంలో ప్రభుత్వం 45.68 కోట్ల రూపాయలు కేటాయించింది.

# తల్లుల కమిటీలు

రాష్ట్రంలో అంగన్‌వాడీలలో స్త్రీ, శిశు సంక్షేమాన్ని పర్యవేక్షిస్తూ, వీరి అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న ప్రత్యేక గుర్తింపు పొందిన కమిటీలే తల్లుల కమిటీలు.

- ★ రాష్ట్ర వ్యాప్తంగా 52,954 అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లుల కమిటీలను ఏర్పాటు చేశారు.
- ★ ఈ కమిటీలలోని 4,23,632 మంది సభ్యులకు 3 రోజుల పాటు ఓరియెంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.
- ★ ఐసిడిఎస్‌లో వారి విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు ఒక శిక్షణా దీపికను రూపొందించారు.
- ★ శిక్షణా కార్యక్రమం అనంతరం ఎడబ్ల్యుసి కేంద్రాలలో భాగస్వామ్యం.
- ★ అవసరాలకు అనుగుణంగా రెండోదఫా శిక్షణా కార్యక్రమానికి అంశాల గుర్తింపు. ప్రత్యేక శిక్షణ కోసం 'పరివర్తన' కోసం దీపికకు రూపకల్పన.
- ★ 'ఛేంజ్ ఏజెంట్స్' (మార్పునకు దోహదం చేసే వారిగా)గా తల్లుల కమిటీల పాత్రపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరణ.

## సంక్షేమ రంగం

| బడ్జెట్ 2001-2002 | ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే (కోట్ల రూపాయలలో) |
|---|---|
| ఉత్తరప్రదేశ్ | 732.17 |
| ఆంధ్రప్రదేశ్ | 644.07 |
| కర్ణాటక | 324.89 |
| మహారాష్ట్ర | 284.16 |
| తమిళనాడు | 182.10 (ఎన్‌పి మినహా) |
| పంజాబ్ | 57.77 |

## హాస్టల్స్

| రాష్ట్రం | హాస్టల్స్ సంఖ్య | హాస్టల్స్‌లో భోజనం చేసే వారి సంఖ్య |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 2210 | 246000 |
| మహారాష్ట్ర | 2530 | 112076 |
| తమిళనాడు | 1076 | 77509 |
| కర్ణాటక | 1089 | 64720 |
| రాజస్థాన్ | 276 | 9096 |
| కేరళ | 95 | 3669 |

(ఇ ప్రభుత్వం నిర్వహిస్తున్నవి 243 మాత్రమే)

## రెసిడెన్షియల్ పాఠశాలలు

| క్ర.సం. | సొసైటీ పేరు | పాఠశాలల సంఖ్య | విద్యార్థుల సంఖ్య (లక్షలలో) | 2002-03కు ఖర్చు కేటాయింపు (రూ. కోట్లలో) | 2003-04 బడ్జెట్ కేటాయింపు |
|---|---|---|---|---|---|
| 1. | ఎ.పి.ఎస్.డబ్ల్యు. రెసిడెన్షియల్ సొసైటీ | 294 | 1.03 | 173.00 | 289.69 |
| 2. | ఎ.పి.టి.డబ్ల్యు. రెసిడెన్షియల్ సొసైటీ (ఎస్.టి.) | 66 | 0.26 | 29.35 | |
| 3. | ఎ.పి. రెసిడెన్షియల్ సొసైటీ (బి.సి.లు మరియు ఇతరులు) | 115 | 0.33 | 51.63 | |
| | మొత్తం | 475 | 1.62 | 253.98 | |





## హాస్టల్స్ - వ్యయం

| రాష్ట్రం | విద్యార్థుల సంఖ్య | ఖర్చు చేస్తున్న మొత్తం (రూ.కోట్లలో) |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 250685 | 180.88 |
| ఉత్తరప్రదేశ్ | 298288 | 56.92 |
| మహారాష్ట్ర | 191311 | 50.38 |
| కర్ణాటక | 111606 | 33.79 |
| తమిళనాడు | 218351 | 36.38 |
| కేరళ | 60405 | 32.54 |
| రాజస్థాన్ | 59721 | 7.91 |
| హర్యానా | 10642 | 2.29 |

## ఎస్.సి. కార్పొరేషన్

### ఖర్చు పెట్టిన మొత్తం (కోట్ల రూపాయలలో)

| రాష్ట్రం | 1998-99 | 1999-00 | 2000-01 | 2001-02 |
|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 136.08 | 93.13 | 92.14 | 164.96 |
| కర్ణాటక | 46.98 | 50.05 | 65.53 | 28.81* |
| మహారాష్ట్ర | 18.16 | 12.46 | 14.22 | 9.63* |
| పంజాబ్ | 19.17 | 17.34 | 9.30 | 4.27* |

## పెన్షన్లు

| క్ర.సం. | ఏ రకమైన పెన్షన్ | లబ్ధిదారుల సంఖ్య | నెలకు ఒక్కొక్క లబ్ధిదారుకు అందించే మొత్తం (రూ.) | మొత్తం ఖర్చు (కోట్ల రూ.లలో) |
|---|---|---|---|---|
| 1. | వృద్ధాప్య పెన్షన్లు (ఓ.ఎ.పి.) | 15,19,000 | 75 | 136.74 |
| 2. | వితంతు పెన్షన్లు | 1,27,616 | 50 | 7.56 |
| 3. | వికలాంగుల పెన్షన్లు | 50,000 | 75 | 4.50 |
| 4. | కరువు పెన్షన్లు | 4,00,000 | 75 | 21.00 |

(7 నెలలకు)

# శరవేగంతో 'చేనేత' ప్రగతి

- ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో చేనేత పరిశ్రమ ఎంతో ప్రగతి సాధించింది.
- కొత్త డిజైన్లు, కొత్త తరహా వస్త్రాల తయారీ కోసం 'నిఫ్ట్' సహకారంతో రూ.4.00 కోట్ల రూపాయల వ్యయంతో 'డిజైన్' అభివృద్ధి ప్రాజెక్టు ఒకటి ప్రస్తుతం అమలు జరుగుతున్నది.
- మొట్టమొదటి సారిగా సహకార సంఘాలకు సంబంధం లేని చేనేత కార్మికులను ప్రోత్సహించే ఉద్దేశంతో వారిని 'దీన్ దయాళ్ హత్ కర్ఘ ప్రోత్సాహం' పథకం కింద చేపట్టారు.
- 2002-03 సంవత్సరంలో రూ.20.00 కోట్ల విలువ చేసే ఎక్సైజ్ సుంకం విధించని దారాన్ని చేనేత కార్మికులకు సరఫరా చేశారు.
- జిల్లాల్లోని చేనేత కార్మికులు తమ ఉత్పత్తులను విక్రయించడానికి వీలుగా 19 జిల్లాల్లో 'నేత బజార్'లు ఏర్పాటు చేశారు.
- దేశంలోనే మొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం యూనిట్ రేటును 1.74 పైసల నుంచి 0.87 పైసలకు తగ్గించింది.
- ప్రస్తుతం ఉన్న మరమగ్గాలను ఆధునీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక సరికొత్త పథకాన్ని రూపొందించింది.
- 2002-03 సంవత్సరంలో ఈ పథకం క్రింద ఒక్కో మరమగ్గానికి రూ.20,000 ఇవ్వడానికి వీలుగా రూ.60.00 లక్షలు విడుదల చేశారు.
- గత ఏడాది రూ.600.10 లక్షల వ్యయంతో 4973 ఇళ్ళు మంజూరు చేయగా, ఈ ఏడాది రూ.2547.93 లక్షల వ్యయంతో 15827 ఇళ్ళు మంజూరు చేశారు.
- మొట్టమొదటిసారిగా 30,000 పెన్షన్లు మంజూరు చేశారు. దీనివల్ల రూ.540.00 లక్షలు ఖర్చు అవుతుంది.
- వృత్తిపరమైన వ్యాధులు - క్షయ, ఆస్తమా వంటి వ్యాధులను నిర్మూలించడానికి ఈ ఏడాది రూ.154.00 లక్షల రూపాయలు వ్యయం చేశారు.
- 60,000 మంది చేనేత కార్మికుల సంక్షేమార్థం గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేశారు.

### టెక్స్‌టైల్ పాలసీ

- రాష్ట్రంలోని లక్షలాది మంది చేనేత కార్మికుల సంక్షేమార్థం టెక్స్‌టైల్ విధానాన్ని రూపొందించారు.
- సాంకేతిక వ్యవస్థను ఆధునీకరించాలని, డిజైన్లను మరింత అభివృద్ధి పర్చాలని, ఎక్స్‌పోర్టు పార్క్‌లు, టెక్స్‌టైల్ పార్కుల్లో ఉద్యోగ అవకాశాలను మెరుగుపర్చాలని పేర్కొన్నారు.
- రాష్ట్రం నుంచి చేనేత ఉత్పత్తుల ఎగుమతులను మరింతగా పెంచాలని కొత్త జౌళి విధానంలో లక్ష్యంగా పెట్టుకొన్నారు.

### అభివృద్ధి పథంలో 'ఆప్కో'

- ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క మెట్టే ఎక్కుతూ 'ఆప్కో' అభివృద్ధి పథంలో పయనిస్తున్నది.
- గత 1990-94 సంవత్సరాల మధ్య 'ఆప్కో' సగటున ఏడాదికి రూ.70 కోట్ల అమ్మకాలు సాగించింది. ఇందులో 'జనతా' పథకం కింద 30 కోట్ల అమ్మకాలు జరిగాయి.
- 'జనతా' పథకం నిలిపివేయడంతో 2000-01 సంవత్సరంలో ఆప్కో అమ్మకాలు ఒక్కసారిగా 20 కోట్లకు పడిపోయాయి.
- అయితే సంస్థ పునర్వ్యవస్థీకరణ తర్వాత అమ్మకాలు 'జనతా పథకం' లేకుండానే రూ.78 కోట్లకు చేరుకున్నాయి.
- భారతదేశంలో పునర్వ్యవస్థీకరించిన మొట్టమొదటి చేనేత సహకార సంస్థ 'ఆప్కో'.
- గత 2001-02లో 'ఆప్కో' అమ్మకాలు రూ.52.40 కోట్లు ఉండగా 2002-03 వచ్చేసరికి అవి గణనీయంగా (50% పెరుగుదల)





పెరిగి అత్యధిక స్థాయిలో రూ.78.44 కోట్లకు చేరుకున్నాయి.
- వస్త్ర సేకరణ కూడా అదే స్థాయిలో రూ.45.26 కోట్లకు చేరుకుంది.
- గత సంవత్సరంతో పోలిస్తే ఇది 88% పెరుగుదల.
- సంస్థ వ్యయం కూడా గత సంవత్సరం రూ.10.69 కోట్లు ఉండగా, దానిని 2002-03 సంవత్సరంలో రూ.8.24 కోట్లకు తగ్గించాయి.
- 2003-04 సంవత్సరంలో అమ్మకాల ద్వారా రూ.85 కోట్లు సాధించాలని, రూ.41.52 కోట్ల మేర వస్త్ర సేకరణ లక్ష్యాన్ని సాధించాలని సంస్థ లక్ష్యంగా నిర్దేశించుకుంది.
- గత ఏడాది రూ.9.00 కోట్ల మేరకు దారం సరఫరా చేసిన 'ఆప్కో' 2002-03 సంవత్సరంలో రూ.19.84 కోట్ల మేరకు సరఫరా చేసింది.

# బలహీన వర్గాల గృహనిర్మాణంలో అగ్రగామి

- ★ దేశంలోనే ప్రథమస్థానం
- ★ 26.4 లక్ష ఇళ్ళ నిర్మాణం.
- ★ వరసగా ఏడుసార్లు హడ్కో నుంచి ఉత్తమ ఫర్ఫార్మెన్స్ అవార్డులు.
- ★ రూ.1020 కోట్ల రుణం హడ్కోకు తిరిగి చెల్లింపు.
- ★ 2003-2004 సంవత్సరంలో 6లక్షల ఇండ్ల నిర్మాణం 1604 కోట్ల రూపాయల వ్యయంతో

బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమానికి ప్రభుత్వం సముచిత ప్రాధాన్యం ఇస్తున్నది. తక్కువ ఖర్చుతో నాణ్యమైన గృహాలు నిర్మించి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అపూర్వమైన సేవలు అందిస్తున్నది.

ఆధునిక పరిజ్ఞానంతో గృహాలు నిర్మించడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నది. 1996-97 నుంచి వరుసగా దేశ స్థాయిలో ఏడుసార్లు గృహ నిర్మాణ సంస్థకు ఉత్తమ పనితీరు అవార్డులు రావడం ఇందుకు నిదర్శనం. అంతేకాదు, ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కడప, విశాఖపట్టణం, జనగాం, ఆదోని నిర్మిత కేంద్రాలు హడ్కో సంస్థ నుంచి అవార్డులు అందుకున్నాయి. తక్కువ ఖర్చుతో నాణ్యమైన గృహోపకరణాలు ఉత్పత్తి చేసినందుకు వాటికి ఈ అవార్డు లభించింది.

### గృహ నిర్మాణ రంగంలో సాధించిన ప్రగతి :-

- 1979లో ఏర్పాటైన రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఇప్పటివరకు 43.79 లక్షల గృహాలు నిర్మించగా, వాటిలో 55 శాతం గృహాలు అంటే 23.94 లక్షల ఇళ్ళు చంద్రబాబునాయుడు ఏడేళ్ళ పాలనలోనే నిర్మించడం జరిగింది.
- 1995-96లో గ్రామీణ ప్రాంతాల్లో 279555 గృహాల నిర్మాణం. పట్టణ ప్రాంతాల్లో 55,034 గృహాల నిర్మాణం.
- 1996-97లో గ్రామీణ ప్రాంతాల్లో 3,17,776 గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 36,677 గృహాల నిర్మాణం.
- 1997-98లో గ్రామీణ ప్రాంతాల్లో 3,32,715 గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 31,516 గృహాల నిర్మాణం.
- 1998-99లో గ్రామీణ ప్రాంతాల్లో 3,59,178 గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 15,385 గృహాల నిర్మాణం.
- 1999-2000లో గ్రామీణ ప్రాంతాల్లో 2,31,565 గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 29,878 గృహాల నిర్మాణం.
- 2000-2001లో గ్రామీణ ప్రాంతాల్లో 1,34,191 గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 9,415 గృహాల నిర్మాణం.
- 2001-2002లో గ్రామీణ ప్రాంతాల్లో 2,08,265 గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 3,785 గృహాల నిర్మాణం.
- 2002-03లో గ్రామీణ ప్రాంతాల్లో 3,18,899 గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 12,500 గృహాల నిర్మాణం.
- మొత్తం ఎనిమిదేళ్ళలో గ్రామీణ ప్రాంతాల్లో 21,99,697 గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 1,94,322 గృహాల నిర్మాణం.
- 2003-04, ఏప్రిల్ మాసం వరకు గ్రామీణ ప్రాంతాల్లో 17553 గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 132 గృహాల నిర్మాణం.

- రాష్ట్రంలోని 83 నిర్మిత కేంద్రాల ద్వారా తక్కువ ఖర్చుతో, మెటీరియల్ సరఫరా చేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గృహాల నిర్మాణం.
- నిర్మిత కేంద్రాలలో 25,060 మంది పురుషులకు, 16,380 మంది మహిళలకు వివిధ రకాల గృహ నిర్మాణ ఉత్పత్తులు చేయడంలో శిక్షణ.
- 2200 మందికి తక్కువ ఖర్చుతో పారిశుద్ధ్య సంబంధ సామాగ్రి ఉత్పత్తి చేయడంలో శిక్షణ.

### ఇళ్లపట్టాల పంపిణీ

- 1982-89 మధ్య 19.20 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ
- 1989-94 మధ్య 4.66 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ
- 1995-2003 మధ్య 20.70 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ
  మార్చి 2004లోపు 10 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తారు.

# ఆహార భద్రత కల్పిస్తున్న పౌర సరఫరాలు

- చౌకధరలకు ఆహార ధాన్యాల పంపిణీ
- 'దీపం'తో గృహిణులకు పొగ నుంచి విముక్తి
- ధరల అదుపునకు 'గృహమిత్ర'
- 40,688 చౌకధరల దుకాణాలు
- 98,82,053 తెల్ల రేషన్ కార్డులు
- వినియోగదారుల హక్కుల పరిరక్షణకు జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఫోరమ్‌ల ఏర్పాటు.




ఆకలి నుండి పేదలకు విముక్తి కలిగించే లక్ష్యంతో ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న బలహీన వర్గాల ప్రజలకు తక్కువ ధరలకే ఆహార ధాన్యాలు అందిస్తున్నది. సమర్ధవంతమైన ప్రజాపంపిణీ వ్యవస్థలోని చౌకధరల దుకాణాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా బియ్యం, గోధుమలు, చక్కెర, కిరోసిన్ ఇంకా ఆయిల్‌ఫెడ్ ద్వారా వంట నూనెలు సరఫరా చేస్తున్నది. రాష్ట్రంలో ప్రస్తుతం 98,82,053 తెల్ల రేషన్ కార్డులు, 6,22,800 అంత్యోదయ అన్నయోజన కార్డులు మరియు 53,97,160 గులాబీ కార్డులున్నాయి. రాష్ట్రంలో 40,688 చౌకధరల దుకాణాలు పనిచేస్తున్నాయి. వీటిలో 7,743 పట్టణ ప్రాంతంలోను, 32,945 గ్రామీణ ప్రాంతంలోనూ ఉన్నాయి. 12,045 దుకాణాలు మహిళలు నడుపుతున్నారు.

పౌర సరఫరా కోసం ఆహార ధాన్యాల సేకరణలో పౌర సరఫరాల శాఖ కీలకపాత్ర పోషిస్తున్నది. 1994-95 సంవత్సరంలో 40,17,342 టన్నుల బియ్యాన్ని సేకరించగా, 2001-02 సంవత్సరానికి అది 63,27,050 టన్నులకు పెరిగింది. 2000-01లో రికార్డు స్థాయిలో 71.22 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించింది. 2001-02లో 65.27 లక్షల మెట్రిక్ టన్నులు, 2002-03లో 20.5.2003 వరకు 20.31 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించింది.





### పౌర సరఫరాల రంగంలో సాధించిన ఫలితాలు

- 9,690 టన్నుల చక్కెర కిలో రూ.13.50 చొప్పున విక్రయం.
- ప్రతినెలా 12,806 టన్నుల గోధుమలు కిలో రూ.7/- చొప్పున విక్రయం.
- సబ్సిడీ బియ్యం పథకంలో అక్రమాలు నివారించేందుకు వినూత్నంగా ప్రవేశపెట్టిన కూపన్ల పద్ధతి అద్భుత ఫలితాలు ఇచ్చింది.
- కిరోసిన్ విక్రయంలో కూడా కూపన్ల పద్ధతి సత్ఫలితాలు ఇస్తున్నది.
- తెల్లకార్డుదారులకు కుటుంబానికి 20 కిలో బియ్యం, అంత్యోదయ అన్నయోజన పథకం కింద 6.22 లక్షల లబ్ధిదారులకు కుటుంబానికి 35 కిలోల చొప్పున కిలో రూ.3/-లకు అందజేస్తున్నారు.
- వృద్ధాప్య పింఛను పొందని 93,200 లబ్ధిదారులకు అన్నపూర్ణ పథకం కింద నెలకు ఒక్కొక్కరికి 10 కిలోల బియ్యం ఉచితంగా సరఫరా.
- గ్యాస్ కనెక్షన్‌లేని తెల్లకార్డుదారులకు రూ.9.50కి లీటర్ చొప్పున గ్రామీణ ప్రాంతాలలో నెలకు 3 లీటర్లు, పట్టణ ప్రాంతాలలో 10 లీటర్ల కిరోసిన్ సరఫరా చేస్తున్నారు. హైదరాబాద్/సికింద్రాబాద్‌లలో తెల్లకార్డుదారులకు 23 లీటర్ల చొప్పున కిరోసిన్ సరఫరా చేస్తున్నారు.

### 'గృహమిత్ర' పథకం

- సరసమైన ధరలకు నిత్యావసర వస్తువులు అందించేందుకు వీలుగా 2002 మార్చి 15న 'గృహమిత్ర' పథకం ప్రారంభం.
- స్వయం సహాయక సంఘాల నుంచి సేకరించిన ఉత్పత్తులను సరసమైన ధరలకు వినియోగదారులకు విక్రయించడం కోసం 14125 చౌకధరల దుకాణాలను గృహమిత్ర కౌంటర్లుగా ఎంపిక చేశారు. వీటిల్లో 11239 చౌకధరల దుకాణాలు అమ్మకాలు ప్రారంభించాయి.

### 'దీపం' పథకం

- వంటింట్లో పొగబారే బతుకుల నుంచి మహిళలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'దీపం' పథకం విజయవంతంగా అమలవుతున్నది.
- 2003 ఏప్రిల్ 30వ తేదీ వరకు ఈ పథకం కింద 16,82,924 గ్రామీణ మహిళలకు, 5,80,651 పట్టణ ప్రాంత మహిళలకు, మొత్తం 22,63,575 గ్యాస్ కనెక్షన్‌లు మంజూరు చేశారు. వీటిల్లో 14,65,824 గ్రామీణ ప్రాంతాల్లో, 5,30,171 పట్టణ ప్రాంతాల్లో మొత్తం 20,03,104 గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు.

### వినియోగదారుల హక్కుల పరిరక్షణ

- వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 1986 ప్రకారం ప్రభుత్వం రాష్ట్ర స్థాయి కమిషన్ ఏర్పాటు చేసింది.
- జిల్లాల్లో పూర్తి స్థాయి వినియోగదారుల ఫోరంలు ఏర్పాటు చేసింది.
- జిల్లాలో 1,37,223 కేసులు దాఖలు కాగా, 1,23,563 కేసులు పరిష్కారమయ్యాయి.
- రాష్ట్ర స్థాయిలో 2,154 ఫిర్యాదులు, 11,312 అప్పీళ్ళు, 1,585 రివిజన్ పిటీషన్లు రాగా, 1,852 ఫిర్యాదులు, 9,816 అప్పీళ్ళు, 1,516 డివిజన్ పిటీషన్లు పరిష్కారమయ్యాయి.

# అందరికీ రక్షిత మంచినీరు



- గ్రామీణ జనాభాలో 74% మందికి రక్షిత నీరు
- ఫ్లోరైడ్ శాతం, ఐరన్ శాతం ఎక్కువ ఉన్న ప్రాంతాలలో త్రాగునీటి సరఫరాకు ప్రాధాన్యం
- రూ.3,500 కోట్లతో చేతిపంపులు మొదలైన మౌలిక సదుపాయాలు
- 110 మునిసిపాలిటీలు, 6 కార్పొరేషన్లలో మంచినీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు
- పట్టణ నీటి సరఫరాకు రూ.793 కోట్లతో 71 పథకాల అమలు
- జంట నగరాలలో నీటి సరఫరా విషయంలో ముమ్మర చర్యలు

## గ్రామీణ నీటిసరఫరా

గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలలో ఆరోగ్యం పట్ల చైతన్యం పెరుగుతున్న నేపథ్యంలో రక్షిత మంచినీటి సరఫరా ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు సురక్షిత త్రాగునీటిని సరఫరా చేసేందుకు సంబంధించిన ఈ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిన అతి ముఖ్యమైన కార్యక్రమాలలో ఒకటి. 2002-03 సంవత్సరం ఆరంభంలో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న జనాభాలో సుమారు 74% మందికి సురక్షిత మరియు తగినంతగా మంచినీటిని అందుబాటులోకి తెచ్చారు. గ్రామీణ నీటి సరఫరాకు ఇప్పటివరకు రూ.3500 కోట్లు ఖర్చు చేశారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు త్రాగునీటి సదుపాయాన్ని కల్పించే విషయంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నది. మంచినీటి సదుపాయాన్ని వివిధ మార్గాల ద్వారా సమకూర్చుతున్నారు. బోర్‌బావులు, ఒక జనావాసం/గ్రామానికి పైపులైన్ ద్వారా నీటిసరఫరా, జనావాసాల/గ్రామాల సమూహానికి సమగ్ర పిడబ్ల్యుఎస్ పథకం వంటి వివిధ మార్గాలను ఇందుకు సంబంధించి అనుసరిస్తున్నారు. రక్షిత మంచినీటి సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నది.

గత 30 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత తీవ్ర కరువు పరిస్థితుల దృష్ట్యా తీవ్రమైన మంచినీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని అవసరమైన అన్ని చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని సర్వసన్నద్ధం చేసింది. ఫ్లోరైడ్ శాతం, ఐరన్ శాతం ఎక్కువ ఉన్న ప్రాంతాలలో ఉప్పుడిన ప్రదేశాలలో త్రాగునీటి సరఫరాకు ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. జనావాసాలకు మంచినీటిని సరఫరా చేసేందుకు సంబంధించి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఇప్పటివరకు రూ.3500 కోట్ల పైగా నిధులు వెచ్చించి ఈకింది మేరకు మౌలిక సదుపాయాలను కల్పించింది.

**హ్యాండ్ పంపులు - 2,70,552** - పిడబ్ల్యుఎస్ పథకాలు - 32,925 - సిపిడబ్ల్యుఎస్ పథకాలు - 319

గ్రామీణ నీటి సరఫరాకు సంబంధించి ఈ సంవత్సరానికి గాను రూ.212.60 కోట్లతో ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. రాష్ట్రంలో నెలకొన్న నీటి ఎద్దడి నివారణ కొరకు రూ.118.63 కోట్లను ఏప్రిల్ నెల ఆరంభంలో అందుబాటులో ఉంచడం జరిగింది.

## కడచిన ఎనిమిదేళ్ళలో సాధించిన విజయాలు

- 1995-96 నుంచి 2002-2003 వరకు రూ.2845.35 కోట్ల మేరకు నిధులను ఖర్చు చేసి 27756 జనావాసాలకు మంచినీటి సరఫరా సదుపాయం కల్పించారు. ప్రణాళికా మంజూరు, కరవు మరియు సబ్ మిషన్ ప్రాజెక్టులతోపాటు సృష్టించిన ఆస్తుల నిర్వహణకు సంబంధించి ఈ ఖర్చులు చేశారు.





- జనావాసాలలో త్రాగునీటి సరఫరా వివరాలు : (కొత్త సర్వే ప్రకారం)

| | |
|---|---|
| నివాసేతర ప్రదేశాలు | 1083 |
| నీటి వనరులు ఏర్పాటు కాని ఆవాసాలు | 2037 |
| పాక్షిక ఏర్పాట్లు ఉన్నవి | 34649 |
| సురక్షిత వనరులు లేనివి | 5057 |
| పూర్తి స్థాయిలో నీటి సరఫరా ఉన్నవి | 30,134 |
| మొత్తం | 72,960 |

- 2003-04లో గ్రామీణ నీటిసరఫరా పథకాలకుగాను రూ.538.20 కోట్లతో 4930 జనావాసాలకు మంచినీటిని అందించడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు.
- 2007 సం॥ కల్లా మొత్తం అన్ని జనావాసాలకు మంచినీటి సరఫరా అందించాలనేది విజన్ 2020 లక్ష్యం.
- 6409 జనావాసాలకు రక్షిత మంచినీరు అందించాలనే లక్ష్యంతో ఇప్పటివరకు 123 గ్రామీణ నీటి సరఫరా ప్రాజెక్టులను రూ.1293.79 కోట్ల అంచనాతో చేపట్టడం జరిగినది. ఇప్పటివరకు 55 ప్రాజెక్టులు పూర్తి చేసి 4310 జనావాసాలకు మంచినీరు అందించారు. మిగిలిన పథకాలను త్వరితంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నారు.

## పట్టణ ప్రాంతాల్లో నీటి సరఫరా

పట్టణ ప్రాంతాల్లో నీటిసరఫరాకు సంబంధించిన చర్యల్లో భాగంగా 723 పనులు చేపట్టారు. వీటిలో 528 పనులను పూర్తిచేశారు. 166 పనులు కార్యాచరణ దశలో ఉన్నాయి. ఎన్ఎస్ కెనాల్ నుంచి నీటిని 15 రోజులకు ఒకసారి విడుదల చేయడానికి ప్రయత్నిస్తున్నారు. 2003 ఏప్రిల్‌లో గోదావరి, కృష్ణా కెనాల్‌లోని ఎస్ఎస్ ట్యాంకులను అత్యధిక నీటి స్థాయి వరకు నింపేందుకు చర్యలు తీసుకున్నారు. పెన్నార్ డ్యాంలో సముచితమైన నీటిని నిల్వ ఉంచి ఎప్పటికప్పుడు విడుదల చేసేందుకు చర్యలు తీసుకున్నారు.

- రాష్ట్రంలోని 110 మునిసిపాలిటీలు, 6 కార్పొరేషన్లలో మంచినీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.
- 54 మునిసిపాలిటీలలో రూ.650 కోట్లతో ప్రత్యేక పథకాలను అమలు చేశారు.
- వివిధ మునిసిపాలిటీలలో రూ.27.55 కోట్ల నిధులతో త్రాగునీటి సరఫరాను మెరుగుపరచాలని సంకల్పించారు.

## చర్యలు :

- గాజులదిన్నె ప్రాజెక్టులో 2 టిఎంసి నీటిని నిల్వచేసి కర్నూలు పట్టణానికి సరఫరా చేయడం.
- ఖమ్మం జిల్లాకు నీటి సరఫరాకు సంబంధించి పాలేరు రిజర్వాయర్ నుండి 3 నెలలకొకసారి 45 యంసిఎఫ్‌టి నీటిని విడుదల చేయడం.
- వెలుగోడు రిజర్వాయర్‌లో తగినంత నీటిని నిల్వచేసి నంద్యాలకు సరఫరా చేయడం.
- కైలాసగిరి రిజర్వాయర్‌ని నింపడం కోసం కందలేరు - పూండి నుండి నీటిని విడుదల చేయడం.
- అదనపు బోర్‌వెల్స్‌ని సమకూర్చడం లేదా ప్రస్తుతం ఉన్న బోర్‌వెల్స్‌ని మెరుగుపరచడం.
- ప్రైవేటు నీటిపారుదల బోర్‌వెల్స్‌ని అరువు తీసుకొని ఉపయోగించడం.
- మంచినీటిని కేవలం తాగడానికి, వంట పనికి ఉపయోగించమని ప్రజలను కోరడం.
- ఊహించని విద్యుత్ కోతల దృష్ట్యా జనరేటర్లను సమకూర్చడం.
- రూ.20 కోట్లు ఖర్చుతో పాత పంపుల స్థానే కొత్త వాటిని ఏర్పాటు చేయడం.
- 354 ట్యాంకర్ల ద్వారా 72 మునిసిపాలిటీలలో నీటిని సరఫరా చేయడం.

పథకాలు :

- 1995 సంవత్సరానికి ముందు మొత్తం 17 పథకాలకు కేటాయింపులు రూ.96.73 కోట్లు కాగా, 1995 సంవత్సరం తర్వాత 71 పథకాలను రూ.793.42 కోట్ల వ్యయంతో చేపట్టారు.
- రూ.437.58 కోట్ల వ్యయంతో 36 పథకాల అమలు కొనసాగుతున్నది.
- రూ.355.84 కోట్లతో 35 పథకాలను అమలు చేయాలని నిర్ణయించారు.
- రూ.25.09 కోట్ల ఖర్చుతో సిద్ధిపేటలో, రూ.25.40 కోట్లతో విజయనగరంలో రూ.44.49 కోట్లతో మహబూబ్‌నగర్‌లో, రూ.74.31 కోట్లతో తిరుపతిలో, రూ.5.97 కోట్లతో కందకూరులో భారీ పథకాలను ప్రారంభించారు.

**జంటనగరాల్లో**

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో పూర్తి సాధారణ సర్వీస్ నీటిసరఫరా 162 ఎంజిడి కాగా ప్రస్తుతం 133 ఎంజిడి మేర నీరు సరఫరా అవుతున్నది. 2003 సంవత్సరానికి 125 ఎంజిడి రికార్డు అయింది. మంజీర, సింగూర్ నుంచి 45 ఎంజిడి, 68 ఎంజిడి నీటి సరఫరా అవుతున్నది. నీరు ఆవిరికాకుండా నీటి కొరత ఉన్న ప్రాంతాలకు సముచితమైన నీటిని మరల్చడానికి తగిన చర్యలు చేపడుతున్నారు.

- పెద్దాపురం నుంచి సింగూరు వరకు పంపింగ్ మెయిన్‌లైన్ వేయడానికి రూ.30 కోట్లు ఖర్చును నిర్దేశించారు.
- విపత్తుల సహాయ నిధి కింద రూ.5 కోట్లు విడుదల చేశారు.
- మాదాపూర్ రిజర్వాయర్ నుంచి షేక్‌పేట నాలా వరకు పైప్‌లైన్ వేయడానికి రూ.7 కోట్లు మంజూరు చేశారు.
- ప్రస్తుతం 226 మొబైల్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తుండగా క్రమంగా ట్యాంకర్ల సంఖ్య 300కు పెరగవచ్చు.

## ఆరోగ్య రంగంలో అద్భుత విజయాలు

- ★ మూడు రెట్లు పెరిగిన కేటాయింపులు
- ★ 4,713 మంది డాక్టర్ల నియామకం
- ★ 160 రెఫరల్ ఆస్పత్రుల భవనాల నిర్మాణం.
- ★ తగ్గిన మలేరియా, కలరా, క్షయ కేసులు
- ★ కొత్తగా 99 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు.
- ★ 627 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సొంత భవనాలు
- ★ ఎయిడ్స్ నియంత్రణకు ఎపి స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఏర్పాటు

రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే ప్రజల ఆరోగ్య సౌభాగ్యాలు కాపాడడం ఎంతో ముఖ్యమని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టుతున్నది. 1995-2002 మధ్యకాలంలో రూ.608 కోట్ల ప్రపంచ బ్యాంకు రుణంతో రాష్ట్రంలోని 159 ఆస్పత్రులను ఆధునీకరించడం జరిగింది. 1997 నుండి రాష్ట్రంలో గినివర్మ్ కేసులు ఒక్కటి కూడా వైద్య రంగం దృష్టికి రాలేదు. 1995లో 50 పోలియో వ్యాధి కేసులు నమోదుకాగా 2000 సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. శిశు మరణాల రేటు (సం॥లోపు పిల్లలు) 1971వ సం॥లో 129 (ప్రతి వేయి సజీవ జననాలకు) ఉండగా 2001 సంవత్సరం నాటికి 65కి తగ్గించడం జరిగినది. ఆయుః ప్రమాణ కాలము 1981వ సం॥లో మగవారికి 56.10 సం॥ ఉండగా ఇది 2003వ సం॥ నాటికి 62.79 సం॥ లకు పెరిగినది. అదే కాలంలో స్త్రీల యొక్క ఆయుః ప్రమాణకాలము 59.98 సం॥ల నుండి 65 సం॥ లకు పెరిగినది. 1996తో పోల్చితే రాష్ట్రంలో మలేరియా కేసులు 37 శాతం తగ్గాయి. కలరా కేసుల్లో మరణాల సంఖ్య 1995లో పోల్చితే 2001-02లో 4 తగ్గాయి. క్షయవ్యాధి కేసులు 1995-96లో పోల్చితే 2001-02 నాటికి 84 శాతం స్వస్థత చేకూరింది. జపనీస్ ఎన్‌సెఫలిటీస్ వ్యాధి వల్ల మరణించిన వారి సంఖ్య 1996లో 108 ఉండగా 2002 నాటికి 18కి తగ్గింది. కుష్ఠు వ్యాధి కేసులు 1995-96లో 46,216 కేసులు ఉండగా 2002-2003 నాటికి 20,596కు తగ్గాయి. అదేవిధంగా బోదకాలు కేసులు 5.1 శాతం తగ్గాయి. 1994-95లో వైద్య విభాగానికి కేటాయించిన నిధులు రూ.560 కోట్లు





కాగా, అవి 2000-01లో 1500 కోట్లకు పెరిగాయి. అంటే ఆరు సంవత్సరాలలో ఈ కేటాయింపులు మూడు రెట్లు పెరిగాయన్నమాట. 1995-2001 వరకు ఆరోగ్య రంగానికి మొత్తం 9,275 కోట్లను ప్రభుత్వం వెచ్చించింది.

**ఈ ఎనిమిదేళ్ళ పాలనలో ఆరోగ్య రంగంలో సాధించిన ఫలితాలు**

- రాష్ట్రంలోని ఆసుపత్రుల సామర్థ్యం 9,651 పడకల నుంచి 28,925 (ఎ.పి.వి.వి.పి. అండ్ డి.యమ్.ఇ. క్రింద) పడకలకు హెచ్చింపు.
- గిరిజన ప్రాంతాలలో ఆసుపత్రుల పడకల సంఖ్య 240 నుంచి 610కి హెచ్చింపు.
- 1995లో 9 మిలియన్‌ల మంది రోగులకు ఆసుపత్రుల వైద్య సేవలు అందిస్తే 2003 నాటికి ఆ సంఖ్య 19.2 మిలియన్‌లకు చేరిక.
- 4,713 మంది డాక్టర్ల నియామకం. 14843 మంది నర్సింగ్, పారామెడికల్ స్టాఫ్ నియామకం.
- 1,711 మంది డాక్టర్లకు, 2,873 మంది నర్సులకు క్లినికల్ మేనేజ్‌మెంట్‌లో అధునాతన శిక్షణ.
- ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ పరిధిలోని 159 ఆసుపత్రులలో 24 గంటలు కాన్పు చేసే సౌకర్యం.
- ఆసుపత్రుల పనితీరు కొలవడానికి యాజమాన్య సమాచార వ్యవస్థ ఏర్పాటు. పనితీరు ప్రాతిపదికగా ఆయా ఆసుపత్రుల ఎ, బి, సి గ్రేడుల నిర్ధారణ.
- 1998లో 24 ఏ గ్రేడ్ ఆసుపత్రులు. 2003 నాటికి వీటి సంఖ్య 81కు పెంపు.
- ఉత్తమ సామర్థ్యం ప్రదర్శించిన ఆసుపత్రులకు ప్రోత్సాహకాలు.
- దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఆసుపత్రుల యూజర్ చార్జీల నుంచి మినహాయింపు.
- యూజర్ చార్జీల ద్వారా వసూలైన మొత్తాన్ని వంద శాతం ఆసుపత్రుల వద్దనే నిలిపివేసి, ఆసుపత్రుల నిర్వహణ అభివృద్ధికి కేటాయించడం జరిగింది. 2003లో 5 కోట్ల 17 లక్షలు యూజర్ ఛార్జీల రూపంలో వసూలైనాయి.
- రోగులకు సూపర్ స్పెషాలిటీ సేవలందించే నిమిత్తం ప్రైవేటు భాగస్వామ్యంతో మహబూబ్‌నగర్, రాజమండ్రి, కరీంనగర్ ఏలూరు, నిజామాబాద్ జిల్లా ఆసుపత్రులలో దూరవిద్య (టెలిమెడిసిన్) సేవల కల్పన.
- ప్రజల భాగస్వామ్యానికి బాట వేస్తూ ప్రజాప్రతినిధుల అధ్యక్షతన ఆసుపత్రి సలహా సంఘాల ఏర్పాటు.

## రాష్ట్రంలో ఎయిడ్స్ నియంత్రణకు చర్యలు

ప్రపంచం ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల్లో ఎయిడ్స్ ఒకటి. ఎయిడ్స్ వ్యాధి నిరోధానికి, అదుపు చేయడానికి ప్రభుత్వ అనేక కార్యక్రమాలు చేపట్టింది. దేశంలో ప్రధానంగా ఆరు రాష్ట్రాలలో (మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మణిపూర్ మరియు నాగాలాండ్) హెచ్.ఐ.వి./ఎయిడ్స్ ఎక్కువగా వ్యాపించింది. వాటిలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. ప్రపంచంలోకెల్లా హెచ్.ఐ.వి. సోకిన వారిలో దక్షిణాఫ్రికా మొదటి స్థానం కాగా, భారతదేశం ద్వితీయ స్థానంలో ఉంది.

ప్రపంచ వ్యాప్తంగా 42 మిలియన్ల మంది హెచ్.ఐ.వి/ఎయిడ్స్ బారిన పడగా, భారతదేశంలో సుమారు 40 లక్షల మంది, ఆంధ్రప్రదేశ్‌లో 4 లక్షల మంది ఈ వ్యాధి బారిన పడినట్లు అంచనా. ప్రపంచంలో చాలా అభివృద్ధి-చెందుతున్న ప్రాంతాలలో ఈ వ్యాధి సోకుతున్న వారు యువత, వయోజనులు, ప్రతిరోజు సుమారు 14 వేల మంది క్రొత్తగా హెచ్.ఐ.వి. బారిన పడుతున్నారు. క్రొత్తగా హెచ్.ఐ.వి. సోకిన వారిలో 15-24 సంవత్సరాల మధ్యవారు 50% వున్నారు. విశ్వవ్యాప్తంగా వున్న హెచ్.ఐ.వి. సోకిన వారిలో 50% మంది స్త్రీలు వున్నారు.

లైంగిక సంపర్కాల వలన 85% మందికి ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. వ్యాధి సోకిన వారిలో 90% మంది 15-44 సంవత్సరాల మధ్య వయస్సు వున్నవారే. ఇటీవల 2002-2003 సంవత్సరం, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలలో, జిల్లా ఆసుపత్రులలో, నాలుగు ఏరియా హాస్పిటల్స్‌లో ఉన్న 23 యాంటినేటల్ కేర్ (గర్భిణీ స్త్రీల) సైట్ల నుంచి, 11 లైంగిక వ్యాధుల మార్గాల (ఎస్.టి.డి.) సైట్ల నుండి, సాధారణ వయోజనులలో ఈ వ్యాధిని గుర్తించడానికి తక్కువ రిస్క్ వున్న గర్భిణీ స్త్రీలను శాంపిల్‌గాను, లైంగిక వ్యాధిగ్రస్తులను ఎక్కువ రిస్క్ గ్రూప్‌లను శాంపిల్‌గాను తీసుకొని పరీక్షలు నిర్వహించడమైనది. గర్భిణీ స్త్రీలలో హెచ్.ఐ.వి. వ్యాప్తి 1.62 శాతం సగటున గర్భిణీ స్త్రీలలో హెచ్.ఐ.వి. వ్యాప్తి 1.25 మీడియన్‌గా వుంది. 2001-2002 సంవత్సరం జరిపిన సర్వేలో 2.02 కాగా గర్భిణీ స్త్రీలలో వ్యాప్తి తగ్గినట్లు అంచనా. శ్రీకాకుళం, అదిలాబాద్, విశాఖపట్నం, కర్నూల్, మహబూబ్‌నగర్ మరియు ఖమ్మం జిల్లాలో హెచ్.ఐ.వి. సోకిన గర్భిణీ స్త్రీలు 1% కన్న తక్కువ కాగా మిగిలిన 17 జిల్లాలలో 1% కన్నా ఎక్కువ ఉన్నట్లు అంచనా. లైంగిక వ్యాధుల (ఎస్.టి.డి.) వలన హెచ్.ఐవి. వ్యాప్తి సగటున 23%.



## రక్తమార్పిడి ద్వారా జాగ్రత్తలు

హెచ్.ఐ.వి. వున్న రక్తం వేరొకరికి ఎక్కించడం ద్వారా వ్యాధి వ్యాపిస్తున్నదని సురక్షిత రక్త మార్పిడి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

- పరీక్షించిన సురక్షిత రక్తం అందుబాటులో వుంచేందుకు 169 బ్లడ్ బ్యాంక్‌లలో లైసెన్సులు మంజూరు చేయడమైనది.
- ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని అంచనా వేయడానికి ప్రతి ఏటా ఆగస్టు 1 నుంచి అక్టోబరు 31 వరకు సర్వే.
- గత సంవత్సరం 2001-2002 సం.కు నిర్వహించిన సర్వేలో 4% మందికి రక్తం ద్వారా వ్యాపించినట్లు అంచనా కాగా, 2002-2003 సం.లో నిర్వహించిన సర్వేలో 1% లోపు మాత్రమే రక్తమార్పిడి ద్వారా హెచ్ఐవి వ్యాప్తి చెందినట్లు అంచనా.
- లైంగిక వ్యాధులను గుర్తించి చికిత్స చేసేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో 88 ఎస్.టి.డి. క్లినిక్‌ల ఏర్పాటు.
- కండోమ్‌ల ఉచిత సరఫరా, సామాజిక మార్కెటింగ్ పథకం ద్వారా కండోమ్‌ల ఉపయోగం 100 లక్షలకు పెరుగుదల.
- ఎయిడ్స్ నిరోధానికి, ఈ వ్యాధిపై అవగాహన కలిగించడానికి స్వచ్ఛంద సంస్థల ద్వారా నిర్మాణాత్మక కృషి.
- పత్రికలు, రేడియో, టి.వి.లు, జానపద కళారూపాల ద్వారా పెద్దఎత్తున ప్రచారం.
- ఎయిడ్స్ కారక వైరస్ తల్లి నుంచి బిడ్డకు సంక్రమించకుండా నిరోధించేందుకు యూనిసెఫ్, నేషనల్ ఎయిడ్స్ కంట్రోలు ఆర్గనైజేషన్ సహకారంతో హైదరాబాద్ నయాపూల్ ప్రభుత్వ మెటర్నరీ ఆసుపత్రిలో ప్రయోగాత్మక ప్రాజెక్ట్ ప్రారంభించి అన్ని వైద్య కళాశాలల ఆసుపత్రులకు, జిల్లా ఆసుపత్రులకు ఈ ప్రాజెక్ట్ విస్తరింపచేయడమైనది.

## స్వచ్ఛంద కౌన్సిలింగ్ మరియు పరీక్షా కేంద్రాలు

- ఏరియా, వైద్య కళాశాలల ఆసుపత్రులు, జిల్లా ప్రధాన కేంద్రం ఆసుపత్రులలో 102 స్వచ్ఛంద కౌన్సిలింగ్, పరీక్షా కేంద్రాల ఏర్పాటు.
- ఎయిడ్స్ వ్యాధి అదుపు, నిరోధానికి వైద్య సిబ్బందికి శిక్షణ.





## ఎయిడ్స్ ప్రివెన్షన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం (ఎపిఇపి)

- తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులకు ఎయిడ్స్ అవగాహనకు ప్రత్యేక కార్యక్రమాలు. 2002-2003 సం.లో 11,406 పాఠశాలలలో 13 లక్షల మందికి అవగాహన కార్యక్రమాల నిర్వహణ.

## కాలేజ్ ఎయిడ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం (సిఎఎపి)

- 2002-2003 సంవత్సరంలో 5 లక్షల మందికి 1000 కాలేజీలలో హెచ్.ఐ.వి. అవగాహన కార్యక్రమాల నిర్వహణ.

## కేర్ అండ్ సపోర్ట్

- హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ సోకిన వారి కోసం 13 సంరక్షణ కేంద్రాలు

## టార్గెటెడ్ ఇంటర్వెన్షన్స్

- ఎయిడ్స్ వ్యాధి నిరోధక కార్యక్రమాల్లో కృషిచేస్తున్న 127 ఎన్.జి.ఓ.లకు ఆర్థిక సహాయం.

## జన్మభూమి కార్యక్రమాలు

- ప్రతి ఏటా నిర్వహించే జన్మభూమి కార్యక్రమాలలో ఎయిడ్స్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

## రక్తదాన దినం

- స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించడానికై ప్రతి ఏటా అక్టోబర్ 1న స్వచ్ఛంద రక్తదాన దినం.
- స్వచ్ఛంద రక్తదానం చేసే వారికి 25 వేల ప్రమాద బీమా పథకం. 1998 ఆగస్టు 15 నుంచి అమలవుతున్నది. దేశంలో ఈ తరహా పథకం అమలుకావడం ఇదే ప్రథమం.

## కుటుంబ ఆరోగ్య అవగాహన శిబిరాలు (ఎఫ్‌హెచ్ఎసి)

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కుటుంబ ఆరోగ్య అవగాహన శిబిరాలు నిర్వహించి, ప్రతి ఇంటిని వైద్య సిబ్బంది దర్శించి హెచ్.ఐ.వి./ఎయిడ్స్ మరియు ఎస్.టి.డి.పై అవగాహన కార్యక్రమాలు, లైంగిక సంబంధ వ్యాధులకు ఉచితంగా చికిత్స సౌకర్యం కల్పించటం.

## క్యాండిల్ లైట్ మెమొరియల్ దినం

మే నెల 3వ ఆదివారం ప్రతి సంవత్సరం గ్రామీణ, మండల స్థాయిల నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రొవ్వొత్తులతో ర్యాలీలు నిర్వహించి, బహిరంగ సభలు ఏర్పాటుచేసి హెచ్.ఐ.వి/ఎయిడ్స్ అవగాహనకు విస్తృత ప్రచారం నిర్వహించటం.

## ప్రపంచ ఎయిడ్స్ దినం డిసెంబర్ 1వ తేది

ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా డిసెంబర్ 1వ తేది ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయిలలో ర్యాలీలు నిర్వహించి, సమావేశాలు ఏర్పాటు చేసి హెచ్.ఐ.వి. /ఎయిడ్స్ పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టటం.

# కుటుంబ సంక్షేమంలో ఆదర్శ రాష్ట్రం

- ★ తగ్గిన జనాభా పెరుగుదల రేటు
- ★ కుటుంబ నియంత్రణలో అగ్రస్థానం
- ★ రాష్ట్ర జనాభా విధానాన్ని రూపొందించిన తొలిరాష్ట్రం
- ★ 70.84% మంది బాలలకు టీకాలు
- ★ పోలియో నిర్మూలనలో ముందంజ

సమస్యలన్నింటికీ మూలకారణమైన జనాభా పెరుగుదలను స్థిరీకరించటమే ముఖ్య లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ సంక్షేమ రంగంలో అనేక చర్యలు చేపట్టుతున్నది. రాష్ట్ర జనాభా విధానాన్ని రూపొందించిన మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

వినతికెక్కింది. కుటుంబ నియంత్రణ కార్యక్రమాల్లో అనుకున్న లక్ష్యాలను సాధించడంలో ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్ళుగా దేశంలోకెల్లా అగ్రస్థానంలో కొనసాగుతున్నది. 1991-2001 దశాబ్దంలో రాష్ట్ర స్థాయిలో జనాభా పెరుగుదల రేటు తగ్గింది. దశాబ్ద కాలంలో జాతీయ స్థాయి రేటుకన్నా రాష్ట్ర స్థాయి జనాభా పెరుగుదల రేటు తగ్గడం ఇదే మొదటిసారి. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్లనే ఈ రికార్డు సాధ్యమైంది.

**జనాభా నియంత్రణ, కుటుంబ సంక్షేమంలో రాష్ట్రం సాధించిన విజయాలు**

- ఎలాంటి వైద్య సహాయం లేకుండా జరిగే ప్రసవాల రేటు 1000కి 24.1 నుండి 22.3కి తగ్గింది.
- అధిక జననాలు 41 శాతం నుంచి 31.2 శాతానికి తగ్గాయి.
- మాతా, శిశు రక్షణ రేటు 45.3 శాతం నుండి 59.6 శాతానికి పెరిగింది.
- మొత్తం గర్భధారణ రేటు 2.6 నుండి 2.25కు తగ్గింది.
- ప్రసవానంతర ఆరోగ్య సంరక్షణ 88.6 శాతం నుంచి 92.7 శాతానికి పెరిగింది.
- సుఖ ప్రసవాలు 49.3 శాతం నుండి 65.2 శాతం పెరిగాయి.
- శిశు మరణాల రేటు 1000 జననాలకు 70.4 నుండి 65 కి తగ్గింది.
- పూర్తిస్థాయి టీకాల కార్యక్రమం 45 శాతం నుండి 70.84 శాతానికి పెరిగింది.
- 1996-97లో 5.14 లక్షల కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేశారు. అదేవిధంగా 1997-98లో 6.3 లక్షలు, 1998-99లో 7.33 లక్షలు, 1999-2000లో 7.92 లక్షల కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేశారు. 2000-2001 లో 8.14 లక్షలు, 2001-2002లో 8.08 లక్షలు, 2002-2003 లో 8.34 లక్షల శస్త్ర చికిత్సలు చేశారు.
- కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి ఇచ్చే ప్రోత్సాహక నగదు మొత్తాన్ని 120 రూపాయల నుంచి 500 రూపాయలకు పెంచింది.
- వెనుకబడిన ప్రాంతాలలోని 470 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రాత్రింబవళ్ళు తెరచి వుంచే మహిళా ఆరోగ్య కేంద్రాలుగా మార్చారు.
- యువతులలో ప్రసవం చేయించుకునే మహిళలకు రవాణా ఖర్చుల కింద 300 రూపాయలు ఇచ్చే "సుఖీభవ" పథకానికి ఆదరణ పెరిగింది. 2002-03లో దీనికోసం పది కోట్లు కేటాయించింది. ఈ పథకం కింద లక్షలాది మంది మహిళలు ప్రయోజనం పొందారు.
- కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో "ప్రసూతి ప్రయోజన జాతీయ పథకం" విజయవంతంగా అమలు. గర్భవంతులైన మహిళలకు తమకు పుట్టబోయే పిల్లలకు పౌష్టికాహారం ఇప్పించడంలో చైతన్యం కలిగించడం ఈ పథకం లక్ష్యం. అర్హులైన గర్భవతులకు ఈ పథకం కింద రెండు విడతలుగా మొత్తం 500 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తారు.
- కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (తెల్లకార్డు కలవారు) వారికి 'ఆరోగ్య రక్ష' అనే ప్రత్యేకమైన బీమా పథకం అమలు. ఇప్పటివరకు 2,71,137 మందికి ప్రయోజనం.
- 'సుఖపరివారం' రెండవదశ అమలుకు సన్నాహాలు.
- తల్లీ పిల్లల మరణాలు నిరోధించే లక్ష్యంతో ఆరంభమైన 'జనని' కార్యక్రమం విజయవంతంగా అమలు.
- పట్టణ ప్రాంతాల మురికివాడల కార్యక్రమం కింద 192 ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు.
- అర్హులైన అందరు తల్లులు, పిల్లలకు వైద్య సేవలు క్రమం తప్పకుండా అందించవలసి ఉంటుంది. ఇందుకోసం.. వీరి పేర్లను కంప్యూటర్‌లోకి ఎక్కించే వినూత్న కార్యక్రమం నల్లగొండ జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రారంభం.
- పునరుత్పత్తి మరియు మహిళా శిశు ఆరోగ్యం కార్యక్రమం కింద 194 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మొదటి స్థాయి ఆసుపత్రులకు, ఇంకా 10,568 ఉపకేంద్రాలకు మందుల సరఫరా. 5.64 కోట్ల ఖర్చుతో ప్రసూతి వార్డు, కాన్పు గదుల నిర్మాణం.





- అభివృద్ధి సూచికల ప్రాతిపదికన మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలోని 7 మునిసిపాలిటీలలో పునరుత్పత్తి మరియు శిశు ఆరోగ్య కార్యక్రమాలు విస్తృత స్థాయిలో అమలు.

## టీకా కార్యక్రమం

- అందరికీ రోగ నిరోధక టీకాలిచ్చే కార్యక్రమం కింద 72 శాతం బాలలకు టీకాలు. దీనితో పోలియో, డిఫ్తీరియా, టెటానస్, క్షయ, ఆటలమ్మ ఇత్యాది వ్యాధుల అదుపు విజయవంతం.
- 2001లో బాలలందరికీ అన్ని వ్యాధులకు సంబంధించిన టీకాలు, రోగ నిరోధక వ్యాక్సిన్‌లు ఇవ్వడానికై బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్‌తో సంయుక్తంగా "రోగ నిరోధక ప్రాజెక్టు పటిష్ఠం" కార్యక్రమం అమలు. ఇందుకు బిల్ ఫౌండేషన్ 50 కోట్ల నిధిని సమకూర్చింది.
- 13 జిల్లాల్లో బిల్ ఫౌండేషన్ పథకం అమలు.
- 2003 చివరి నాటికి ఇతర జిల్లాలకు విస్తరణ.

## పల్స్‌పోలియో కార్యక్రమం

పోలియో నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన కార్యక్రమాలు విజయవంతమైనాయి. ఈ కార్యక్రమాల నిర్వహణ వల్ల...

- రాష్ట్రంలో పోలియో వ్యాధి నిర్మూలన సాధ్యమైంది.
- 2000 జనవరి నుంచి ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు.
- 2001-02లో 106 లక్షల మంది పిల్లలకు రెండు మోతాదులలో పల్స్‌పోలియో చుక్కలు వేయడం జరిగింది.

### జనాభా పెరుగుదల

| సంవత్సరం | అఖిల భారత స్థాయిలో | ఆంధ్రప్రదేశ్‌లో |
|---|---|---|
| 1961-71 | 24.8% | 20.8% |
| 1971-81 | 24.6% | 23.0% |
| 1981-91 | 23.9% | 24.3% |
| 1991-2001 | 21.4% | 13.9% |

ఇండియాలో రాష్ట్రాల వారీగా 1991-2001 దశాబ్దంలో

### జనాభా పెరుగుదల తీరు

| జనాభా పెరుగుదల శాతం | రాష్ట్రాల సంఖ్య |
|---|---|
| 50% పైగా | 3 |
| 40-50% | 2 |
| 30-40% | 2 |
| 20-30% | 14 |
| 15-20% | 10 |
| 15% కంటే తక్కువ (ఆంధ్రప్రదేశ్‌తో సహా) | 4 |

### 1991-2001 దశాబ్దంలో జిల్లాల వారీగా జనాభా పెరుగుదల తీరు

| | |
|---|---|
| 20 శాతానికి పైగా | 1 |
| 15-20% | 6 |
| 9.4-15% (కేరళ) | 11 |
| 9.4 కంటే తక్కువ (కేరళ) | 5 |

◆ జనాభా పెరుగుదల రేటును 2001లోని 1.38% శాతం నుంచి 2020 సంవత్సరంలో 0.7% శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది.

# విజ్ఞాన సమాజ నిర్మాణం వైపు అడుగులు

2005 నాటికి రాష్ట్ర అక్షరాస్యతను 95 శాతానికి చేర్చాలని విజన్ 2020 లక్ష్యంగా నిర్దేశించింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలలో అక్షరాస్యుల శాతం 61 మాత్రమే. నిర్దేశిత లక్ష్యాన్ని అందుకోవడానికి ప్రభుత్వం అనేకానేక చర్యలు చేపట్టింది. కొత్త కొత్త పథకాలకు శ్రీకారం చుట్టింది. విజన్ 2020లో పేర్కొన్న విధంగా ఆంధ్రప్రదేశ్‌ను అక్షరాస్య సమాజంగా మార్చడంతోనే ఆగిపోకుండా, 21వ శతాబ్దపు సవాళ్ళను దీటుగా ఎదుర్కొనే విజ్ఞానవంతమైన సమాజంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం అహరహం కృషి చేస్తున్నది. సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశలో ప్రభుత్వం విద్యను సార్వజనీనం చేసింది. అందరికీ విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి బహుముఖ వ్యూహరచన చేసింది. అందరికీ విద్య అన్నది స్థూల ప్రాతిపదికతో కూడుకున్న లక్ష్యం. ఇందులో సార్వత్రిక ప్రాథమిక విద్య ఒకటి. వయోజన విద్యా వ్యాప్తి మరొకటి.

## సార్వత్రిక ప్రాథమిక విద్య

★ ప్రాథమిక విద్యకు ఎనిమిదేళ్ళలో కేటాయింపులు రూ.10,603.52 కోట్లు.
★ అక్షరాస్యతా శాతం 17.02 శాతం పెరుగుదల.
★ పిల్లలను బడికి ఆకర్షించడం కోసం మధ్యాహ్న భోజన పథకం.
★ 23,001 కొత్త పాఠశాలల స్థాపన.
★ జిల్లా ప్రాథమిక విద్యా ప్రాజెక్ట్ (డిపిఇపి) 19 జిల్లాలలో అమలు.
★ ఏప్రిల్ 2003 నుంచి అన్ని జిల్లాల్లో 'సర్వశిక్షా అభియాన్' కార్యక్రమం అమలు.



ఈ లక్ష్యసాధనలో భాగంగానే ప్రభుత్వం, ఐదు నుంచి పదిహేను సంవత్సరాలలోపు వయస్సున్న పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించాలని, వారు పదవ తరగతి వరకు కొనసాగేటట్లు చూడాలని నిర్ణయించింది. అంతేకాకుండా రాష్ట్రంలో అందరికీ మంచి నాణ్యతగల, ప్రమాణాలు కలిగిన విద్య అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రాథమిక విద్యావ్యాప్తిలో సామాజిక భాగస్వామ్యం, తల్లిదండ్రులకు తగిన ప్రోత్సాహం, ప్రేరణ అందించడం, పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన, సుశిక్షితులైన ఉపాధ్యాయులను నియమించడం వంటి చర్యల ద్వారా ప్రాథమిక విద్యా వ్యాప్తిని సాధించాలని నిర్ణయించింది.





ఒకవైపు సార్వత్రిక విద్యావ్యాప్తికి పాటు పడుతూనే బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం పాటుపడుతున్నది. బాల కార్మికుల కోసం ప్రత్యేక పాఠశాలలు నడుస్తున్నాయి. అనియత విద్యా కేంద్రాలు ప్రాథమిక విద్యా వ్యాప్తిలో సహకరిస్తున్నాయి. 'సర్వశిక్షా అభియాన్', 'అక్షర సంక్రాంతి', 'చదువుకుందాం', 'మళ్ళీబడికి', 'చదువుల పండగ' లాంటి పథకాలు, కార్యక్రమాల ద్వారా విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నది.

### ప్రాథమిక విద్యా వ్యాప్తిలో సాధించిన ఫలితాలు :-

◆ పాఠశాల విద్యపై 1990-95 సంవత్సరాల్లో రూ.4871.56 కోట్లు ఖర్చుచేయగా, ఈ ఏడేళ్ళ కాలంలో రూ.10,603.52 కోట్లు వెచ్చించడం జరిగింది.
◆ 1994 నుంచి 2003 వరకు 1,50,266 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ.
◆ 2001-02లో 46,782 విద్యా వాలంటీర్ల నియామకాలు. 2002-03లో 51,244 విద్యా వాలంటీర్ల నియామకాలు.
◆ ప్రతి గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పాటు.
◆ ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణతా శాతం : 2000 - 55.11%, 2001 - 66.5%, 2002 - 68.71%, 2003 - 75%.
◆ ప్రతి మూడు కిలోమీటర్ల పరిధిలో మాధ్యమిక పాఠశాల, ప్రతి ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్నత పాఠశాల స్థాపన.
◆ 1995-96 నుంచి ఇప్పటివరకు కొత్తగా 23,001 పాఠశాలల ఏర్పాటు.
◆ 29851 పాఠశాల భవనాల నిర్మాణం పూర్తి అయింది. 9608 పాఠశాల భవనాల నిర్మాణం జరుగుతూ ఉంది.
◆ 1994-2003 విద్యార్థుల సంఖ్య 1,09,96,664 నుంచి 1,35,93,003కు హెచ్చింపు.
◆ 2001-02లోనే కొత్తగా 7,351 ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు.
◆ 4,352 ప్రాథమిక పాఠశాలల స్థాయి హెచ్చింపు.
◆ ప్రతి అప్పర్ ప్రైమరీ పాఠశాలకు 2001-02లో నాలుగేసి ఉపాధ్యాయ పోస్టులు మంజూరు.
◆ అక్షరాస్యత తక్కువగా ఉన్న ప్రాంతాలు గుర్తించి, ఆయా చోట్ల కొత్తగా 40 రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు. దీనితో మొత్తం రెసిడెన్షియల్ పాఠశాలల సంఖ్య - 313కు చేరిక.
◆ 1985-1995లో స్థాయి పెంచిన సెకండరీ పాఠశాలలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్. 6500 పోస్టులు మంజూరు.
◆ ఈ చర్యల ఫలితంగా దశాబ్ద కాలంలో అక్షరాస్యత 17 శాతం పెరిగింది. ఇంతకుముందు ఏ దశాబ్దంలోనూ ఇంతటి పెరుగుదల నమోదు కాలేదు.
◆ విద్యా ప్రగతిలో ప్రజా భాగస్వామ్యం కల్పించడంలో భాగంగా 91,858 విద్యా కమిటీలు ఏర్పాటు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఈ కమిటీలు పాటుపడుచున్నాయి.
◆ 157 లక్షల బాలల్లో ఇంకా పాఠశాలల్లో చేరవలసి ఉన్న 6.42 లక్షల మంది బాలలను సైతం ఆకర్షిస్తూ నిర్వహించిన 'చదువుల పండుగ' విజయవంతం. బాల కార్మికులను గుర్తించి, వారిని బడిలో చేర్చడానికి చర్యలు చేపట్టింది. బాలలను పనిలో పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు.
◆ ఉర్దూ పాఠశాలలకు ప్రత్యేక పథకం కింద రూ.20 కోట్లు.
◆ కొత్తగా 1047 ఉర్దూ మాధ్యమికంగా బోధించే ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు.
◆ ప్రపంచ బ్యాంకు సహాయంతో జిల్లా ప్రాథమిక విద్యా ప్రాజెక్టు (డి.పి.ఇ.పి) 14 జిల్లాలకు విస్తరణ.
◆ ఏప్రిల్ 2003 నుండి అన్ని జిల్లాల్లో 'సర్వశిక్షా అభియాన్' కార్యక్రమం అమలు.
◆ పదవ తరగతి పరీక్షా ఫలితాలు పదవ తరగతి పరీక్షా ఫలితాలు గత 5 సంవత్సరాల్లో గణనీయమైన పెరుగుదల.

## విజయవంతంగా మధ్యాహ్న భోజన పథకం

రాష్ట్ర ప్రభుత్వం బడి పిల్లలకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఈ ఏడాది జనవరి 2వ తేదీ నుంచి అమల్లోకి తీసుకువచ్చింది. ఈ పథకం కింద 74.59 లక్షల మంది స్కూలు పిల్లలకు మధ్యాహ్న భోజనం లభిస్తోంది. వీరిలో 69,44,724 మంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, 5,14,371 మంది ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ఉంటాయి.

- మధ్యాహ్న భోజన పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 2002-03 సంవత్సరానికి రూ.69.93 కోట్లు మంజూరు చేసింది.
- 2003-2004 సంవత్సరానికి 250.00 కోట్లు మంజూరు చేయగా, ఇప్పటికీ ఇందులో రూ.187.50 కోట్లు విడుదల చేశారు.
- పాఠశాల విద్యార్థులకు ఈ మేరకు భోజనం పెట్టాలన్న విషయంపై జిల్లా కలెక్టర్లకు కొన్ని స్పష్టమైన ఆదేశాలను జారీచేశారు.
- ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి 120 గ్రాముల బియ్యం, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థికి ఒక్కొక్కరికి 125 గ్రాముల బియ్యం సరఫరా చేయాలని ప్రభుత్వ ఉత్తర్వులో ఆదేశించారు.
- మధ్యాహ్న భోజన పథకం అమలు చేసిన తర్వాత విద్యార్థుల హాజరు పెరిగినట్లు తెలుస్తున్నది.
- కోడిగుడ్లు, అరటిపండు వారానికి ఒక రోజు అందిస్తున్నారు.
- ఈ పథకాన్నీ విజయవంతంగా నిర్వహిస్తున్న ఫీల్డు ఆఫీసర్లు, టీచర్ల అభిప్రాయం ప్రకారం క్రమక్రమంగా మధ్యాహ్న భోజనం స్వీకరించే విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది.
- మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన మొదట్లో జరిగిన వాంతులు, కడుపు నొప్పి వంటి అపశ్రుతులు క్రమంగా తగ్గుముఖం పట్టి ప్రస్తుతం అలాంటి కేసులు ఒక్కటి కూడా నమోదు కావడం లేదు.

### సెలవుల్లో కూడా...

- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఈ వేసవి సెలవుల్లో (మే 5 నుంచి జూన్ 11 వరకు) 38 రోజుల పాటు కూడా కొనసాగించింది.
- వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన బియ్యం క్రమం తప్పకుండా సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

### విద్యలో నాణ్యత

| సంవత్సరం | 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల సంఖ్య | తక్కువగా ఫలితాలు సాధించిన పాఠశాలల సంఖ్య |
|---|---|---|
| 1999 | 170 | 102 |
| 2000 | 170 | 68 |
| 2001 | 303 | 27 |
| 2002 | 514 | 17 |
| 2003 | 904 | 17 |

- నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల సంఖ్య పెరుగుతుండగా, తక్కువగా ఫలితాలు సాధించిన పాఠశాలల సంఖ్య తగ్గుతుండడం గమనార్హం.





## వయోజన విద్య

- 2001 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యతా శాతం - 61.11. ఇందులో 70.85 శాతం పురుషులు మరియు 51.17 శాతం స్త్రీలు.
- 1991-2001 దశాబ్దంలో రాష్ట్రంలో 17.02 శాతం అక్షరాస్యత పురోగతి నమోదయినది. ఈ పురోగతి ఈ శతాబ్దంలో (1901 తరువాత) అత్యధిక అక్షరాస్యతా ప్రగతి.
- విజన్ 2020 పత్రంలో సూచించిన విధంగా రాష్ట్రంలో 95 శాతం అక్షరాస్యత సాధించటానికి 2000 అక్టోబరు, 2 నుండి 15-35 సంవత్సరాల వయస్సు మధ్య నిరక్షరాస్యుల కొరకు అక్షర సంక్రాంతి కార్యక్రమం ప్రారంభించబడినది. ఇప్పటివరకు ఈ కార్యక్రమము ద్వారా సాధించిన ప్రగతి.

**అక్షరాస్యులు అయినవారు (లక్షలలో)**

| దశ | అమలు తేదీలు | మొత్తం | పురుషులు | స్త్రీలు |
|---|---|---|---|---|
| మొదటి దశ | 2.10.2000 నుండి 30.04.2001 వరకు | 28.36 | 4.34 | 24.02 |
| రెండవ దశ | 2.10.2001 నుండి 30.04.2002 వరకు | 22.75 | 6.57 | 16.17 |
| మూడవ దశ | 2.10.2002 నుండి 30.04.2003 వరకు | 18.70 | 7.48 | 11.22 |
| **మొత్తం** | | **69.81** | **18.39** | **51.42** |

- అక్షర సంక్రాంతి మూడు దశలలో మొత్తం 69.81 లక్షల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయుట జరిగింది. వీరిని పరిగణనలోనికి తీసుకుంటే ప్రస్తుతం రాష్ట్ర అక్షరాస్యతా స్థాయి 71.68 శాతం. అక్షర సంక్రాంతి మూలంగా 10.57 శాతం అక్షరాస్యతా పెరుగుదల సాధించడం జరిగింది.
- రాష్ట్రంలో మిగిలిన 52.87 లక్షల మంది 15-35 వయస్సులోని నిరక్షరాస్యులను 2005 నాటికి అక్షరాస్యులుగా చేయుటకు కార్యక్రమం రూపొందించబడినది.
- అక్షరాస్యతా అభివృద్ధిలో చేసిన కృషికి మన రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లాకు జాతీయ స్థాయిలో అవార్డు లభించింది.
- ఇప్పటివరకు 1995-96 నుండి 76 కోట్లు వీరిపై వ్యయం అయినది.

### అక్షరాస్యత

- **అక్షరాస్యత శాతం పెరుగుదల ... 1991-2001**

| | | | | | |
|---|---|---|---|---|---|
| అఖిల భారత స్థాయిలో | ... | 12.99% | | | |
| **దక్షిణాది రాష్ట్రాలు :** | | | | | |
| ఆంధ్రప్రదేశ్ | ... | 17.02% | కర్ణాటక | ... | 11.00% |
| తమిళనాడు | ... | 10.81% | కేరళ | ... | 1.11% |

- ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత శాతం పెరుగుదల దక్షిణాది రాష్ట్రాలన్నిటిలో కంటే అత్యధికం. అఖిల భారత స్థాయి పెరుగుదల కంటే కూడా గణనీయంగా ఎక్కువ.

# ఇంటర్ మీడియట్ విద్య

- కొనసాగుతున్న ఎ.పి. స్వాన్ అనుసంధానం
- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అదనపు సెక్షన్ల ఏర్పాటుకు అనుమతి.
- ఏడేళ్ళలో అనుమతించిన ప్రైవేటు జూనియర్ కాలేజీల సంఖ్య - 906; ప్రభుత్వ జూనియర్ కాలేజీల సంఖ్య 362.
- ప్రస్తుతం ఉన్న 2,813 జూనియర్ కాలేజీలకు తోడు 2002-2003 విద్యా సంవత్సరంలో 265 కొత్త జూనియర్ కాలేజీలు మంజూరు. వీటిలో 45 జూనియర్ కాలేజీలు గిరిజన/మారుమూల ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ఇంటెన్సివ్ కళాశాలలు కాగా 20 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు.
- సమాచారాన్ని ప్రధాన కార్యాలయం నుంచి ప్రాంతీయ కార్యాలయానికి, మళ్ళీ అక్కడి నుంచి ప్రధాన కార్యాలయానికి శీఘ్రగతిని పంపించడానికి వీలుగా ఎ.పి. పోర్టల్ సర్వీసులు వినియోగించడం కోసం 'ఎపిస్వాన్'ను అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతున్నది.
- అవసరమైన చోట ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో అదనపు సెక్షన్ల ఏర్పాటుకు అనుమతి.
- అడ్వాన్స్‌డ్ ఎస్ఎస్‌సి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతి సెక్షన్‌లో సీట్ల సంఖ్య 150కి హెచ్చింపు.
- మంజూరు చేసిన సీట్ల సంఖ్యను గరిష్టంగా 150 వరకు పెంచుకునే అధికారం ప్రిన్సిపాళ్ళకు అప్పగింత.
- ఏ సెక్షన్‌లోనైనా విద్యార్థుల సంఖ్య 150కి మించితే, వారిని రెండు బ్యాచ్‌లుగా విభజించాలని ప్రిన్సిపాళ్ళకు ఆదేశం.
- ఎంసెట్ కోచింగ్‌ను జూనియర్ కాలేజీల టైమ్ టేబుల్‌లో అంతర్భాగంగా చేశారు.
- కార్పస్ ఫండ్ పథకం, ప్రైవేటు జూనియర్ కళాశాలల అఫిలియేషన్ ప్రక్రియ హేతుబద్ధం.
- గత ఏడేళ్ళలో అనుమతించిన ప్రైవేటు జూనియర్ కాలేజీల సంఖ్య - 906.
- గత ఏడేళ్ళలో ప్రారంభించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల సంఖ్య : 362 (రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలతో సహా)
- 2001-2002 మరియు 2002-03లో ప్రారంభించిన ఇన్సెంటివ్ జూనియర్ కళాశాల సంఖ్య : 131.
- పారదర్శకత సాధించడంలో భాగంగా విద్యార్థుల జవాబు పత్రాల జిరాక్స్ కాపీలు అందించే కార్యక్రమం ఆరంభం.
- విద్యావిషయక అంశాల పర్యవేక్షణకు కలెక్టర్ అధ్యక్షుడిగా జిల్లా స్థాయి కమిటీల నిర్వహణ.
- 2003, మార్చి ఇంటర్ పబ్లిక్ పరీక్షల నుంచి విద్యార్థి ఫోటోతో పాస్ సర్టిఫికెట్ జారీ.

# ఉన్నత విద్య

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగం అనేక మార్పులను సంతరించుకుంది. విద్యావకాశాలు విస్తరించాయి. కళాశాల విద్యలో ఉపాధికి అనువైన కోర్సులు ప్రవేశపెట్టింది. పాత కోర్సులను ఈనాటి అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దింది.

ఉన్నత విద్యారంగంలో ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకున్న మార్పులకు అనుగుణంగా రాష్ట్ర ఉన్నత విద్యారంగం ప్రతిస్పందిస్తున్నది. ఉన్నత విద్యారంగంలో ప్రైవేటు భాగస్వామ్యం పెరిగింది.

**ఉన్నత విద్యలో ప్రభుత్వం సాధించిన ఫలితాలు**

- రాష్ట్రంలో మొత్తం 830 ప్రైవేటు కళాశాలలుండగా, వాటిలో 464 ప్రైవేటు కళాశాలలు ప్రస్తుత ముఖ్యమంత్రి మంజూరు





చేశారు.

- గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో ఆరు ప్రభుత్వ కళాశాలల మంజూరు.
- ప్రభుత్వ కళాశాలల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను స్వయం పోషక పద్ధతిలో పునర్ రూపకల్పన.
- ప్రభుత్వ కళాశాలల్లో కంప్యూటర్ అప్లికేషన్స్, బయోటెక్నాలజీ, మైక్రో బయాలజీ వంటి అత్యాధునిక, ఉపాధికల్పన కోర్సుల ప్రవేశం.
- ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలల్లోని నాలుగువేల మంది లెక్చరర్లకు శిక్షణ.
- 27 ప్రభుత్వ కళాశాలల్లో 40 పి.జి. స్థాయి కోర్సులు మంజూరు.
- ఇవిగాక, 2003-2004 విద్యా సంవత్సరంలో 17 ప్రభుత్వ కళాశాలలో 25 పి.జి. స్థాయి కోర్సుల ప్రతిపాదన.
- రాజమండ్రి, కాకినాడ కళాశాలలకు స్వయం ప్రతిపత్తి.
- నాణ్యత గల విద్యను రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు "మన టీవీ" ద్వారా ప్రసారం చేయడానికి 220 వీడియో క్యాసెట్లు రూపకల్పన.
- రాష్ట్రంలో 1224 డిగ్రీ కళాశాలల్లో ప్రతి సంవత్సరం 1,53,535 విద్యార్థుల చేరిక.
- ఇందులో 179 ప్రభుత్వ కళాశాలలు, 215 ప్రైవేట్ ఎయిడెడ్ కళాశాలలు, 830 అన్ ఎయిడెడ్ కళాశాలలు.
- ఈ కళాశాలల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు.
- రాష్ట్రంలో మొత్తం 14 విశ్వ విద్యాలయాలున్నాయి.
- డీమ్డ్ యూనివర్సిటీలు "ఏడు" ఉన్నాయి.
- రెండు సెంట్రల్ యూనివర్సిటీలున్నాయి.

# సాంకేతిక విద్య



- ఇంజనీరింగ్ సీట్ల సంఖ్య 62,750కి చేరిక.
- సాంకేతిక విద్యపై వెచ్చించిన మొత్తం (1995-2000) రూ.717.84 కోట్లు.
- అంతర్జాతీయ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విద్యాసంస్థ (ఐఐఐటి) ఏర్పాటు.
- ఎంసెట్ ఆన్‌లైన్ కౌన్సిలింగ్.
- 1995లో రాష్ట్రంలో 1:2గా ఉన్న ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ సీట్ల నిష్పత్తి ప్రస్తుతం 3:1కు చేరుకున్నది. ప్రభుత్వం సాంకేతిక వృత్తి విద్యను రెవెన్యూ డివిజన్ స్థాయి తీసుకెళ్ళింది.

**ఈ రంగంలో ప్రభుత్వం సాధించిన విజయాలు:**

- 1996-97లో 37 ఇంజనీరింగ్ కళాశాలలుండగా, వీటి సంఖ్య 217కు చేరుకున్నది.
- 1996-97లో 10,455 ఉన్న ఇంజనీరింగ్ సీట్లు ప్రస్తుతం 62,750కి చేరుకున్నాయి.
- సాంకేతిక విద్యపై 1990-95లో రూ.314.46 కోట్లు వెచ్చించగా, 1995 నుంచి 2000 నాటికి చంద్రబాబు ప్రభుత్వం రూ.717.84 కోట్లు వెచ్చించింది.
- ప్రభుత్వ కృషి ఫలితంగా దేశంలోనే మొట్టమొదటిసారి సమాచార సాంకేతిక విషయాల అంతర్జాతీయ విద్యా సంస్థ ఐఐఐటి (ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)ని ఏర్పాటు చేయడం జరిగింది.

- దేశంలోనే మొట్టమొదటిసారిగా ఎంసెట్ ఆన్‌లైన్ కౌన్సిలింగ్‌ను 2001-02లో వికేంద్రీకరించడం జరిగింది. హైదరాబాద్, గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, వరంగల్‌లో ఆన్‌లైన్ కౌన్సిలింగ్ జరుగుతుంది.
- పాలిటెక్నిక్ కోర్సుల్లో సీట్ల సంఖ్య 19,405కు హెచ్చింపు.
- ఎం.ఎస్.ఐ.టి. కార్యక్రమం ఒక వినూత్నమైన అంశం. ఇందులోని "నెట్‌వర్కింగ్" సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉన్నత విద్య కోసం వినియోగించుకోగలుగుతున్నాం.
- "ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్" (సమాచార వ్యవస్థలు) అన్న అంశంపై ఆరంభించిన మాస్టర్స్ స్థాయి (ఎం.ఎస్.ఐ.టి.) బోధనా కార్యక్రమం కొత్త పోకడలను పరిచయం చేసింది.

## వైద్య విద్య

- 1996-97లో 1180 సీట్లు మాత్రమే వైద్య విద్యలో అందుబాటులో ఉండేవి. ఇప్పుడు వీటి సంఖ్య 2650కు చేరుకున్నది.
- వైద్య కోర్సులు అందించే కళాశాల సంఖ్య 21కు చేరుకున్నది.
- 1999లో అనంతపురంలో కొత్తగా ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు.
- ఎన్.టి.ఆర్. యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహిస్తున్న సిద్ధార్థ మెడికల్ కాలేజీ, యూనివర్సిటీ డెంటల్ కాలేజీలను 2001లో ప్రభుత్వం చేపట్టింది. ప్రస్తుతం ఇవి వైద్య విద్య డైరెక్టరేట్ ఆధీనంలో నడుస్తున్నాయి.
- 1996-97 లో 696 పిజి సీట్లు ఉండేవి ప్రస్తుతం ఈసంఖ్య 1170కి చేరింది.
- 2002 సంవత్సరంలో రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్ల సంఖ్య హెచ్చింపు. ఇందులో 19 సూపర్ స్పెషాలిటీ కోర్సులు.
- విజన్ 2020 స్ఫూర్తితో వైద్య విద్యలో ప్రైవేటు భాగస్వామ్యం పెరుగుతున్నది. ప్రస్తుతం 11 వైద్య కళాశాలలు, 11 డెంటల్ కళాశాలలు ప్రైవేటు రంగంలో పనిచేస్తున్నాయి.
- భారత వైద్య మండలి నియమావళికి అనుగుణంగా రూ.21 కోట్లతో టీచింగ్ ఆస్పత్రులలో ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి.
- రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా వనరుల సమీకరణకై 2001 నుంచి టీచింగ్ ఆస్పత్రులలో యూజర్ ఛార్జీల వసూలు.

## క్రీడల్లో అగ్రస్థానం



ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో 'క్రీడల' పాత్ర అత్యంత ప్రాముఖ్యాన్ని, ప్రాధాన్యాన్ని సంతరించుకున్న విషయాన్ని గ్రహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడలకు తగు ప్రోత్సాహాన్ని, ఉత్సాహాన్ని కల్పిస్తున్నది. ఏడాదికేడాది నిధులను, అదే సమయంలో విధులను పెంచుకుంటూ దేశంలోనే క్రీడల్లో రాష్ట్రాన్ని మునుముందుకు నడిపిస్తోంది. రాష్ట్రంలో దేశీయ క్రీడలను, యుద్ధ క్రీడలను అభివృద్ధి పరచి, మరింత పెంపొందించే దిశలో భాగంగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) మూడంచెల కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో తగిన కార్యక్రమాలను రూపొందించి, అమలు చేస్తున్నారు. గత 1964వ సంవత్సరంలో నలుగురు కోచ్‌లతో ప్రారంభించిన ప్రాంతీయ శిక్షణా





కేంద్రాలు ఇప్పుడు గణనీయమైన పురోగతి సాధించి 148 కోచ్‌ల స్థాయికి చేరుకున్నాయి. అంతేకాకుండా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నేతృత్వంలో మరో 58 మంది కోచ్‌లు రాష్ట్రంలో పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్రంలో పెరుగుతున్న క్రీడల అవసరాలను, క్రీడల ప్రగతికి అవసరమైన నిధుల అవసరాలను ఎప్పటికప్పుడు గ్రహిస్తూ నిధుల కేటాయింపులను ఏడాదికేడాది పెంచుతూనే వుంది. ప్రస్తుతం 'శాప్'కు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక కింద రూ.48 కోట్లు, ప్రణాళికేతర పద్దు కింద రూ.7.62 కోట్లు కేటాయించడం ఈ సందర్భంగా గమనార్హం.

భారత ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాలకు అనుగుణంగా 'శాప్' కూడా గ్రామీణ, మహిళా శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేస్తూ, ఇంకా పలు కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తున్నది. 'శాప్' ఆధ్వర్యంలో మెరికల్లా తయారైన రాష్ట్రానికి చెందిన పలువురు క్రీడాకారులు పలు జాతీయ క్రీడా పోటీల్లో ముందంజవేస్తూ జాతీయ క్రీడా చిత్రపటంలో ప్రముఖ స్థానం వహిస్తూ, రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తున్నారు.

### ఇవీ 'శాప్' ప్రధాన ఆశయాలు

- మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రాథమిక సదుపాయాలను మరింత పెంపొందించడం.
- వివిధ రకాలైన పోటీలను నిర్వహించడం.
- స్పోర్ట్స్ అకాడమీలను ఏర్పాటు చేయడం.
- క్రీడా పరికరాలను అందజేయడం
- క్రీడా శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయడం
- విజేతలకు నగదు బహుమతులు అందజేసి ప్రోత్సహించడం
- క్రీడా సంస్థలకు, సంఘాలకు తగు ఆర్థిక సహాయం అందజేయడం.
- శిక్షణా కేంద్రాల వద్ద క్రీడా స్థలాలను, సదుపాయాలను మెరుగుపరచడం.

### ఆంధ్రప్రదేశ్ క్రీడా విధానం

- రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి పరచి, జగజ్జేతలైన క్రీడాకారులను తీర్చిదిద్దడానికి దేశంలోనే ఒక విశిష్టమైన క్రీడా విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది.
- సామాజిక పునర్ నిర్మాణంలో క్రీడలను ఒక సాధనంగా ఉపయోగించుకోవడానికి, క్రీడల్లో సామర్థ్యానికి పెద్ద పీట వేయడానికి ఈ 'క్రీడా విధానం' ఎంతగానో దోహదపడుతుంది.

### వ్యూహాలు :

- క్రీడల్లో సార్వత్రిక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి విద్యతో క్రీడలను అనుసంధానం చేయడం.
- గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాలు, యువజన సంఘాలు, మహిళ, క్రీడా సంస్థల్లో క్రమం తప్పకుండా ఆటల పోటీలు నిర్వహించడం.
- గ్రామీణ, గిరిజన, పట్టణ ప్రాంతాల్లోని యువకులందరికీ తగిన ప్రాథమిక సదుపాయాలను అందజేసి, వారిని ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడం.
- గుర్తింపు పొందిన జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో బంగారు పతకాలను గెల్చుకున్న విజేతలకు నగదు బహుమానం అందజేసి ప్రోత్సహించడం.

- స్పోర్ట్స్ స్కూల్స్, అకాడెమీలలోని సమర్థులైన యువకులను గుర్తించి, వారికి ప్రత్యేక శిక్షణ అందజేయడం.
- హైదరాబాద్, సికింద్రాబాద్, జిల్లా కేంద్రాలలో శాస్త్రీయ పద్ధతుల్లో వివిధ క్రీడల్లో శిక్షణ నివ్వడం.

### జాతీయ క్రీడలు - 2002

గత 2002 డిసెంబర్ 13 నుంచి 22 వరకు హైదరాబాద్ - విశాఖ పట్టణాల్లో రాష్ట్ర ప్రభుత్వం 32వ జాతీయ క్రీడలను అత్యంత దిగ్విజయంగా నిర్వహించింది. ముప్పై రకాలైన క్రీడా పోటీలు జరుగగా, సుమారు 8000 మంది క్రీడాకారులు, అధికారులు ఈ మెగా ఈవెంట్‌లో పాలుపంచుకున్నారు.

- అంతర్జాతీయ స్థాయిలో క్రీడా సదుపాయాలు కల్పించి అత్యంత ప్రతిష్ఠాకరమైన రీతిలో ప్రభుత్వం ఈ క్రీడా యజ్ఞాన్ని నిర్వహించింది. ఇందుకోసం రాజధాని నగరంలో ఏడు కొత్త అంతర్జాతీయ స్థాయి స్టేడియాలను నిర్మించారు. వీటిని నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం సుమారు 90.87 లక్షలు వ్యయం చేసింది.
- రాష్ట్ర క్రీడా విధానం ఫలితంగా మన క్రీడాకారులు 32వ జాతీయ క్రీడల్లో అప్రతిహత పతకాల వేట కొనసాగించారు.
- వివిధ క్రీడల్లో మొత్తం 234 పతకాలు కైవసం చేసుకొని ముందంజతో నిల్చున్నారు.
- 'శాప్'కు అనుబంధంగా పనిచేస్తున్న వివిధ క్రీడా సంస్థలకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందజేస్తున్నది.
- అంతేకాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో విజేతలకు పురస్కారాలు, నగదు బహుమతులు అందజేస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ఐ.టి. విప్లవం

- ★ 323 శాతం పెరిగిన ఐటి ఆధారిత సేవల ఆదాయం.
- ★ ఎ.పి. స్వాన్ నెట్‌వర్క్‌తో కాన్ఫరెన్స్‌లు
- ★ ఇ-సేవా కేంద్రాల ద్వారా 46 రకాల సేవలు ఒకేచోట అందుబాటు.
- ★ 3,668 కోట్లకు చేరిన సాఫ్ట్‌వేర్ ఎగుమతులు
- ★ 'కార్డ్' 'ఫాస్ట్'తో మెరుగైన సేవలు
- ★ కంప్యూటర్ సొసైటి ఆఫ్ ఇండియా వారిచే ఉత్తమ ఇ-పాలిత రాష్ట్ర అవార్డు.

సామాజిక చరిత్రలో సమాచార సాంకేతిక పరిజ్ఞాన ఆవిర్భావం మూడవ విప్లవంగా అభివర్ణిస్తుంటారు. ఈ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో (ఐ.టి) ఆంధ్రప్రదేశ్ అనతి కాలంలోనే అసమాన్య ప్రగతి సాధించింది. ఐ.టి. రంగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అత్యంత ప్రగతిశీలక రాష్ట్రంగా పేరొందింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ ఐటి రంగంలో అద్వితీయ ప్రగతి వేర్వేరు అంశాలలో సాధించి హైటెక్ 'సాఫ్ట్‌వేర్' సిటీగా ప్రపంచ ప్రఖ్యాతి పొందింది. హైదరాబాద్ నుండి సాఫ్ట్‌వేర్ సేవలను అందుకుంటున్న సంస్థల సంఖ్య విరివిగా పెరగడానికి ప్రభుత్వ కృషి, దీక్షలతో పాటు మన నిపుణుల కార్యదీక్షత కారణం. అతి తక్కువ వ్యవధిలో ఆవిర్భవించిన హైటెక్‌సిటీ ఇప్పుడు పలు దశలలో ప్రవర్ధమానమౌతూ ఆదర్శవంతంగా రూపొందింది.

### ఈ రంగంలో రాష్ట్రం సాధించిన అభివృద్ధి

- ఈ సంవత్సరం (2002-03)లో రూ.3,668 కోట్ల సాఫ్ట్‌వేర్ ఎగుమతులు చేసింది.
- గడచిన నాలుగేళ్ళలో సాఫ్ట్‌వేర్ ఎగుమతులు రెట్టింపు అయినవి.
- అందివచ్చిన అవకాశాలను చేజిక్కించుకుని సన్నద్ధమౌతం ద్వారా ఐ.టి. ఆధారిత సేవల విభాగంలో రాష్ట్రం గణనీయమైన ప్రగతిని సాధించింది.
- 2000-01లో ఐటి ఆధారిత సేవల ద్వారా లభించిన ఆదాయం రూ.163 కోట్లు కాగా, 2002-03 నాటికి ఇది 1411 కోట్లకు చేరుకున్నది.
- ఎలక్ట్రానిక్ పరిపాలనలో భాగంగా ఐ.టి. బాటన రాష్ట్రంలో అన్ని జిల్లాలను వీడియో, ఆడియో కాన్ఫరెన్స్‌ల నిర్వహణ మరియు ఇతర సౌకర్యాల సౌలభ్యం కోసం అనుసంధానం చేసింది.





- ఎపినెట్‌లో రాష్ట్రంలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తోంది.
- ఇ-గవర్నెన్స్ ప్రక్రియ ఆదర్శప్రాయమైన కార్డ్ (కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్) రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల స్థాయిలో విజయవంతంగా అమలు జరుగుతున్నది.
- సచివాలయంలోని సుమారు 2500 కంప్యూటర్లను (సెక్రటేరియట్ నెట్‌వర్క్ ద్వారా) అనుసంధానించి స్మార్ట్‌గవ్ ప్రాజెక్టు ద్వారా సచివాలయ సిబ్బంది, అధికారుల సామర్థ్యాన్ని, సమాచార సౌలభ్యాన్ని పెంపొందించి, పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచటానికి ఒక బృహత్తర ప్రణాళిక అమలు జరుగుతోంది.
- వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్‌ల వంటి సేవల మధ్య దళారీల ప్రమేయం లేని విధంగా రవాణా శాఖ ఆన్‌లైన్ 'ఫాస్ట్' (Fully Automated Services of the Transport Department) ప్రాజెక్ట్ పరిధిలో వేగంగా నిర్వహిస్తూ సేవలు అందిస్తున్నది.

### ఇ-సేవా కేంద్రాలు

- ఐ.టి. వినియోగ క్రమంలో ఇ-సేవా కేంద్రాల ఏర్పాటు ఒక ప్రధాన పరిణామం.
- దేశంలో మొట్టమొదటిసారిగా పౌరులకు ప్రభుత్వపరమైన సేవలు ఇ-సేవా కేంద్రాల ద్వారా అందుతున్నాయి.
- హైదరాబాద్ నగరంలో ఇప్పటికే ఏర్పాటుచేసిన 32 ఇ-సేవా కేంద్రాల ద్వారా 46 రకాల సేవలు పౌరులకు అందుబాటులోకి వచ్చాయి.
- రాష్ట్రంలోని మొత్తం 117 మునిసిపల్ పట్టణాలకు ఇ-సేవల విస్తరణ - 2003-04 భవిష్యత్ ప్రణాళిక. (రాష్ట్రమంతటా229 కేంద్రాలు)
- రిజర్వేషన్లు, టెలిఫోను, విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ఇన్‌కంటాక్స్ చెల్లింపులు తదితర ఎన్నో సేవలు ఇ-సేవా కేంద్రాల ద్వారా అందుతున్నాయి.
- హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి) ఏర్పడింది.
- సృజనాత్మకతకు కొత్త దనానికి ఐఐఐటి మరో ఉదాహరణ. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఐబిఎం, ఒరాకిల్, మోటారోలా, కీన్, సత్యం వంటి ఐటి కంపెనీలు అనన్య సామాన్యంగా ఐఐఐటి ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి.
- ఐటిఇఎస్ రంగానికి అవసరమైన సుశిక్షితులను తయారు చేయడానికై Institute for IT Enabled Services Training ఏర్పాటుకు సన్నాహాలు.
- ఇ-ప్రొక్యూర్‌మెంటు లాంఛనంగా 2003 జనవరి 29న ప్రారంభించారు. ఇది అవినీతిని, ఆలస్యాన్ని తగ్గించి పారదర్శకతను పెంచుతుంది.
- ఇ-పాలన ప్రాజెక్ట్‌లలో భాగంగా ఇ-కాప్స్ (పోలీసు శాఖ), మానవ వనరుల నిర్వహణ వ్యవస్థ, సమీకృత ఆర్థిక సమాచార వ్యవస్థ, సామాజిక ప్రయోజనాల నిర్వహణ వ్యవస్థ, పనితీరు పర్యవేక్షణ వ్యవస్థ వంటి ప్రాజెక్ట్‌లు అమలవుతున్నాయి.

### ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధి

- వ్యవస్థలో పెరుగుదల :

| | | |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ (సిఎజిఆర్) | - | 81% |
| అఖిల భారత స్థాయిలో | - | 40.1% |

- ఉపాధి కల్పనలో పెరుగుదల : 71,445 మంది సాఫ్ట్‌వేర్ నిపుణులు (31.03.2003 నాటికి)

◆ పనిచేస్తున్న ఎస్.టి.పి.ఐ.యూనిట్లు

| | | |
|---|---|---|
| 1995-1996 | - | 31 |
| 2001-2002 | - | 755 |
| 2002-2003 | - | 1401 |

◆ సాఫ్ట్‌వేర్ ఎగుమతులు

| | | |
|---|---|---|
| 1995-1997 | - | రూ.60 కోట్లు |
| 2001-2002 | - | రూ.2907 కోట్లు |
| 2002-2003 | - | రూ.3751 కోట్లు |

◆ ఐ.టి. ఆధారిత సర్వీసుల ఎగుమతులు

| | | |
|---|---|---|
| 2000-2001 | - | రూ.163 కోట్లు |
| 2001-2002 | - | రూ.690 కోట్లు |
| 2002-2003 | - | రూ.1411 కోట్లు |

◆ ఏ దేశాలకు ఎంత శాతం ఎగుమతులు

| | | 2001-2002 | 2002-2003 |
|---|---|---|---|
| అమెరికా, కెనడా | - | 62% | 59% |
| యూరప్ దేశాలు | - | 23% | 23.74% |
| ఇతర దేశాలు | - | 15% | |
| మిడిల్ ఈస్ట్ | - | | 15.2% |
| పశ్చిమ ఆస్ట్రేలియా | - | | 1.73% |

◆ హార్డ్‌వేర్ ఎగుమతులు - 2001-2002 : 12.35 కోట్లు.
- 2002-2003 : 15.00 కోట్లు

## ఐ.టి. ఆధారిత సర్వీసులు :

హైదరాబాదు : ఐ.టి. ఆధారిత సర్వీసులు అత్యధిక స్థాయిలో క్రిందటి ఏడాది 323% 2002-2003 సంవత్సరం 104% పెరుగుదల.

| | 2000-2001 (రూ కోట్లలలో) | 2001-2002 (రూ కోట్లలలో) | పెరుగుదల శాతం |
|---|---|---|---|
| హైదరాబాద్ | 163 | 690 | 323 |
| బెంగుళూరు | 225 | 495 | 120 |
| చెన్నయ్ | 218 | 419 | 92 |
| ఎన్.సి.ఆర్. (నోయిడా, ఢిల్లీ, గుర్‌గాన్) | 800 | 1300 | 62 |
| పూనే | 128 | 225 | 75 |
| ముంబాయి | 315 | 550 | 74 |

ఆధారం : నాస్‌కామ్, ఆగస్టు 6, 2002.





## ఐ.టి. ఆధారిత సర్వీసుల (ఐ.టి.ఇ.ఎస్) కేంద్రంగా హైదరాబాద్ నెం.1

ఇండియాలో ఐ.టి.ఇ.ఎస్. నగరాల ర్యాంకులు

| నగరం | ర్యాంకు |
|---|---|
| హైదరాబాద్ | 1 |
| కోచి | 2 |
| చెన్నయ్ | 3 |
| కోల్‌కటా | 4 |
| అహ్మదాబాద్ | 5 |
| బెంగుళూరు | 6 |
| ముంబాయి | 7 |

◆ ప్రభుత్వంలో కీలకమైన పదవులలో వున్న వారందరికీ మొబైల్ పరికరాలు సమకూర్చడం జరుగుతున్నది.
◆ పౌరులకు మరింతగా సౌకర్యాల కల్పన కోసం కాల్ సెంటర్స్, డాటా సెంటర్ ఏర్పాటు యోచన.
◆ ప్రభుత్వ నిర్వహణకు అనువుగా వైజ్ఞానిక - సాంకేతిక కేంద్రం (నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ సెంటర్) ఏర్పాటు యోచన.
◆ నేషనల్ జాగ్రఫీ నవంబరు సంచికలో హైదరాబాద్ దేశానికి హైటెక్ రాజధానిగా అభివర్ణించడం జరిగింది.
◆ NASSCOM వారి సర్వే ననుసరించి హైదరాబాద్ యావత్తు భారతదేశంలో ఐటి ఆధారిత సేవా రంగాభివృద్ధికి అతి అనువైనదిగా నిర్ణయించడమైనది.
◆ ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ రీస్ట్రక్చరింగ్ ప్రోగ్రాముకు అనుబంధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమాచార సాంకేతిక పరిజ్ఞాన రంగ సర్వతోముఖాభివృద్ధికి ప్రపంచ బ్యాంకు సహకారంతో సుమారు రూ.270 కోట్ల ప్రణాళిక ప్రస్తుతం అమలులో ఉంది.

# మౌలిక సదుపాయాలు

రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను సమున్నత స్థితికి చేర్చాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం 'విజన్ 2020'కి రూపకల్పన చేసింది. ప్రజల శక్తి సామర్థ్యాలు, ఔత్సాహికతల పట్ల అపార విశ్వాసంతో ప్రధాన ఆర్థిక కేంద్రాలు, వృద్ధి మండలాల ఏర్పాటు ద్వారా దీర్ఘకాల అభివృద్ధికి బాటలు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి మౌలిక సదుపాయాలు 'వెన్నెముక' వంటివని తలపోస్తున్నారు. పటిష్టమైన మౌలిక సదుపాయాల ప్రయోజనాలు ప్రధానంగా రెండు రకాలు. ఒకటి, పెద్ద సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, రెండు, ఆర్థిక వ్యవస్థకు ప్రేరకంగా వ్యవహరించడం. అంటే మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నప్పుడు ఇతర పరిశ్రమల్లో ఉత్పాదకత కూడా పెరుగుతుంది. విజన్ 2020 అంచనాల ప్రకారం మౌలిక సదుపాయాల అభివృద్ధికి రానున్న 17 ఏళ్ళలో 16 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు అవసరమవుతాయి. మౌలిక సదుపాయాలను ఎంతగా అభివృద్ధి చేస్తే రాష్ట్ర ప్రగతి చక్రం అంతగా శరవేగంతో ముందుకు పరుగులు తీస్తుంది.

## రహదారుల 'రాజమార్గం'

◆ 61,039 కి.మీ. విస్తరించిన రోడ్ల నిర్వహణ
◆ 4,104 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారులు
◆ దేశ రహదారుల నిర్మాణము, అభివృద్ధి ప్రగతికి నిదర్శనమునకు నిలుబడుతుంది.
◆ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ నిర్వహణ కింద గత 1965లో 21,510 కి.మీ. రోడ్లు వుండేవి. ఇప్పుడు ఈ విస్తీర్ణం 61,039 కి.మీ.కు పెరిగింది.



- రాష్ట్రంలో 4,104 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారి ఉంది.
- రాష్ట్ర రహదారులు మరియు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్వ్యవస్థీకరణ పథకాల ద్వారా 2003 మార్చి నాటికి రూ.2221.69 కోట్ల పెట్టుబడితో 3397 కి.మీ. రోడ్లను వెడల్పు చేయడం, పటిష్టపరచడం మరియు మరమ్మత్తు చేయడము జరిగింది.
- ప్రకృతి వైపరీత్యాలు - తుఫాను అత్యవసర సహాయ పథకం కింద 260 కోట్ల రూపాయల ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహాయంతో రాష్ట్రంలోని 15 జిల్లాలలో పనులు చేపట్టడం జరిగింది.
- ఇందులో భాగంగా 212.7 కి.మీ. పొడవున 15 రాష్ట్ర రహదారులను పటిష్టం చేయడం 575.7 కి.మీ. పొడవైన 33 రాష్ట్ర రహదారులను వెడల్పు చేయడం, పటిష్టం చేయడం, 41 వంతెనల నిర్మాణం, పునర్నిర్మాణం, 98 ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మత్తు పనులను పూర్తి చేయడము జరిగింది.
- గత 1995-96 నుంచి 2002-2003 వరకు కడచిన ఎనిమిది సంవత్సరాలలో మొత్తం 488.07 కోట్ల రూపాయల నాబార్డు నిధులతో రోడ్ల నిర్మాణం, నిర్వహణ పనులు చేపట్టి 3496 కి.మీ. రోడ్లను మరియు 142 వంతెనల నిర్మాణము పూర్తి చేయడము జరిగింది.
- 253 కోట్ల రూపాయల కేంద్ర రహదార్ల నిధులతో 652 కి.మీ. రోడ్ల వెడల్పు, పటిష్టపరచడము మరియు 11 వంతెనల నిర్మాణము చేపట్టడము జరిగింది.
- ఇందులో భాగంగా 547 కి.మీ. రహదారులను మరియు 6 వంతెనల నిర్మాణమును పూర్తి చేయడం జరిగినది.
- ఈ ఎనిమిది సంవత్సరాలలో మొత్తం 38,191 కిలోమీటర్ల పొడవైన రోడ్ల మరమ్మత్తులను పూర్తి చేయడం జరిగింది.
- 1995-96లో పంచాయతీరాజ్ రోడ్లకు గాను కేవలం 69.31 కోట్ల రూపాయలు వెచ్చిస్తే 2002-03లో ఈ పద్దు దాదాపు ఏడు రెట్లు పెరిగి 501.22 కోట్ల రూపాయలకు చేరుకున్నది.

ఇలా ఎన్నో పథకాలు, ప్రాజెక్టుల కింద చేపట్టిన రోడ్ల నిర్మాణం పూర్తి చేయడము జరిగింది. మరియు మరిన్ని పథకాలతో రోడ్ల అభివృద్ధిని దేశములో అగ్రగామిగా నిలుపుటకు చర్యలను చేపట్టి, రాష్ట్ర ఆర్థిక ప్రగతి నిర్మాణంలో కీలకపాత్ర నిర్వహిస్తున్నది.

## ఆధునీకరణ పథంలో పరుగులు తీస్తున్న రవాణా

రాష్ట్రంలో రవాణా శాఖ ఆధునీకరణ బాటలో పరుగులు తీస్తున్నది. ప్రజలకు డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్లు, పర్మిట్లు, పన్నుల చెల్లింపు వంటి వాటిని సులభతరం చేసేందుకు, డేటా బేస్‌ను సమగ్రపరిచి ఆన్‌లైన్ సర్వీసులు అందించే "ఫాస్ట్" (FAST - Fully Automated Service of Transport Department) పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగింది. సికింద్రాబాద్, విజయవాడ, చిత్తూరులలో దీనిని ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఆర్.టి.ఒ/డి.టి.సి. కార్యాలయాల కంప్యూటీకరణ జరుగుచున్నవి. రవాణా శాఖ 1995-96 నుంచి 2002 జూలై వరకు ప్రభుత్వానికి రూ.5235.87 కోట్ల ఆదాయం లభించింది.





## ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.

- ★ కొత్తగా 12,977 బస్సుల కొనుగోలు
- ★ లిమ్కా బుక్‌లోనూ స్థానం
- ★ విస్తరించిన రిజర్వేషన్ల సౌకర్యం
- ★ బాలికలకు ఉచిత ప్రయాణం
- ★ గిన్నెస్ బుక్‌లో చేరిన ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.
- ★ 'క్యాట్ కార్డ్'తో రాయితీ
- ★ 24,018 గ్రామాలకు బస్సు సౌకర్యం
- ★ 53.57 లక్షల ఉచిత/రాయితీ బస్‌పాస్‌లు

ప్రపంచంలోనే అత్యధిక బస్సులు కలిగిన రవాణా సంస్థగా 'గిన్నెస్ బుక్ ఆఫ్ రికార్డ్సు'లో స్థానం సంపాదించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రయాణీకుల బస్సు రవాణా సంస్థగా 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సు'లో నమోదైంది. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రతిరోజూ 113 లక్షల మంది ప్రయాణీకులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నది. 8,460 రూట్లలో 19,046 బస్సులను నడుపుతూ రోడ్డు ప్రయాణీకుల రవాణాలో అగ్రగామి సంస్థగా కొనసాగుతున్నది. గత ఏడేళ్ళలో ఆర్‌టిసి సాధించిన విజయాలు :

- కొత్తగా 12,977 బస్సులు కొనుగోలు చేసింది.
- కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఒరిస్సా, పాండిచ్చేరి, గోవా, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో 445 అంతర్ రాష్ట్ర రూట్‌లలో 929 బస్సులు నడుపుతున్నది.
- కొత్తగా 115 అంతర్‌రాష్ట్ర రూట్లలో 443 బస్సులు ప్రవేశపెట్టడం జరిగింది.

### ప్రయాణీకుల సౌకర్యాలు

ప్రయాణీకుల అవసరాలను ఎప్పటికప్పుడు మదింపు చేస్తూ ఆర్‌టిసి అనేక పథకాలను ప్రవేశపెడుతూ, రాయితీలు ఇస్తున్నది.

- 2000 సంవత్సరం జనవరి 1న క్యాట్‌కార్డ్ పథకం ప్రారంభం. దీనివల్ల బస్సు ఛార్జీలలో 10 శాతం రాయితీతో పాటు ప్రయాణీకులకు రూ.1.50 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కూడా లభించింది.
- 1997 ఆగస్టు 15 జూబిలీ హైటెక్ మరియు జూబిలీ ఎక్స్‌ప్రెస్ టికెట్‌ల పథకం ప్రారంభం. ఈ టికెట్లు కొన్నవారు వారం రోజుల పాటు రాష్ట్రం అంతటా అన్ని బస్సుల్లో ప్రయాణించవచ్చు.
- ఇంటికి చేరువలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం కోసం ఆథరైజ్డ్ బుకింగ్ ఏజంట్ల నియామకం.
- 2001, డిసెంబర్ 1 నుంచి క్రెడిట్ కార్డు మీద రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం ప్రారంభం.
- బస్‌టికెట్ల డోర్ డెలివరీ, ఇ-సేవ కౌంటర్ల ద్వారా టికెట్ల విక్రయం, టెలిఫోన్ ద్వారా అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం జరిగింది.
- బస్‌స్టేషన్‌ల మధ్య కమ్యూనికేషన్ల వ్యవస్థ పటిష్టానికి బస్‌స్టేషన్లలో సెల్యూలార్ ఫోన్లు.
- రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడంలో భాగంగా ఇప్పటివరకు 24,018 రెవెన్యూ గ్రామాలకు బస్సులు నడుపుతున్నది.
- దూర ప్రాంత ప్రయాణీకుల సౌకర్యం కోసం 12 టూటైర్ ఎసిస్లీపర్ కోచ్‌లను ప్రవేశపెట్టింది.
- 1995-96లో వివిధ కేటగిరీల ప్రయాణీకులకు 36 లక్షల రాయితీ లేదా ఉచిత బస్సు పాస్‌లను ఆర్టీసీ అందించింది. 2002-03లో వీటి సంఖ్య 56.06 లక్షలకు చేరుకున్నది. ఏటా రూ.275.99 కోట్ల నష్టాన్ని భరిస్తూ ఈ పాస్‌లు సమకూరుస్తున్నది.

### బాలికలకు ఉచిత ప్రయాణం

- పదవ తరగతి, అంతకన్నా తక్కువ క్లాస్‌లు చదువుతున్న బాలికలకు తమ నివాసం నుంచి విద్యా సంస్థకు వెళ్ళి రావడానికి ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించారు. 2000 అక్టోబర్ నుంచి ఈ పథకం అమలవుతున్నది.

### రైతుల సేవలో

- 87 రైతు బజార్లకు 1800 గ్రామాల నుంచి 526 బస్సులను నడుపుతున్నది. రైతులు తాము పండించిన పండ్లు, కూరగాయలను, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను ఈ ప్రత్యేక బస్సులలో రవాణా చేస్తున్నారు.

### బస్‌స్టేషన్లు, బస్ షెల్టర్లు


- జన్మభూమి కార్యక్రమం కింద వివిధ జిల్లాల్లో 227 బస్ షెల్టర్లు నిర్మాణం.
- గుర్తించిన 458 మండల కేంద్రాలలో బస్‌స్టేషన్లు నిర్మించాలని ఆర్టీసీ భావిస్తున్నది. వీటిల్లో ఇప్పటికే 236 బస్‌స్టేషన్ల నిర్మాణం పూర్తి.
- ఆర్‌టిసి అధీనంలో మొత్తం 756 బస్‌స్టేషన్లు, 1875 బస్‌షెల్టర్లు ఉన్నాయి.

### ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యం

- వివిధ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు జరుపుతున్నది. ప్రస్తుతం వివిధ కేటగిరీలలో 5,326 మంది మహిళలు ఉన్నారు. వీరిలో మహిళా కండక్టర్ల సంఖ్య 5,098.

## విరజిమ్ముతున్న విద్యుత్‌కాంతులు

- విద్యుత్ ఉత్పాదన, సరఫరా, పంపిణీ లో మెరుగుదల
- 22.49 లక్షల వ్యవసాయ పంపుసెట్లు
- 37.04 శాతం విద్యుత్ వ్యవసాయ రంగంలోనే వినియోగం
- 10,329 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన సామర్థ్యం
- 2390కు పెరిగిన సబ్‌స్టేషన్లు
- రాష్ట్రంలో విద్యుత్ తలసరి వినియోగం 520 యూనిట్లు
- ఎ.పి. ట్రాన్స్‌కో అత్యుత్తమ ఎలక్ట్రిసిటీ బోర్డుగా రేటింగ్



- విద్యుచ్ఛక్తి రంగంలో మన రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిస్తున్నది.
- విద్యుత్ ఉత్పాదన (జనరేషన్) సరఫరా (ట్రాన్స్‌మిషన్) పంపిణీ (డిస్ట్రిబ్యూషన్) రంగాలలో మన రాష్ట్రం మొత్తం దేశంలోనే అగ్రశ్రేణిలో ఉంది.
- రాష్ట్రంలో మొత్తం 22.49 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయి.





- మరే రాష్ట్రంలోనూ లేనంత అత్యధికంగా మన రాష్ట్రంలో 37.04 శాతం విద్యుత్‌ను వ్యవసాయరంగంలో వినియోగిస్తున్నారు.
- 2003 మార్చి 31వ తేదీ నాటికి 10,329 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన సామర్థ్యం మన రాష్ట్రం సమకూర్చుకున్నది.
- ట్రాన్స్‌మిషన్ రంగాన్ని మరింత ఆధునీకరించి రాష్ట్రంలో 400 కె.వి. సబ్‌స్టేషన్లు, లైన్ల ఏర్పాటుకు నాంది పలకడం జరిగింది.
- గడచిన ఎనిమిదేళ్ళలో సబ్‌స్టేషన్ల సంఖ్య 50 శాతానికి పైగా పెరిగింది. అంతకు ముందు 1539 సబ్‌స్టేషన్లు ఉండగా కొత్తగా 851 సబ్‌స్టేషన్ల ఏర్పాటుతో ఈ సంఖ్య 2390కు పెరిగింది.
- ఇదేవిధంగా గడిచిన ఎనిమిదేళ్ళలో కొత్తగా 1,12,239 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగింది.
- గత ఎనిమిదేళ్ళలో కొత్తగా 6.43 లక్షల వ్యవసాయ సర్వీసులు ఇవ్వడం జరిగింది.
- తీవ్రమైన కరవుతో రాష్ట్రం అల్లాడుతున్నప్పటికీ, ఈ అడ్డంకులను అధిగమించి రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను సాధ్యమైనంత తక్కువ ధరకు అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

### విద్యుచ్ఛక్తి తలసరి వినియోగం

| | | | |
|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 520 | కర్ణాటక | 361 |
| మధ్యప్రదేశ్ | 292 | రాజస్థాన్ | 300 |
| మహారాష్ట్ర | 626 | బీహార్ | 141 |
| పశ్చిమ బెంగాల్ | 204 | | |

- ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ దేశంలోనే అత్యధికం (ప్రైవేటు రంగంలో కంటే కూడా)
  2002-03లో ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక ప్లాంట్ లోడ్ ఫ్యాక్టరీ - 88.90%
  అఖిల భారత సగటు - 69.9%
- ఎ.పి. ట్రాన్స్‌కో దేశంలోనే అత్యుత్తమ ఎలెక్ట్రిసిటీ బోర్డుగా క్రిసిల్ / ఇక్రా రేటింగ్స్ నిర్ధారించాయి.

### రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డులు (ఎస్.ఇ.బి)... క్రిసిల్/ఇక్రా రేటింగ్స్

| రాష్ట్రము | స్కోర్ (మొత్తం పాయింట్లు : 100) | రాష్ట్రము | స్కోర్ (మొత్తం పాయింట్లు : 100) |
|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 73 | కర్ణాటక | 71 |
| హర్యానా | 63 | రాజస్థాన్ | 64 |
| మహారాష్ట్ర | 61.5 | ఢిల్లీ | 53.5 |
| గుజరాత్ | 51 | తమిళనాడు | 47.5 |
| పంజాబ్ | 45 | ఉత్తరప్రదేశ్ | 45 |
| పశ్చిమ బెంగాల్ | 37 | ఒరిస్సా | 33 |
| మధ్యప్రదేశ్ | 28.5 | కేరళ | 27.5 |
| బీహార్ | 10 | | |

## రేవులకు ప్రాధాన్యం

- ఓడరేవుల సామర్థ్యంలో గుజరాత్, మహారాష్ట్రల తరువాతి స్థానం
- రాష్ట్రం నుంచి ఎగుమతులు, దిగుమతులను గణనీయంగా పెంచేందుకు ప్రణాళిక రూపకల్పన
- వెయ్యి కిలోమీటర్ల తీర రేఖ గల రాష్ట్రంలో ప్రస్తుతం 12 చిన్నతరహా, మధ్యతరహా రేవులు, ఒక భారీ రేవు (విశాఖపట్నం) ఉన్నాయి.
- ఓడరేవుల సామర్థ్యం విషయంలో ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రల తర్వాత మూడో స్థానంలో వుంది.
- ప్రైవేటు రంగం సహాయంతో ఓడరేవుల మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను ఆంధ్రప్రదేశ్ 1994-95లోనే గుర్తించింది.
- ప్రైవేటు రంగం భాగస్వామ్యంతో అభివృద్ధి చెందుతున్న రేవుల్లో కృష్ణపట్నం రేవు, కాకినాడ డీప్ వాటర్‌పోర్టు, కాకినాడలో 5 ఎం.పి.టి.ఎ.ల ఎల్.ఎన్.జి. ఇంపోర్టు టెర్మినల్, రీగ్యాసిఫికేషన్ ఫెసిలిటీ, గంగవరం గ్రీన్‌ఫీల్డు 'డీప్ వాటర్' పోర్టు ఉన్నాయి.

## విమానాశ్రయాలు

- హైదరాబాద్, విశాఖపట్నంలలో అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణానికి సంసిద్ధత.
- రూ.1162 కోట్లతో హైదరాబాద్‌లో త్వరలో అంతర్జాతీయ విమానాశ్రయం
- జాతీయ, అంతర్జాతీయ విమానయానంలో గణనీయమైన అభివృద్ధి జరిగినందున హైదరాబాద్, విశాఖపట్నంలలో అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.
- అంతేకాకుండా 2020 నాటికి విజయవాడ, పుట్టపర్తి, కడప, కాకినాడ, వరంగల్, నెల్లూరుల్లో చిన్న విమానాశ్రయాలు ప్రతిపాదనలో ఉన్నాయి.
- రూ.1162 కోట్ల పెట్టుబడితో నూతనంగా నిర్మిస్తున్న హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాల తొలిదశలో ఏడాదికి 50 లక్షల మంది ప్రయాణికుల రాకపోకలకు వీలు ఏర్పడుతుంది.
- ఇండియాలో ప్రైవేటీకరిస్తున్న మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డు విమానాశ్రయం ఇదే!
- గ్రీన్‌ఫీల్డు విమానాశ్రయాలకు 2002-03 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం చేత పలు రాయితీలు ప్రకటింప చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం సఫలీకృతమైంది.

## ప్రగతి పథంలో సాగునీటి పరవళ్ళు

★ అటు అధిక నిధులు - ఇటు ఆధునిక వనరులు.
★ సాగునీటి రంగంలో సరికొత్త చరిత్ర...
★ 2005 నాటికి కొత్తగా 15 లక్షల ఎకరాలకు నీరు
★ శరవేగంతో సరికొత్త ప్రాజెక్టులు
★ రూ.8865 కోట్లతో 10.697 లక్షల ఎకరాలకు నీరు.
★ రూ.232 కోట్లతో 136 'ఎత్తిపోతలు'
★ తెలంగాణాలో 'మైనర్ ఇరిగేషన్' వెల్లువ.





రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు ఆధారపడిన వ్యవసాయరంగం యొక్క ప్రగతి సాగునీటి వనరుల లభ్యత ననుసరించి ఉంటుంది. మన రాష్ట్రంలో గోదావరి, కృష్ణ నదులతో పాటు అనేక ఉపనదులు, కాల్వలు, చెరువులు వున్నాయి.



వ్యవసాయంలో, సాగునీటి రంగంలో ప్రపంచ వ్యాప్తంగా అమలు జరుగుతున్న ఆధునిక పద్ధతుల్ని, విధానాల్ని అవలంబించకపోవడం వల్ల సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. గత ఏనిమిదేళ్ళుగా ప్రభుత్వం సాగునీటి రంగంలో అధిక నిధుల్ని కేటాయించడమే కాక ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించి మంచి ఫలితాలను సాధిస్తోంది. ఈ నేపథ్యంలో 2001-02 సంవత్సరంలో ప్రణాళికా బడ్జెటులో 16.7 శాతం, 2002-03లో 18.5 శాతం మరియు 2003-04లో 20.5 శాతం నిధులు కేటాయింపు పెంచి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే దిశగా కృషి జరుగుచున్నది.

1994-2003 మధ్యకాలంలో 10 లక్షల ఎకరాల నూతన ఆయకట్టు, 18 లక్షల ఎకరాల గ్యాప్ ఆయకట్టు స్థిరీకరణ సాధించటం ద్వారా సాగునీటి రంగంలో చరిత్ర సృష్టించటమైనది. మన రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూమి 392.7 లక్షల ఎకరాలు. దానిలో 296 లక్షల ఎకరాలు సాగవుతున్నది. అందులో వివిధ నీటి వనరుల క్రింద సాగయ్యే విస్తీర్ణం 133.64 లక్షల ఎకరాలు మాత్రమే. గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార వంటివే కాక అనేక చిన్న నదుల నుండి మన రాష్ట్ర వాటాగా 2764 టి.ఎం.సి.ల నీరు లభిస్తుంది. అందులో మనం ఇంతవరకు వినియోగించుకుంటున్నది 1804 టి.ఎం.సి.లు మాత్రమే. ఇంకా 960 టి.ఎం.సి.ల నీటి వినియోగానికి అవకాశం ఉంది. ఇందులో 292 టి.ఎం.సి.ల వినియోగానికి ప్రాజెక్టులు నిర్మాణంలో వున్నాయి.

2005 సంవత్సరం నాటికి 15 లక్షల ఎకరాలకు క్రొత్తగా సాగునీటి సదుపాయం కల్పించే విధంగా శ్రీశైలం కుడి బ్రాంచి కాలువ, శ్రీరాంసాగర్ 1వ దశ, 2వ దశ, తెలుగుగంగ ప్రాజెక్టు, ఎలిమినేటి మాధవరెడ్డి కాలువ, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, సోమశిల, వంశధార 2వ దశ, ఎస్.ఆర్ఎస్‌పి నుండి వరద ప్రవాహ కాలువ ప్రాజెక్టులకు నిర్మాణం, కొనసాగుతున్న 18 మధ్యతరహా ప్రాజెక్టులు, 85 చిన్నతరహా ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తిచేయడం కోసం ప్రపంచ బ్యాంకు, జె.బి.ఐ.సి., ఎ.ఐ.బి.పి., నాబార్డు మరియు ఇరిగేషన్ బాండ్ల ద్వారా ఆర్థిక వనరులను సమకూర్చుకొని ముమ్మరంగా పనులు కొనసాగుతున్నాయి. వెలిగొండ, గాలేరు-నగరి, హంద్రి-నీవా, నెట్టెంపాడు మొదలగు ప్రాజెక్టు పనులు త్వరితంగా జరుగుచున్నాయి. నదీ జలాలలో మన వాటాను పూర్తిగా వినియోగించుకునే ప్రయత్నంలో ఇచ్చంపల్లి, పోలవరం, ఎల్లంపల్లి, లెండి పెన్‌గంగ, జంఝావతి మున్నగు ప్రాజెక్టులకు సంబంధించి అంతర్రాష్ట్ర ఒప్పందాల కోసం, కేంద్ర అనుమతికై ముమ్మర ప్రయత్నం కొనసాగుచున్నది.

1994-2003 సంవత్సరాలలో రికార్డు స్థాయిలో రూ.8865 కోట్లు ఖర్చుతో 10.697 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించడమయింది. భారీ, మధ్యతరహా, చిన్నతరహా సాగునీటి రంగాలలో 2003-04 సంవత్సరంలో 4.84 లక్షల ఎకరాల ఆయకట్టు సాధించటానికి ప్రయత్నం జరుగుచున్నది.

రాష్ట్రంలో నీటిపారుదల వనరులకు, ముఖ్యంగా ఆనకట్టలకు ముందు జాగ్రత్తతో (డ్యామ్‌లను) సంరక్షణ చర్యలు చేపట్టడం కోసం అంతర్జాతీయ స్థాయి నిపుణుల బృందాలతో సమీక్షలు నిర్వహించి ప్రతిపాదనలు రూపొందించడం జరిగింది.

| | | |
|---|---|---|
| శ్రీశైలం డ్యామ్‌కు | ... | 45 కోట్ల రూపాయలు |
| ప్రకాశం బ్యారేజికి | ... | 15 కోట్ల రూపాయలు |
| పెన్న-అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ డ్యామ్ | ... | 06 కోట్ల రూపాయలు |
| సింగూరు ప్రాజెక్టు | .... | 12 కోట్ల రూపాయలు |
| నాగార్జున సాగర్ డ్యామ్ | .... | 03 కోట్ల రూపాయలు |

డ్యాంలను పరిరక్షించుకుంటూనే వరదల వంటి వాటి నుంచి ప్రజలకు రక్షణ కల్పించడం కోసం 165.49 కోట్ల రూపాయల వ్యయంతో వరద కాల్వల నిర్మాణం, పునరుద్ధరణ, కాల్వల త్రవ్వకం, వరద కట్టలపై రోడ్ల నిర్మాణంతో గ్రామాల అనుసంధానం వంటి బృహత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

## కె.సి. కెనాల్ ఆధునికీకరణ

జపాన్ బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ ఆపరేషన్ (జె.బి.ఐ.సి) పథకం ద్వారా, అనావృష్టి ప్రాంతాలైన కర్నూలు, కడప జిల్లాలకు నీరందించే కె.సి. కెనాల్ ఆధునికీకరణ ప్రాజెక్టును రూ.1033.70 కోట్లు అంచనాతో రూపొందించి రూ.555 కోట్లు జె.బి.ఐ.సి. సహాయంతో పనులు చేపట్టబడ్డాయి. 2003 మార్చి నాటికి 403.44 కోట్లు ఖర్చు కాగా, మిగిలిన పనులను చేయడానికి 2003-04 సంవత్సరం బడ్జెట్‌లో రూ.216.56 కోట్లు కేటాయించింది.

## ప్రపంచ బ్యాంకు సహాయక ప్రాజెక్టులు

ఆంధ్రప్రదేశ్ సాగునీటి ప్రాజెక్టు-3

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టు-1వ దశ

2 దశలుగా నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టు 1వ దశ క్రింద కాకతీయ కాలువ 284 కి.మీ., సరస్వతీ కాలువ 47 కి.మీ., లక్ష్మీ కాలువ 35 కి.మీ., నిర్మాణంతో 9,68,632 ఎకరాలకు సాగునీరందించడానికి ఉద్దేశించబడింది. మొత్తం అంచనా రూ.2562.74 కోట్లు. ఎ.పి.3 పథకం క్రింద 2003 మార్చి వరకు రూ.930.20 కోట్లు ఖర్చుచేసి 5,17,000 ఎకరాలను స్థిరీకరించడానికి పనులు కొనసాగుతున్నాయి.

## శ్రీశైలం కుడిగట్టు కాలువ

కర్నూలు జిల్లా నంద్యాల, బనగానపల్లి, కోయిలకుంట్ల ప్రాంతాలు కడప జిల్లా జమ్మలమడుగు వంటి అనావృష్టి ప్రాంతాలలో 1,90,000 ఎకరాలకు సాగునీరు అందించటానికి పథకం ఉద్దేశించబడింది. ఎ.పి.-2 క్రింద ప్రపంచ బ్యాంకు సహాయం చేసినా జూన్ 1994 గడువు ముగిసేనాటికి 37 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. ప్రస్తుత ప్రభుత్వం తిరిగి ఎ.పి.-3 క్రింద ఋణ సహాయంతో పనులు చేపట్టింది. అంచనా మొత్తం రూ.932.20 కోట్లు కాగా మార్చి 2003 రూ.745.86 కోట్లు ఖర్చు చేయడమైనది. 2003-04లో 139.18 కోట్లు కేటాయించి 60 వేల ఎకరాలకు నీరందించడానికి పనులు ముమ్మరంగా జరుగుచున్నవి.

## నాబార్డు సహాయ పనులు

ఆర్.ఐ.డి.ఎఫ్-1 నుండి ఆర్.ఐ.డి.ఎఫ్-7 వరకు 9,74,110 ఎకరాల కొత్త ఆయకట్టు ఏర్పరచడానికి (17 భారీ, 36 మధ్యతరహా, 202 చిన్నతరహా, 136 ఎత్తిపోతల) రూ.1471 కోట్లుతో మొత్త 391 పథకాలను మంజూరు చేయడమైనది. అందులో ఇప్పటివరకు 10 భారీ, 28 మధ్యతరహా, 117 చిన్నతరహా, 67 ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయడం వల్ల 5,60,535 ఎకరాలకు సాగునీరు లభిస్తున్నది. అందుకు డిసెంబరు 2002 వరకు రూ.1109 కోట్లు ఖర్చు చేయబడింది. 169 పథకాలను 2003-04లో పూర్తి చేసే ప్రయత్నం జరుగుచున్నవి.





## ఎత్తిపోతల పథకాలు

రూ.232 కోట్ల అంచనాలతో, 1,93,800 ఎకరాలకు సాగునీరందించగల 136 పథకాలను మంజూరు చేయడమైనది. అందులో ఇప్పటికే 67 పథకాలు పూర్తయి 98,347 ఎకరాలకు నీరందుతున్నది. 2003-04లో ఇంకా 48 పనులు పూర్తయ్యే విధంగా పనులు జరుగుచున్నవి.

## ఎక్సెలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రోగ్రాం (ఎ.ఐ.బి.పి.) శ్రీరాంసాగర్ 1వ దశ

ఎ.పి. -3 పథకంతో బాటు, ఎ.ఐ.బి.పి. క్రింద కూడా శ్రీరాంసాగర్ 1వ దశ పనులు జరుగుచున్నవి. ఈ పథకంలో వరంగల్లు, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలో 3,02,850 ఎకరాలు నీటి సాగులోకి తేవటానికి రూ.527 కోట్లు అంచనాతో పనులు జరుగుచున్నాయి. 2003 మార్చి వరకు రూ.399.30 కోట్లు ఖర్చు చేసి 1,95,216 ఎకరాలకు సాగునీటి సామర్థ్యం కల్పించటమైనది. 2003-04 లో 50 వేల ఎకరాలు సాగులోకి తేవడానికి రూ.60.21 కోట్లు కేటాయించడమైనది.

## ప్రియదర్శిని జూరాల

వెనుకబడిన ప్రాంతమైన మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణానదిపై రూ.768.75 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు పంపిణీ వ్యవస్థ పనులు జరుగుచున్నవి. రూ.38.57 కోట్ల వ్యయంతో మిగులు పనులు చేపట్టడమైనది. మార్చి 2003కు రూ.206.56 కోట్లు ఖర్చయినది. జూన్ 2004 నాటికి పూర్తి స్థాయి ఆయకట్టును పూర్తి చేసి 1,02,000 ఎకరాలు పనులు జరుగుచున్నాయి. దీని కోసం 2003-04లో రూ.70.29 కోట్లు కేటాయించడమైనది.

## సోమశిల ప్రాజెక్టు

నెల్లూరు జిల్లా సోమశిల గ్రామం వద్ద పెన్నా నదిపై నిర్మించిన ఈ ప్రాజెక్టుకు 1973లో ప్రణాళికా సంఘం అనుమతి ఇచ్చింది. వివిధ చెరువులను అనుసంధానం చేసి మొత్తం 4,14,000 ఎకరాలకు నీరందించగల ఈ ప్రాజెక్టు తాజా అంచనా రూ.467 కోట్లు. భూసేకరణ పనులు జరుగుచున్నవి. మార్చి 2003 వరకు మొత్తం 403.35 కోట్లు ఖర్చు చేయడమైనది. 41 వేల ఎకరాలకు సాగునీటి సామర్థ్యం కల్పిస్తూ 78 టి.ఎం.సి.ల నీటి నిల్వ కార్యక్రమాన్ని రూపొందించడమైనది. 2003-04కు రూ.66.73 కోట్లు కేటాయించడమైనది.

## రామతీర్థం బ్యాలెన్సింగు రిజర్వాయరు

1.51 టి.ఎం.సి. నీటి నిల్వ సామర్థ్యంతో సాగర్ కుడి కాలువ యొక్క ఒంగోలు బ్రాంచి కాలువ చిట్టచివరి భూములకు నీరందించడానికి ఉద్దేశించిన ఈ పథకానికి రూ.26.5 కోట్లు ఖర్చు కాగలదని అంచనా. డ్రిల్లింగ్ తదితర పనుల నిమిత్తం రూ.14.05 లక్షల పరిపాలన మంజూరీ ఇవ్వడమైనది. త్వరలో పనులు చేపట్టబడగలవు.

## అన్నమయ్య - చెయ్యేరు ప్రాజెక్టు

కడప జిల్లా తీవ్ర అనావృష్టి ప్రాంతమైన రాజంపేట, పుల్లంపేట మండలాల 18 గ్రామాలలో ఖరీఫ్‌లో 13 వేల ఎకరాలు, రబీలో 6500 ఎకరాలు ఆరుతడి పంటలకు 3000 ఎకరాల మాగాణి ఆయకట్టు స్థిరీకరణకు అన్నమయ్య ప్రాజెక్టు ఉద్దేశించబడింది. 1997లో 9.15 కోట్ల అంచనాలతో ప్రారంభించినారు. ఎ.ఐ.బిపి. క్రింద రూ.60.45 తాజా అంచనాలతో పనులు పూర్తి చేయటానికి సంకల్పించడమైనది. 2002 ఖరీఫ్ సీజనులో 4000 ఎకరాలకు నీరందించబడినది. 2003-04కు గాను రూ.3 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేయగల విధంగా అమలు జరుగుచున్నవి.

## గుండ్లవాగు ప్రాజెక్టు

2600 ఎకరాలకు నీరందించే ఈ ప్రాజెక్టులో రూ.14.75 కోట్లు వ్యయం కాగల మిగులు పనులు పూర్తిచేయడం కోసం ఎ.ఐ.బి.పి. క్రింద కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మార్చి 2003కు రూ.2.95 కోట్లు ఖర్చయింది. 2003-04కు రూ.7.00 కోట్లు కేటాయించడమైనది.

## మద్దువలస ప్రాజెక్టు

స్వర్ణముఖి నదిపై శ్రీకాకుళం జిల్లాలోని గ్రామాలలో 24,700 ఎకరాలకు సాగునీరందించడానికి ఈ పథకం ఉద్దేశించబడినది. తాజా అంచనాల ప్రకారం రూ.115.23 కోట్లు. 2003-04లో మొత్తం 24,700 ఎకరాలకు నీరందించే విధంగా కార్యక్రమం అమలులో ఉంది. మార్చి 2003కు రూ.105.44 కోట్లు ఖర్చయింది. 2003-04కు రూ.13.74 కోట్లు కేటాయించడమయింది.

## ఎర్రకాలువ రిజర్వాయరు

పశ్చిమ గోదావరి జిల్లా మెట్ట ప్రాంతంలో 24,700 ఎకరాలకు నీరందించగల ఈ ప్రాజెక్టు 1977-78లో ఆరంభించడమైంది. మిగిలి ఉన్న పనుల నిమిత్తం తాజా అంచనాలు రూ.81.20 కోట్లు కాగా మార్చి 2003కు రూ.44.25 కోట్లు ఖర్చయింది. జనవరి 2003కు మరొక రూ.5.33 కోట్లు ఖర్చు చేయడమైనది. 2003-04 ఖరీఫ్‌కు 10 వేల ఎకరాలకు సాగునీరు అందించబడగలరు. 2003-04కు రూ.20.00 కోట్లు కేటాయించడమైనది.

## కనుపూరు కాలువ పథకం

నెల్లూరు జిల్లాలో పెన్నానదిపై ఆనకట్టతో ప్రారంభమైన కాలువ 88 చెరువుల క్రింద గల 18865 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడానికి ఉద్దేశించబడినది. సోమశిల ప్రాజెక్టు నుండి నీటి సరఫరా జరుగుచున్నది. 17,478 ఎకరాలు 74 చెరువుల క్రింద స్థిరీకరించడమైనది. 2003-04లో రూ.9 కోట్లు కేటాయించడమైనది.

## గోదావరి జలాల వినియోగ సంస్థ

తెలంగాణాలోని 7 వెనుకబడిన జిల్లాలు, ఉత్తరకోస్తా ఆంధ్ర ప్రాంతానికి చెందిన 3 జిల్లాల అభివృద్ధికి గోదావరి నదీ జలాలను పూర్తి స్థాయిలో వినియోగించడం కోసం గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

| | |
|---|---|
| గోదావరి నదీ జలాలలో మన రాష్ట్రానికి లభించే వాటా | ... 1480 టి.ఎం.సి.లు |
| ఇప్పటికే వినియోగిస్తున్నది ... | 745 టి.యం.సి.లు |
| నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు ... | 115 టి.యం.సి.లు |
| కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి ఇంకా లభించే జలాలు ... | 620 టి.యం.సి.లు |

## గోదావరి నదిపై దేవాదుల వద్ద ఎత్తిపోతల పథకం

కరీంనగర్, వరంగల్, నల్గొండ, మెదక్ జిల్లాలో 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించగల ఈ పథకం సర్వే పనుల కోసం రూ.4.50 కోట్లు పరిపాలనా ఆమోదం ఇవ్వడమైనది. సాంకేతిక నివేదిక కోసం మెస్సర్స్ వ్యాప్‌కాన్ సంస్థకు అప్పగించడమైనది. 2003-04కు రూ.50 కోట్లు కేటాయించబడినది.

## దుమ్ముగూడెం బహుళార్ధ సాధక ప్రాజెక్టు

ఖమ్మ జిల్లాలో 91,108 ఎకరాలకు నీరందించటంతో బాటు, 352 వాగావాట్ల విద్యుదుత్పత్తికి ఉద్దేశించిన ఈ పథకం ప్రాథమిక దశలో వుంది. 2003-04కు రూ.3 కోట్లు కేటాయించడమైనది.

## ఎల్లంపల్లి బ్యారేజి

కరీంనగర్ జిల్లాలో నిర్మాణం కానున్న ఈ ప్రాజెక్టు సర్వే పూర్తయి, సాంకేతిక నివేదిక పురోగతిలో ఉంది. 2003-04లో రూ.10 కోట్లు కేటాయించడమైనది.

## లెండి ప్రాజెక్టు

మహారాష్ట్రలో ఉన్న ఈ ప్రాజెక్టు నుండి కాలువల నిర్మాణం ద్వారా ఆంధ్రప్రదేశ్ నిజామాబాద్ జిల్లాలో 22 వేల ఎకరాలకు నీరందించడానికి ఈ పథకం ఉద్దేశింపబడినది. అంచనా వ్యయం రూ.275 కోట్లు 2003-04లో రూ. 8 కోట్లు కేటాయించడమైనది.





## పోలవరం ఎత్తిపోతల పథకం

తూర్పుగోదావరి జిల్లాలో ఈ పథకాన్ని ప్రతిపాదించడమైనది. సాగునీరు, త్రాగునీరు అందించే ఈ పథకం అంచనా రూ.330 కోట్లు, సాంకేతిక నివేదిక తయారీలో వున్నది. 2003-04లో 0.75 కోట్లు కేటాయించడమైనది.

## అలీసాగర్ ఎత్తిపోతల పథకం

నిజామాబాద్ జిల్లాలో 53,793 ఎకరాలు నిజాం సాగర్ ఆయకట్టు చివరి భూములకు నీరందించడానికి ఉద్దేశింపబడింది. రూ.108 కోట్ల అంచనాతో కేంద్ర జల సంఘం ఆమోదానికి పంపడమైనది. 2003-04లో రూ. 6 కోట్లు కేటాయించడమైనది.

## గుత్పా ఎత్తిపోతల పథకం

38,792 ఎకరాలు నిజాంసాగర్ ఆయకట్టు చిట్టచివరి భూములకు నీరందించడానికి ఉద్దేశింపబడింది. ఇఎంసి నివేదికలు తయారీలో ఉన్నవి. 2003-04లో రూ.6 కోట్లు కేటాయించడమైనది.

## ఇతర పథకములు : తెలుగు గంగ

కృష్ణానది వరద జలాలలో 29 టి.ఎం.సి.లు, పెన్నార్ వరద ప్రవాహం 30 టి.ఎం.సి. నీటిని వినియోగించి కర్నూలు జిల్లాలో 1.08 లక్షల ఎకరాలు, కడపలో 1.67 లక్షల ఎకరాలు, చిత్తూరులో 0.46 లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లా 2.54 లక్షల ఎకరాలు, మొత్తం 5.75 లక్షల ఎకరాలతో ఆరు తడి పంటలకు మరియు చెన్నై నగరానికి తాగునీరు అందించటానికి ఈ పథకం ఉద్దేశించబడింది. అంచనా రూ.2735 కోట్లు కాగా, మార్చి 2003 రూ.1542.32 కోట్లు ఖర్చుచేయడమైనది. 47,942 ఎకరాల సాగులోకి తేవడమైంది. 2003-04లో అదనంగా 1 లక్ష ఎకరాలకు నీరందించడానికి పనులు జరుగుతున్నాయి.

## ఎలిమినేటి మాధవరెడ్డి కాలువ (ఎస్.ఎల్.బి.సి.)

రెండు ఎత్తిపోతల పథకాలు గల ఈ ప్రాజెక్టు నల్గొండ జిల్లాలో ఎగువ కాలువ 2.2 లక్షల ఎకరాలకు దిగువ కాలువ 50 వేల ఎకరాలకు సాగు నీరందించటంతో బాటు 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాల ప్రజలకు మంచినీరు అందిస్తుంది. 1998-99 అంచనా రూ.1260 కోట్లు. 2003-04కు గాను రూ.80 కోట్లు కేటాయించడమైనది. ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

## నీలం సంజీవరెడ్డి సాగర్ (శ్రీశైలం డ్యాం)

1964లో పరిపాలన ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టు ప్రారంభం నుండి మార్చి 2003 వరకు రూ.639.05 కోట్లు ఖర్చు చేయడమైనది.

కుడివైపు పవర్ హౌస్ : 770 మెగావాట్ల విద్యుదుత్పాదక సామర్థ్యం గలది.

ఎడమవైపు పవర్ హౌస్ : 900 మెగావాట్ల సామర్థ్యం గలది. జెన్‌కో ద్వారా పనులు జరుగుతున్నాయి. 2003-04లో రూ.10 కోట్లు కేటాయించడమైనది.

## శ్రీరాంసాగర్ వరద కాలువ

కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాలలో 2.2 లోల ఎకరాలకు సాగు నీరందించడానికి వరద ప్రవాహ కాలువ పథకం రూపొందించబడింది. తాజా అంచనాలు రూ.3000 కోట్లకు కేంద్ర జల సంఘం ఆమోదం తెలిపింది. ఎఐబిపి లేదా విదేశీ సహాయం క్రింద నిధులను సమకూర్చుకోవడానికి ప్రతిపాదించడమైనది. 2003-04లో రూ.65 కోట్లు కేటాయింపబడినవి.

ఇంకనూ శ్రీరాంసాగర్ 2వ దశ, నిజాంసాగర్ ప్రాజెక్టు, సింగూరు ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, నెట్టెంపాడు వంశధార 1వ దశ, వంశధార 2వ దశ, చాగల్నాడు, తారకరామ కృష్ణవేణి, తుంగభద్ర హైలెవెల్.

2వ దశ, పులివెందుల బ్రాంచి కాలువ, రాజోలిబండ మళ్ళింపు, తుంగభద్ర దిగువ కాలువ ఆధునికీకరణ, గోస నది, డ్రెయిన్ కమ్ వేల్పూరు కాలువ, ప్రకాశం బ్యారేజి, కృష్ణా డెల్టా వ్యవస్థ ఆధునికీకరణ, గన్నవరం అక్విడెక్ట్, గోదావరి డెల్టా వ్యవస్థ, ఏలేరు రాజర్వాయరు ప్రాజెక్టు, శ్రీ గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకం, చిత్తూరు నీటి సరఫరా పథకం, పెన్నా నది కాలువ వ్యవస్థ పులిచింతల ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టు, సోమశిల స్వర్ణముఖి లింక్ కెనాల్, వెలిగొండ ప్రాజెక్టు, హంద్రి-నీవా

సుజల స్రవంతి పథకం, తోటపల్లి బ్యారేజి పథకం, గుండ్లకమ్మ రిజర్వాయరు, ఆంధ్ర ప్రాజెక్టు, బుగ్గవంక ప్రాజెక్టు, యోగివేమన రిజర్వాయరు పథకం, సూరంపాలెం రిజర్వాయరు ప్రాజెక్టు, జంఝావతి ప్రాజెక్టు, పెద్దేరు రిజర్వాయరు, సుద్దవాగు ప్రాజెక్టు, కొమరం భీమ్ ప్రాజెక్టు, భూపతిపాలెం రిజర్వాయరు, తారకరామ తీర్థ సాగరం రిజర్వాయర్ పథకం, సత్నాల ప్రాజెక్టు, కోయిల్ సాగర్ ఎత్తిపోతల సాగునీటి పథకం, సాదర్‌మట్ ఆనకట్ట, సాలివాగు ప్రాజెక్టు, గండిపాలెం రిజర్వాయరు ప్రాజెక్టు, బీమా ఎత్తిపోతల పథకం, సంగంబండ ప్రాజెక్టు వెలిగల్లు ప్రాజెక్టు, సుబ్బారెడ్డి సాగర్ ప్రాజెక్టు, రామప్ప సరస్సు, తాడిపూడి ఎత్తిపోతల పథకం, పాలెంవాగు ప్రాజెక్టు, గొల్లవాగు ప్రాజెక్టు, పెద్దవాగు ప్రాజెక్టు, పెద్దవాగు మళ్ళింపు పథకం - జగన్నాథ్‌పూర్, నీల్వాయి గ్రామం వద్ద పెద్దవాగు రిజర్వాయర్, రాలివాగు రిజర్వాయర్ పథకం ముత్తిడి వాగు రిజర్వాయర్, మోండికుంట వాగు రిజర్వాయరు, రాలివాగు ప్రాజెక్టు, ముసురుమిల్లి రిజర్వాయరు, పెద్దవాగు రిజర్వాయరు పథకం, బహుదా బ్యారేజి పథకం, ప్రాణహిత ప్రాజెక్టు వంటి పథకాలు, సర్వే చేయడం, పథకాలు రూపొందించడం, కేంద్ర జల సంఘం అనుమతులు పొందడం, నిధులు సమకూర్చుకోవడం కోసం ప్రతిపాదించడం, కార్యప్రణాళికలు చేయడం, అమలు చేయడం, పాక్షికంగా పనులు జరగడం లాంటి వివిధ దశలలో ఈ పథకాల పనులు కొనసాగుతున్నాయి.

## తెలంగాణ

మైనర్ ఇరిగేషన్ రంగంలో తెలంగాణా ప్రాంతంలో 140 కోట్ల రూపాయల వ్యయంతో 47,225 ఎకకాలకు నీరందించే విధంగా 45 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయి. ఇంతేకాక, 114.0 కోట్ల వ్యయంతో 51,000 ఎకరాలకు నీరందించేందుకు 37 పథకాలను రూపొందించడం జరిగినది. ఈ పనులు చేపట్టడానికి సిద్ధంగా వున్నాయి. ఇంకా 24 మైనర్ ఇరిగేషన్ పథకాలను గుర్తించారు. వీటిపై సమగ్ర పరిశీలన జరుగుతున్నది. 102.65 కోట్ల వ్యయంతో మొత్తం 1,54,500 ఎకరాల సాగునీటి సామర్థ్యం కలిగిన 2320, పాత మైనర్ ఇరిగేషన్ చెరువుల పనులను ప్రభుత్వం మంజూరు చేసినది. ఇందులో 1797 చెరువుల పనుల పూర్తయి 1,15,854 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది.

## రాయలసీమ

ఇదేవిధంగా రాయలసీమ ప్రాంతంలో 63,912 ఎకరాలకు నీరందించే 1007 మైనర్ ఇరిగేషన్ చెరువుల పునరుద్ధరణకు 61 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. 775 పనులు పూర్తయి, 49,481 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది. ఈ ప్రాంతంలో కొత్తగా 16860 ఎకరాల నీటిపారుదల సామర్థ్యంతో 29 మైనర్ ఇరిగేసన్ పనులు రూ.51.0 కోట్ల వ్యయంతో ప్రస్తుతం అమలు జరుగుతున్నాయి. కొత్తగా 20,700 ఎకరాల ఆయకట్టు ఏర్పాటుకు 62 కోట్లు వ్యయమయ్యే 14 పథకాలను గుర్తించడ ం జరిగింది. వీటిని త్వరలో చేపట్టనున్నది. ఇంకా 17 పథకాలను గుర్తించారు. వీటిపై పరిశీలన చేపడుతున్నారు.

## ఆంధ్ర ప్రాంతం

ఆంధ్ర ప్రాంతంలో 47.0 కోట్ల వ్యయంతో 15,693 ఎకరాలకు నీరందించే విధంగా 12 మైనర్ ఇరిగేషన్ పథకాలు అమలు జరుగుతున్నాయి. ఇంతేకాక 12.00 కోట్ల వ్యయంతో 3596 ఎకరాలకు నీరందించే విధంగా 7 పథకాలను చేపట్టాలని ప్రతిపాదించడం జరిగింది. ఇంకా 8 పథకాలను గుర్తించడం జరిగింది. వాటిపై పరిశీలన చేపట్టడం జరుగుతున్నది. 62.50 కోట్ల వ్యయంతో 1,02,000 ఎకరాలకు నీరందించే 1621 మైనర్ ఇరిగేషన్ పాత చెరువుల పునరుద్ధరణను ప్రభుత్వం మంజూరు చేసింది. 1223 చెరువుల పనులు పూర్తయి 77,000 ఎకరాల స్థిరీకరణ జరిగింది.

## గ్యాప్ ఆయకట్టు స్థిరీకరణ

ఏనాడో రాజుల కాలం నుండి నిన్న మొన్నటి వరకు త్రవ్వబడి చెరువులు, కాలువలు, మట్టిపూడికలలో నిండుతాయి ప్రభుత్వం ఈనాడు అట్టి పురాతన ప్రాజెక్టులు, చెరువులు, కాలువలలో పూడికలు తీయించడం, అవసరమైన మరమ్మతులు చేసి గ్యాప్ ఆయకట్టు భూములకు తిరిగి సాగునీటి సదుపాయం కల్పించే కార్యక్రమం ముమ్మరంగా చేపట్టడమైనది.





## స్థిరీకరింపబడిన గ్యాప్ ఆయకట్టు

| | | |
|---|---|---|
| 1. | తెలంగాణా జిల్లాలు : | 11.860 లక్షల ఎకరాలు |
| 2. | రాయలసీమ జిల్లాలు : | 2.320 లక్షల ఎకరాలు |
| 3. | ఆంధ్ర ప్రాంత జిల్లాలు: | 3.410 లక్షల ఎకరాలు |
| | **మొత్తం** : | **17.590 లక్షల ఎకరాలు** |

## సంస్కరణలు

నీటిపారుదల ప్రాజెక్టులపై అజమాయిషీ రైతులకు కట్టబెడుతూ సంస్థాగతంగా ఎన్నో సంస్కరణలు చేపట్టడం జరిగింది. దేశలోనే మొట్టమొదటి సారిగా ఇందుకోసం ఒక చట్టాన్ని ఎ.పి.ఎఫ్.ఎం.ఐ.ఎస్. తెచ్చిన రాష్ట్రం మనదే. 10,292 నీటి వినియోగ సంఘాలకు (డబ్ల్యు.యు.ఎ.) ఎన్నికలు నిర్వహించడమైనది. జూన్ 2003 నిర్వహించ తలపెట్టిన నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల కోసం అవసరమైన ప్రాథమిక చర్యలు పూర్తిచేయబడినవి.

### కొత్తగా కల్పించిన నీటిపారుదల సామర్థ్యం గ్యాప్ ఆయకట్టు స్థిరీకరణ వివరాలు 1994-2002

| క్ర.సం. | ప్రాజెక్టు పేరు | కల్పించిన నీటిపారుదల సామర్థ్యం - ఎకరాలలో | స్థిరీకరించిన గ్యాప్ ఆయకట్టు-ఎకరాలలో |
|---|---|---|---|
| 1. | తెలుగుగంగ ప్రాజెక్టు | 34942 | - |
| 2. | చెయ్యేరు ప్రాజెక్టు | 8000 | - |
| 3. | బుగ్గవంక | 4800 | - |
| 4. | వరదరాజస్వామి గుడి ప్రాజెక్టు | 13200 | - |
| 5. | మద్దిలేరు | 4500 | - |
| 6. | ఎం.ఐ. స్కీమ్స్ | 34542 | 61658 |
| 7. | కె.సి. కెనాల్ ఆధునీకరణ | - | 31000 |
| 8. | టి.బి.పి.హెచ్.ఎల్.సి. | - | 23000 |
| 9. | టి.బి.పి.ఎల్.ఎల్.సి. | - | 16000 |
| 10. | మీడియం ఇరిగేషన్ | - | 51676 |
| | **మొత్తం** | **99984** | **183334** |

# మైక్రో ఇరిగేషన్

సాంప్రదాయక పద్ధతిలో జరిగే వ్యవసాయం వల్ల కొన్ని అవాంఛనీయమైన పరిణామాలు ఎదురయ్యాయి. ఒకవైపు జనాభా పెరుగుతుండగా, సహజ వనరులు తగ్గిపోతున్నాయి. భూమి, నీరుల తలసరి లభ్యత తగ్గుతోంది. వివిధ రంగాల మధ్య నీటి కోసం పోటీ నానాటికీ తీవ్రమవుతోంది. భూగర్భ జలాలను అధికంగా వాడటం వల్ల భూగర్భ జలమట్టం తగ్గిపోతుంది. వ్యవసాయంలో రసాయనిక మందుల వాడకం వల్ల భూగర్భజలాల నాణ్యత క్షీణించటమే కాక, కలుషితమవుతున్నాయి.

- ఈ పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవటం ప్రాధాన్యతాంశంగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించింది.



- డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం), స్ప్రింక్లర్ ఇరిగేషన్ (తుంపర సేద్యం), మైక్రో స్ప్రే (సూక్ష్మ జల్లు) మొదలైన పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయటాన్ని ప్రోత్సహించడమే మినీ ఇరిగేషన్ ప్రాజెక్టు.
- ఈ ప్రాజెక్టు వల్ల నీటిని పొదుపుగా వాడుకోవడానికి, విద్యుత్‌ను కూడా పొదుపు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది.
- నీటిని జాగ్రత్తగా వాడుకున్నందువల్ల పర్యావరణ పరిరక్షణకు కూడా దోహద పడుతుంది.
- రాష్ట్రంలోని ఆయకట్టు పరిధిలోకి రాని అన్ని మండలాలలో ఈ ప్రాజెక్టును అమలు చేస్తారు.
- ఈ ప్రాజెక్టు కింద ప్రయోజనం పొందాలంటే రైతులు విద్యుత్ కనెక్షన్, నీటి వనరులు కలిగి ఉండాలి.
- ఈ ప్రాజెక్టు మొదటిదశలో 2.5 లక్షల హెక్టార్లలో అమలు చేస్తారు.
- ఈ ప్రాజెక్టు కోసం రూ.1120 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.
- ప్రభుత్వం 50 శాతం సబ్సిడీగా ఇస్తుంది. రైతులు సొంతంగా కాని, బ్యాంకు రుణంగా కాని, మిగిలిన 50 శాతం వ్యయం భరించాలి.
- ఈ ప్రాజెక్టులో పాల్గొనేందుకు అన్ని ప్రధాన డ్రిప్ ఇరిగేషన్ కంపెనీలకు అనుమతి ఇస్తారు.

# వ్యవసాయం

★ ఫలించిన నూతన వ్యవసాయ విధానం
★ 3.78 లక్షల రైతులకు శిక్షణ
★ గ్రామ గ్రామాన 'రైతుమిత్ర'
★ 'తేజ' టి.వి.లో 'రైతుమిత్ర'
★ కళకళలాడుతున్న 'ఉద్యాన వనాలు'
★ కోళ్ళపరిశ్రమలో అగ్రస్థానం
★ మత్స్య పరిశ్రమకు మహర్దశ.



మన ఆర్థిక ప్రగతిలో కీలకపాత్ర వహిస్తున్న వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యాన్ని, ప్రాముఖ్యాన్ని కల్పిస్తున్నది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తులను పెంచుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది. అందుకే దేశానికి వెన్నెముక అయిన రైతన్న సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టింది. నూతన వ్యవసాయ విధానంతో పాటు పలు విప్లవాత్మక పరిణామాలు ఎన్నో ఇటీవల కాలంలో చోటుచేసుకున్నాయి. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న కరవును దృష్టిలో ఉంచుకొని కూడా ప్రభుత్వం పలు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టింది.

- 2002-2003లో 104.86 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేయాలని అంచనా వేయడం జరిగింది.
- 2003-2004 సంవత్సరంలో 147.33 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది.
- 50962 క్వింటాళ్ళు పచ్చరొట్ట విత్తనాలను 50 శాతం సబ్సిడీపై సరఫరా చేయడమైంది.





- 2.89 లక్షల మంది రైతులను వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా మరియు రైతు శిక్షణ కేంద్రం ద్వారా వివిధ అంశాలపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది.
- 25,030 'రైతుమిత్ర' సంఘాలను అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయడమైనది.
- ఏప్రిల్ 21 నుంచి 28 వరకు భూసార పరీక్షా వారోత్సవాలు నిర్వహించి, 2,40,162 మట్టి నమూనాలను సేకరించడం జరిగింది.
- 2003-2004 సంవత్సరానికి టర్మ్‌లోను రూ.1515 కోట్లు గాను, పంట రుణం రూ.9667 కోట్లు గాను నిర్ధారించడమైనది.
- 2002 ఖరీఫ్ కాలంలో 7.80 లక్షల టన్నుల ఎరువులను, రబీ కాలంలో 8.87 లక్షల టన్నుల ఎరువులను పంపిణీ చేయడం జరిగింది.
- రూ.878.12 లక్షలతో 47390 వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై సరఫరా చేశారు.
- ప్రతి జిల్లాలో 2 చొప్పున వ్యవసాయ సలహా కేంద్రాలను ప్రారంభిస్తున్నారు.
- 'తేజ' టి.వి.లో ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు 'రైతుమిత్ర' కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్నారు.
- 2002-2003 సంవత్సరంలో కరువు నివారణ పథకం కింద ప్రత్యామ్నాయ పంటగా 50 శాతం సబ్సిడీ కింద 29.77 కోట్ల రూపాయలు, 1,81,442 క్వింటాళ్ళ విత్తనాలు, 8.03 లక్షల హెక్టార్లకు సరఫరా చేశారు.
- వరికి బదులుగా పంటల మార్పిడి పథకం కింద 1.57 కోట్ల రూపాయలు, 50 శాతం సబ్సిడీ కింద 13,015 క్వింటాళ్ళ విత్తనాలను 53,345 హెక్టార్లకు సరఫరా చేయడమైనది.

## కనీస మద్దతు ధరలు

- రైతులకు కనీస మద్దతు ధరలు అందించే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది.
- 1990-91లో 33.22 లక్షల టన్నుల బియ్యం సేకరించగా 2000-2001 సంవత్సరంలో గతంలో ఎన్నడూ లేనంత స్థాయిలో 71.22 లక్షల టన్నుల బియ్యం సేకరించారు.
- కామన్ వెరైటీ క్వింటాలుకు 530 రూపాయలు కాగా, గ్రేడ్-ఎ క్వింటాలుకు 560 రూపాయలు.
- ఎఫ్.సి.ఐ., రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, మార్కెఫెడ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 348 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు.
- రైతులు మద్దతు ధర పొందేందుకు ఎఫ్.సి.ఐ. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థలు వేలం పాటలో పాల్గొనేలా చర్యలు తీసుకున్నారు.
- ఎఫ్.ఎ.క్యూ.కి అనుగుణంగా లేని ధాన్యాన్ని మిల్లర్లు తిరస్కరించకుండా వేల్యూకట్‌తో అంగీకరించేలా ఉత్తర్వులు జారీచేశారు.
- ఎఫ్.ఎ.క్యూ. ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనవలసిందిగా ఆదేశాలిచ్చారు. అలా చేయని వారిపై ఎ.పి. రైస్ ప్రొక్యూర్‌మెంట్ ఆర్డర్ (1984) కింద బ్లాక్ లిస్టింగ్ లాంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశించారు.
- రాష్ట్రంలో పొగాకు నిల్వలు పేరుకుపోగా, 'పొగాకు క్రాప్ హాలిడే' ప్రకటించి పొగాకు మార్కెట్ సంక్షోభాన్ని నివారించడం జరిగింది.
- మార్కెటింగ్ శాఖ పరిశోధన, అనాలిసిస్ విభాగాలు ప్రతిరోజూ 225 మార్కెట్ కేంద్రాల నుంచి ధాన్యం ధరను మానిటరింగ్ చేస్తాయి.

## 'రైతుబంధు' పథకం

- మార్కెట్లో ధర తక్కువగా ఉన్నప్పుడు పంటలు అమ్ముకొని నష్టపోకుండా కొంత కాలం నిల్వ ఉంచి, ఆశించిన ధర వచ్చినప్పుడు అమ్ముకొని లాభం పొందవచ్చు.

- మార్కెట్ కమిటీ గోదాములో పంటలను నిల్వ ఉంచి వాటి విలువలో 75 శాతం మొత్తాన్ని 50,000 రూపాయల గరిష్ఠ పరిమితికి లోబడి రుణం పొందవచ్చును.
- రైతులు నిల్వఉంచిన పంటలకు పూర్తి భద్రతతోపాటు బీమా సౌకర్యం కూడా కల్పిస్తారు. పంటలను మొదటి 90 రోజుల దాకా తీసికున్న ఋణంపై ఎలాంటి వడ్డీ లేకుండా నిల్వ ఉంచవచ్చు. అప్పటికే సరైన ధర రాకపోతే రైతుల అభ్యర్థన మేరకు మరో 90 రోజుల దాకా కూడా నిల్వ ఉంచుకునే సౌకర్యం ఉంది.
- కనీస మద్దతు ధరతో లేదా కట్స్‌తో ధాన్యం కొనుగోలు చేసేందుకు పౌర సరఫరాల శాఖ అదనపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుంది.
- రైతు సంక్షేమానికి అహర్నిశలు కృషిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రమకు తగిన ప్రతిఫలం అందించే విషయానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నది. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయం.

## రైతు బజార్లు

- మధ్యవర్తులను, దళారులను తొలగించి అటు పండించే రైతుకు, ఇటు వినియోగదారునికి ప్రయోజనం చేకూర్చే వినూత్న ప్రయోగమే 'రైతుబజార్'.
- కాయగూరలు, పండ్లు, పూలు పండించే రైతులకు గిట్టుబాటు ధరలు అందుబాటులో ఉండేలా చూడడమే 'రైతుబజార్' ముఖ్య ఉద్దేశ్యం.
- రాష్ట్రంలో రైతుబజార్లు ఘన విజయం సాధించాయి.
- ఈ కొత్త విధానంతో రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతులు లభించాయి.
- మార్కెట్ ధరల కంటే 15-20 శాతం అధిక ఆదాయం రైతులకు లభిస్తోంది.
- అదేవిధంగా 20-25 శాతం తక్కువ ధరకు వినియోగదారునికి సరుకులు లభిస్తున్నాయి.
- రాష్ట్రం మొత్తం మీద 107 రైతుబజార్లు ఏర్పాటయ్యాయి.
- 58 పురపాలక సంఘాలలో, 7 నగర పాలక సంస్థల పరిధిలో 'రైతుబజార్లు' ఏర్పాటు చేశారు.

## ప్రగతి పథంలో ఉద్యాన వనాలు

- 1995-96 సంవత్సరంలో 11.00 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఉద్యానపంటల విస్తీర్ణం 2002-03 సంవత్సరానికల్లా 14.85 లక్షల విస్తీర్ణానికి చేరుకుంది.
- రైతులను హైబ్రిడ్ కూరగాయల పెంపకంలో ప్రోత్సహించి 2002-03 సంవత్సరంలో 35 వేల హెక్టార్లలో ప్రభుత్వ రాయితీలతో సాగుచేయడం జరిగింది.
- 1995-96లో 15 వేల హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఆయిల్‌పామ్ తోటలు 2002-03 సంవత్సరానికల్లా 35 వేల హెక్టార్ల విస్తీర్ణంలో సాగుచేసి దేశంలోనే మన రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది.
- హైదరాబాద్ నుంచి 2002-03 సంవత్సరంలో 1800 టన్నుల ద్రాక్ష ఎగుమతిచేసి 100 శాతం అభివృద్ధి సాధించాము.







- సిబ్బంది రైతులకు శిక్షణ ఇచ్చేందుకు హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లో ఉద్యానసాగు శిక్షణా సంస్థ ఏర్పాటుచేసి ఇప్పటివరకు 2000 మంది రైతులకు మరియు 325 సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది.
- 27 లక్షల రూపాయల ఖర్చుతో హైదరాబాద్‌లో అత్యాధునిక పుట్టగొడుగుల ప్రయోగశాల ఏర్పాటు చేయడం జరిగింది. మిర్చి పంట కోసం గుంటూరులో వ్యవసాయ ఎగుమతి జోన్ ఏర్పాటుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.
- వినియోగదారులు మరియు ఉత్పత్తిదార్ల ప్రయోజనం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 102 రైతుబజార్లు పనిచేస్తున్నాము.
- 2002-03 సంవత్సరంలో ప్రయోగాత్మకంగా 42 యూనిట్లతో గ్రీన్‌హౌస్‌లలో పూల పెంపకం విజయవంతంగా చేపట్టి పూల పరిశ్రమను ప్రోత్సహించడం జరిగింది.
- ఇప్పటివరకు 70 వేల హెక్టార్లను డ్రిప్ ఇరిగేషన్ క్రింద తీసుకురావడం జరిగింది. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ క్రింద మరో 65 వేల హెక్టార్లను తీసుకురావడానికి కృషి జరుగుతుంది.

## పశుగణాభివృద్ధి



★ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశువుల పెంపకం అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.
★ గ్రామాలలో వ్యవసాయేతర వృత్తులలో పశుపోషణ అగ్రస్థానం వహిస్తోంది.
★ కోళ్ళ పరిశ్రమలో మన రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది.
★ పాల ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశంలో ఐదవ స్థానంలో ఉంది.
★ 2000-2001 సంవత్సరంలో 11,800 మిలియన్ల గుడ్లు ఉత్పత్తి చేసి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.
★ పశువులకు కృత్రిమ గర్భధారణ సౌకర్యం 2000-2001 సంవత్సరంలో 28 శాతం వరకు అందించడమైనది.
★ 1999 గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 106.02 లక్షల తెల్లజాతి పశువులు, 96.58 లక్షల గేదె జాతి పశువులు, 97.43 లక్షల గొర్రెలు, 52.13 లక్షల మేకలు, 633.96 లక్షల కోళ్ళు మరియు 26.15 లక్షల ఇతర రకాలైన పశువులు ఉన్నాయి.

## 'చేపల పెంపకం'లో ముందంజ

- మత్స్యపరిశ్రమ విజన్ -2020లో ఒక గ్రోత్ ఇంజన్‌గా గుర్తింపబడి 10 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యముగా నిర్ణయించడమైనది. చేపల/రొయ్యల ఉత్పత్తి 3.83 లక్షల టన్నుల నుండి (1995-96) నుండి 8.66 లక్షల టన్నులకు (2002-2003)కు పెరిగింది.
- మన రాష్ట్రము ఉప్పు నీటి మరియు మంచినీటి రొయ్యల ఉత్పత్తిలో ప్రథమ స్థానములోను, మంచినీటి చేపల ఉత్పత్తిలో ద్వితీయ స్థానములోను ఉన్నది.
- మత్స్య పరిశ్రమ జి.ఎస్.డి.పి.లో 2.47% వాటా కలిగి యుంది. రాష్ట్రం నుండి రూ.2400 కోట్ల విలువ గల సముద్ర ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నవి. ఇది దేశ మత్స్య ఎగుమతులలో 40%.
- రాష్ట్ర తీర ప్రాంతాలలో మత్స్యకారులకు సమాచార వ్యవస్థ నేర్పరచుటకు 12 షోర్ స్టేషన్లు నెలకొల్పబడినవి. మత్స్యకారులకు 745 వి.హెచ్.ఎఫ్. సెట్లు సరఫరా చేయబడినవి. ఇవి తుఫాను సమాచారాన్ని చేపల లభ్యతను తెలియజేయడానికి ఉపయోగపడుచున్నవి.

◆ మత్స్యకారులకు 32,260 గృహాలు మంజూరు చేయగా అందులో 19,309 గృహాలు పూర్తి చేయబడినవి.

### వ్యవసాయ రంగానికి బ్యాంకు రుణాల చెల్లింపు

(కోట్ల రూపాయలలో)

| | 1999-2000 | 2000-2001 | 2001-2002 | 2002-2003 |
|---|---|---|---|---|
| లక్ష్యం | 5697 | 6404 | 9500 | 10925 |
| సాధించినది | 5249 | 4871 | 7285 | 5620 |
| శాతం | 92.13% | 76.06% | 76.68% | 51.44% |

◆ ప్రాధాన్యతా రంగాలకు రుణాల లక్ష్యం : 40%

◆ వ్యవసాయ రంగానికి రుణాల లక్ష్యం : 18%

### వ్యవసాయ విద్యుత్ ఛార్జీలు

| రాష్ట్రము | పైసలు / కె.డబ్ల్యు.హెచ్. | రాష్ట్రము | పైసలు / కె.డబ్ల్యు.హెచ్. |
|---|---|---|---|
| కర్ణాటక | 38.80 | కేరళ | 67.10 |
| మహారాష్ట్ర | 82.28 | రాజస్థాన్ | 46.33 |
| పశ్చిమ బెంగాల్ | 91.86 | ఇండియా మొత్తం | 41.54 |
| ఆంధ్రప్రదేశ్ | 35.00 | | |

## అడవుల అభివృద్ధికి 'రక్షణ కవచం'

★ అడవుల అభివృద్ధిలో రికార్డు
★ వన సంరక్షణ సమితుల ద్వారా అటవీ అభివృద్ధి
★ రూ. 600 కోట్లతో అడవుల అభివృద్ధి ప్రణాళిక

అడవుల పరిరక్షణకు ప్రభుత్వం కంకణబద్ధమైంది. ఇందుకోసం అనేక పథకాలు చేపట్టింది. అడవులను విచక్షణా రహితంగా నరికివేయడంతో అది ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై జీవన ప్రమాణాలపై దుష్ఫలితాలు కనబరుస్తున్నదని గ్రహించిన ప్రభుత్వం అడవుల విస్తీర్ణాన్ని పెంచడానికి అనేక చర్యలు చేపట్టింది. అటవీ ప్రాంతాల పరిసరాల్లో నివసించే గ్రామాల ప్రజల సహకారంతో అటవీ సంరక్షణకు ప్రయత్నిస్తున్నది. రాష్ట్రంలోని 64 లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతం రక్షణకు ప్రపంచ బ్యాంకు సహాయం కూడా తీసుకుంటున్నది.

◆ రాష్ట్రంలో అటవీ అభివృద్ధి కార్యక్రమం అనేక రెట్లు పెరిగింది. 1995లో రూ.10 కోట్లుగా ఉన్న బడ్జెట్‌ను 2002-03లో రూ.26216.09 లక్షలకు పెంచడం జరిగింది.
◆ 1995లో 10,000 హెక్టార్లలో అటవీ పెంపకం ఉండగా, ఇప్పుడది 17.36 లక్షల హెక్టార్లకు పెరిగింది.
◆ వనసంరక్షణ సమితుల్లోని సభ్యులకు శాస్త్రీయమైన శిక్షణ ఇవ్వడం కోసం 1500 పైగా శిక్షణా తరగతుల నిర్వహణ.
◆ 1995లో లక్ష హెక్టార్ల అటవీ సంరక్షణ ప్రాంతం ఉండగా 1999 నాటికి 16.65 లక్షల హెక్టార్లకు పెరిగింది.
◆ ఉమ్మడి అటవీ యాజమాన్యం కింద 17.36 లక్షల హెక్టార్లలో వనసంరక్షణ సమితులు ద్వారా అటవీ అభివృద్ధి.
◆ 21 అభయారణ్యాలు, 4 జాతీయ పార్కులు, 1300 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు.





◆ వన్యప్రాణుల నేరాలకు సంబంధించిన సమాచారం అందిస్తే రూ.500 నుండి రూ.10,000 వరకు రివార్డు.
◆ బీడీ ఆకుల సేకరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఏడాది ఏప్రిల్, మే నెలల్లో 125 లక్షల వరకు పని దినాల కల్పన.

### జీవావరణ పరిరక్షణ

◆ జీవావరణ పరిరక్షణ కోసం 223 జీవావరణ అభివృద్ధి కమిటీల ఏర్పాటు. ఈ కమిటీలు తమ గ్రామ పరిధిలో అటవీ ప్రాంత సంరక్షణకు పాటుపడుతుంది.
◆ అడవుల సంరక్షణ కోసం రేంజి స్థాయి వరకూ సమాచారాన్ని కంప్యూటరీకరించారు.

## ప్రగతి పథాన పారిశ్రామికాభివృద్ధి

★ విదేశీ పెట్టుబడుల వెల్లువ
★ సాఫ్ట్‌వేర్ రంగంలో అంతర్జాతీయ స్థాయి
★ కొత్త పరిశ్రమలకు ప్రోత్సాహం
★ ఊహించని వేగంతో పారిశ్రామిక ప్రగతి
★ పెట్టుబడులకు అనువైన ప్రదేశం
★ 2,934 పరిశ్రమలకు అనుమతి

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి ప్రగతి పథంలో సాగుతున్నది. 'ఎఫ్.ఐ.సి.సి.ఐ. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2002' సర్వే దేశం మొత్తంలో పెట్టుబడులకు అత్యంత అనువైన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో ఉంది. ఒకప్పుడు 22వ స్థానంలో ఉన్న రాష్ట్రం మూడవ స్థానానికి చేరుకోవడం వెనుక ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణం. అదేవిధంగా ప్రస్తుతం అమలులో ఉన్న వివిధ ప్రాజెక్టులలో పెట్టుబడులకు సంబంధించి గుజరాత్ తర్వాత ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో ఉంది.

అదేవిధంగా విదేశీ పెట్టుబడులకు సంబంధించి ప్రతిపాదనలు అందుకున్న రాష్ట్రాలలో మహారాష్ట్ర, గుజరాత్ తర్వాత ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో ఉంది. వంద శాతం ఎగుమతులకు ఉద్దేశించిన యూనిట్ల విషయంలో ఆంధ్రప్రదేశ్ నాల్గవ స్థానం మరియు పెట్టుబడుల విషయంలో ఆంధ్రప్రదేశ్‌ది రెండవ స్థానం. పెట్టుబడులు పెట్టడానికి అనువైన వాతావరణాన్ని కల్పించడం వల్లనే రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి వేగం పుంజుకున్నదని చెప్పవచ్చు. రాష్ట్రంలోని హైటెక్ సిటీలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి.

## పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతి

◆ 1990-91 నుండి 1994-95 ఏప్రిల్ మధ్యకాలంలో రూ.38,654 కోట్ల పెట్టుబడితో పారిశ్రామిక ప్రతిపాదనలకు అనుమతి ఇవ్వగా, 1995 ఏప్రిల్ నుంచి 2003 మార్చి వరకు రూ.1,36,417 కోట్ల పెట్టుబడులతో 3,240 పరిశ్రమలకు అనుమతి లభించింది.
◆ 2003 మార్చి 31 నాటికి 7,575.87 కోట్ల పెట్టుబడితో 4,09,858 చిన్నతరహా పరిశ్రమల స్థాపన.
◆ మహారాష్ట్ర, గుజరాత్‌ల తర్వాత 1,35,405 కోట్ల రూపాయల పెట్టుబడులతో దేశంలో మూడవ స్థానంలో ఉంది.
◆ 100 కోట్ల పైబడిన 59 ప్రాజెక్టుల స్థాపనకు 99,085 కోట్లు, 25 కోట్ల నుండి 100 కోట్ల పెట్టుబడితో 143 ప్రాజెక్టుల కోసం 7,041 కోట్ల ప్రతిపాదనలు; 1,934 ఇతర ప్రాజెక్టులకై 9,655 కోట్ల విలువగల ప్రతిపాదనలు రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుకు అద్దంపడుతున్నాయి.

- రూ.8,151 కోట్ల పెట్టుబడితో స్థాపించిన 27 మెగా ప్రాజెక్ట్‌లు వాణిజ్య ఉత్పత్తులు ప్రారంభించాయి. 1,244 కోట్లతో 3 మెగా ప్రాజెక్ట్‌లు ఉత్పత్తి ప్రారంభించడానికి సిద్ధంగా వున్నాయి. 1,889 ఇతర ప్రాజెక్టులు 12,786 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తి ప్రారంభించినవి.
- 1991-95 మధ్యకాలంలో విదేశీ ఈక్విటీలో 46 యూనిట్లుండగా, 1996-2002 మధ్యకాలంలో 3,929 కోట్ల ఈక్విటీతో 250 యూనిట్ల స్థాపన.

## సింగిల్ విండో

పరిశ్రమలు నెలకొల్పడంలో ఔత్సాహికులైన పారిశ్రామిక వేత్తలకు సహకరించేందుకు ప్రభుత్వం 1993లో సింగిల్ విండో స్కీంను ప్రవేశపెట్టింది. అయితే, ఈ పథకాన్ని పారిశ్రామిక వేత్తలకు ఎక్కువగా ఉపయోగపడకపోవడంతో నూతన పారిశ్రామిక విధానంలో ప్రతిపాదించిన ప్రకారం సింగిల్ విండో చట్టం నెం.17/2002 ప్రవేశపెట్టడం జరిగింది. ఈ చట్టం ప్రకారం పరిశ్రమలకు సంబంధించిన అన్ని అప్రూవల్స్ కొరకు ప్రతిపాదనలు తప్పనిసరిగా నోడల్ ఏజెన్సీ ద్వారానే దాఖలు చేయాలి.

## పారిశ్రామిక రంగం

- 'ఎఫ్.ఐ.సి.సి.ఐ. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు - 2002' సర్వే ప్రకారం దేశం మొత్తంలో పెట్టుబడులకు అత్యంత అనువైన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో వుంది.
- ప్రస్తుతం అమలులో వున్న వివిధ ప్రాజెక్టులలో పెట్టుబడులకు సంబంధించి గుజరాత్ తర్వాత ఆంధ్రప్రదేశ్ రెండవస్థానం ఆక్రమిస్తున్నది.

### ఇండియాలో స్వదేశీ - విదేశీ పెట్టుబడులు

| రాష్ట్రాలు | ప్రస్తుతం అమలులో వున్న ప్రాజెక్టులలో పెట్టుబడులు (2000-01 జి.ఎస్.డి.పి.లో ఎంత శాతం) |
|---|---|
| గుజరాత్ | 75% |
| ఆంధ్రప్రదేశ్ | 47% |
| తమిళనాడు | 39% |
| కర్ణాటక | 38% |
| మహారాష్ట్ర | 37% |
| మధ్యప్రదేశ్ | 35% |
| రాజస్థాన్ | 32% |
| బీహార్ | 28% |
| ఉత్తరప్రదేశ్ | 23% |
| పశ్చిమ బెంగాల్ | 14% |
| కర్ణాటక | 11% |

- విదేశీ పెట్టుబడులకు సంబంధించి ప్రతిపాదనలు అందుకున్న రాష్ట్రాలలో మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు, ఢిల్లీ తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆరవ స్థానం ఆక్రమిస్తున్నది.





- 100 శాతం ఎగుమతులకు ఉద్దేశించిన యూనిట్ల విషయంలో ఆంధ్రప్రదేశ్‌ది నాల్గవ స్థానం (మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ తర్వాత). పెట్టుబడుల విషయంలో ఆంధ్రప్రదేశ్‌ది రెండవ స్థానం (తమిళనాడు తర్వాత).
- రాష్ట్రాల వారీగా 100 శాతం ఎగుమతులకు ఉద్దేశించిన యూనిట్ల (ఇ.ఓ.యు) వివరాలు (ఆగస్టు 1991 - డిసెంబర్ 2002 వరకు)


| రాష్ట్రం | పెట్టుబడి (రూ. కోట్లలో) | యూనిట్ల సంఖ్య | పెట్టుబడి విలువలో శాతం | మొత్తం ఇ.ఓ.యులలో శాతం |
|---|---|---|---|---|
| మహారాష్ట్ర | 7589 | 571 | 10.81 | 15.39 |
| తమిళనాడు | 9978 | 547 | 14.22 | 14.74 |
| గుజరాత్ | 8356 | 458 | 11.91 | 12.34 |
| ఆంధ్రప్రదేశ్ | 9594 | 404 | 13.67 | 10.89 |
| కర్ణాటక | 3652 | 376 | 5.20 | 10.13 |
| హర్యానా | 1965 | 206 | 2.80 | 5.55 |
| ఉత్తరప్రదేశ్ | 1765 | 190 | 2.52 | 5.12 |
| రాజస్థాన్ | 2515 | 205 | 3.58 | 5.52 |
| మధ్యప్రదేశ్ | 5106 | 108 | 7.28 | 2.91 |
| పంజాబ్ | 3345 | 128 | 4.77 | 3.45 |
| పశ్చిమ బెంగాల్ | 2862 | 98 | 4.08 | 2.64 |
| కేరళ | 906 | 72 | 1.29 | 1.94 |
| ఒరిస్సా | 8139 | 41 | 11.60 | 1.10 |
| బీహార్ | 16 | 4 | 0.02 | 0.11 |

### పారిశ్రామిక పెట్టుబడులు కావాలనుకుంటున్న రాష్ట్రాలు

| | ఆంధ్రప్రదేశ్ | మహారాష్ట్ర | కర్ణాటక | తమిళనాడు | హిమాచల్ ప్రదేశ్ |
|---|---|---|---|---|---|
| రాజకీయ సుస్థిరత | 7 | 5 | 6 | 4 | 6 |
| వ్యాపారపరంగా స్పందన | 7 | 7 | 5 | 6 | 3 |
| ముడిసరుకులు | 7 | 7 | 6 | 6 | 3 |
| వాతావరణం | 7 | 5 | 6 | 3 | 6 |
| ప్రాథమిక వనరులు | 6 | 7 | 6 | 6 | 3 |
| మార్కెట్ సేవలు | 6 | 7 | 5 | 5 | 2 |
| పారిశ్రామిక కార్మికులు | 6 | 5 | 5 | 4 | 5 |
| రాష్ట్రాల ప్రోత్సాహకాలు | 7 | 6 | 5 | 6 | 4 |
| వ్యాపార వ్యయం | 7 | 2 | 5 | 6 | 5 |
| జీవన నాణ్యత | 6 | 6 | 6 | 6 | 3 |
| మొత్తం | 66 | 57 | 55 | 52 | 40 |

# పర్యాటకుల 'స్వర్గధామం'

- పర్యాటకుల కలల తీరంగా, స్వర్గధామంగా విలసిల్లుతూ విస్తరిస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో ఈ రంగం అభివృద్ధికి, మౌలిక సదుపాయాలు కీలకమని భావించిన ప్రభుత్వం పెక్కు చర్యలు చేపట్టింది.
- రాజధాని హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగు ప్రాధాన్యమిచ్చి సత్వర చర్యలు తీసుకుంటున్నది.
- పర్యాటక శాఖ ఆధీనంలోని అన్ని ప్రముఖ పర్యాటక కేంద్రాలలో వసతి, భోజన సదుపాయాలతో పాటు ఇతరేతర మౌలిక సదుపాయాలను సమకూర్చడం జరిగింది.
- కొన్ని ప్రాంతాల్లో ఆధునిక బార్లు, రెస్టారెంట్లు వుండగా, పర్యాటకుల ఆసక్తి దృష్ట్యా కొన్ని ప్రాంతాల్లో కేవలం శాఖాహార హోటళ్ళు ఏర్పాటు చేశారు.
- పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే దిశలో భాగంగా కొన్ని ప్రైవేటు సంస్థలను కూడా ప్రోత్సహించడం జరుగుతోంది.
- ఫలితంగా రాజధాని హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆధునిక రిసార్టులు నెలకొంటున్నాయి. ఇంకా తూర్పుతీర ప్రాంతంలో అనేక అందమైన బీచ్‌లు రూపుదిద్దుకుంటున్నాయి.
- వివిధ వర్గాల వారికి అందుబాటులో వుండే విధంగా 24 కేంద్రాలలో 'పున్నమి', రెండు 'బాటసారి', పది పొంగలి హోటళ్ళను, రెస్టారెంట్‌లను నిర్వహిస్తున్నారు.



- పర్యాటకులను ఆకర్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకూ, కేంద్ర ప్రభుత్వానికి దీటుగా పలు చర్యలు తీసుకుంటున్నది.
- మాదాపూర్ నందలి శిల్పారామంలో 2500 సీట్ల గల ఒక మల్టీపర్పస్ ఆడిటోరియంను, కన్‌వెన్షన్స్, కాన్ఫరెన్స్ మరియు మీటింగుల నిమిత్తము నిర్మించడమైనది.
- హైదరాబాద్‌లోని శిల్పారామం వలే తిరుపతి పట్టణము నందు ఒక హస్తకళారామము అభివృద్ధి కావింపబడినది.
- చార్మినార్ పరిసర ప్రాంతములను అభివృద్ధిపరచుటకు, పెడెస్ట్రియనైజేషన్ ఆఫ్ చార్మినార్ అను బృహత్తర పథకం ప్రారంభించి అభివృద్ధి పనుల కొనసాగుచున్నవి.
- రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఎయిర్ షోను 2001లో మరియు 2003లో విజయవంతంగా నిర్వహించబడింది.
- పర్యాటకులను విశేషంగా ఆకర్షించుటకుగాను, అనేక ఫెస్టివల్స్‌ను నిర్వహించటం జరుగుతోంది.
- పర్యాటకుల సౌకర్యార్థం పేయింగ్ గెస్ట్ అకామిడేషన్ స్కీమును ప్రవేశపెట్టబడినది.
- ప్రయివేటు సంస్థలను ప్రోత్సహించుటకుగాను పర్యాటక శాఖ ఎక్సలేన్సి అవార్డులు ప్రకటించడమైనది.
- ఇతర దేశాలలో కూడా మన పర్యాటక స్థలాల గురించి అవగాహన పెంచుటకుగాను దుబాయి, లండన్, సింగపూర్, మలేషియా, టర్కిలలో ఎగ్జిబిషన్లలో పాల్గొనడం జరుగుతోంది.
- చదువుకొని నిరుద్యోగులుగా వున్న యువతీ యువకులకు ఉపాధి కల్పించుటకుగాను పర్యాటక శాఖ గైడ్స్ ట్రైనింగును నిర్వహించి వారి యొక్క సర్వీసులను పర్యాటకుల కొరకు వినియోగించబడుతుంది.
- పర్యాటకుల సంక్షేమం దృష్ట్యా టూరిస్టు పోలీసులను విమానాశ్రయంలందు, రైల్వే స్టేషన్లలోను, బస్సు స్టేషనులోను నియమించడం జరుగుతుంది.





# సంస్కరణలు

## ద్రవ్య సంస్కరణలు

ఆర్థిక, పరిపాలనా సంబంధమైన సంస్కరణలను చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం కొత్త శకానికి శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా, ప్రభుత్వ రంగ సంస్థల్లో భారీఎత్తున పెట్టుబడుల ఉపసంహరణను చేపట్టినందున మన రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే సంస్కరణల అమలులో అందరికీ ఆదర్శంగా నిలిచింది. పెట్టుబడుల ఉపసంహరన ద్వారా ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులకు, సిబ్బందికి తగు 'జీవన భద్రత' కల్పించి, పైగా ఎన్.ఐ. ఎస్.ఐ.టి. ద్వారా వారికి ఉపాధికల్పనలో తగు శిక్షణ ఇవ్వడంతో ఈ సంస్కరణలకు 'మానవీయ' కోణాన్ని అనుసంధానం చేశారు. సర్వీసు పూర్తికాక ముందే ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పటికీ అతనికి వి.ఆర్.ఎస్. ఇవ్వడం, ఉపాధికి శిక్షణ ఇవ్వడం, జీవన భద్రత కల్పించడం ఈ సంస్కరణల్లోని మానవీయ కోణాలు!

ద్రవ్య సంస్కరణలను చేపట్టి బడ్జెట్‌ను విప్లవాత్మకంగా మార్చివేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే. ద్రవ్య వ్యవస్థ కఠినతరమైన బ్రహ్మ పదార్థం కాదని, అది అందరికీ అర్థమయ్యే రీతిలో ఉండడానికి సంస్కరణలనే ఆశ్రయించాలని ప్రభుత్వం భావించింది.

రెవెన్యూ లోటు : రాష్ట్రాల వారీగా (రెవెన్యూ రాబడిలో శాతం)

| | |
|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 12.80% |
| హర్యానా | 14.20% |
| కర్ణాటక | 15.80% |
| మహారాష్ట్ర | 19.30% |
| హిమాచల్‌ప్రదేశ్ | 21.90% |
| రాజస్థాన్ | 30.90% |
| పంజాబ్ | 39.80% |
| గుజరాత్ | 46.30% |
| పశ్చిమ బెంగాల్ | 60.10% |

ఆంధ్రప్రదేశ్‌లో జి.డి.పి. పెరుగుదల - సంవత్సరాల వారీగా

(స్థిరమైన ధరల ప్రాతిపదికన)

| | వార్షిక జి.ఎస్.డి.పి. గ్రోత్ (%) |
|---|---|
| 1990-1991 | 4.40% |
| 1991-1992 | 5.73% |
| 1992-1993 | -1.42% |
| 1993-1994 | 10.82% |
| 1994-1995 | 5.61% |
| 1995-1996 | 5.92% |
| 1996-1997 | 6.30% |
| 1997-1998 | -1.37% |
| 1998-1999 | 12.16% |
| 1999-2000 | 4.58% |
| 2000-2001 | 7.43% |
| 2001-2002 | 3.79% |

## ద్రవ్య సంస్కరణలు

- గత 1996 జనవరి 26న 'విజన్ 2020' ప్రారంభం.
- 'స్మార్ట్' పాలనా నినాదం. ప్రజల అవసరాలను ప్రతిబింబించే పారదర్శక పాలనకు శ్రీకారం.
- బడ్జెట్‌లో పారదర్శకత.

## 1999-2000

- సిడి/ఇంటర్నెట్‌లో బడ్జెట్
- ఆర్థికమంత్రి ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం

## ఎజెండా

- బడ్జెట్‌ను మరింత సరళతరం చేయడం.
- సిబ్బంది వ్యయాన్ని ఆదాయం నిష్పత్తికి తగ్గించడం.
- రెవిన్యూ/ద్రవ్య లోటు తగ్గించడం.
- ఆర్థిక క్రమశిక్షణను అమలు చేయడం.

## బడ్జెట్ సరళీకరణ

- ఖాతాల సంఖ్యను తగ్గించడానికి ఒకే రకమైన పథకాలను విలీనం చేయడం.
- కాలం చెల్లిన ఖాతాల తొలగింపు.
- ఆర్థిక శాఖ, 155 విభాగాల అధిపతుల మధ్య సంప్రదింపులు.
- 1999 నుంచి 2003 వరకు (ఇప్పటికీ) కొనసాగింపు
- బడ్జెట్‌లోని అంశాలు 139 నుంచి 91కి తగ్గింపు.
- బడ్జెట్‌లో ఖాతాల సంఖ్యను 3800 నుంచి 3221కి, పేజీలను 5200 నుంచి 3890కి తగ్గింపు. 2003-04లో ఖాతాలను 2900కు, పేజీలను 2900కు తగ్గింపు.

## వార్షిక ద్రవ్య ప్రణాళిక 2002-03

- దేశంలోనే ఒక రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి. 2002 జనవరిలో ముసాయిదా బడ్జెట్‌ను ప్రచురించి ఇంటర్నెట్‌లో ఉంచడం జరిగింది.

## ముఖ్యాంశాలు :

- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సమీక్ష
- గడచిన సంవత్సరాల్లో ద్రవ్య వివరాలు
- మధ్యంతర ద్రవ్య లక్ష్యాలు
- రెవిన్యూ అంచనాలు, ప్రాథమిక వ్యయాల కేటాయింపులు, మొత్తం ద్రవ్య ప్రమాణాలు : ఉదా : ద్రవ్యలోటు, రెవిన్యూ లోటు, రుణ మొత్తాలు.
- వ్యయ కేటాయింపులపై వ్యాఖ్యానం.
- ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాలు
- 23 జిల్లా, పది రాష్ట్ర స్థాయి గోష్ఠులు, పత్రికల సంపాదకీయాలు, మీడియా చర్చలు, ఈ-మెయిల్స్, 'డయల్ యువర్ సి.ఎం.' కార్యక్రమాల ద్వారా రెండు వారాల పాటు ప్రజల నుంచి అభిప్రాయ స్వీకరణ.





- ప్రాధాన్య రంగాలకు కేటాయింపులు రూ.980 కోట్లకు పెంపు
- డబ్ల్యుటిఓ ప్రభావాన్ని ఎదుర్కోవడానికి వ్యవసాయాభివృద్ధి నిధి, మార్కెట్ జోక్యం నిధి.
- నీటిపారుదల సామర్థ్యం, పారిశ్రామిక, పట్టణ మౌలిక సదుపాయాలు, హైదరాబాద్ నీటి సరఫరా.
- ఉపాధి సంక్షేమ కార్యక్రమాలు
- ఎఆర్ఎం, సిఎస్ఎస్ ఇతర అదనపు రుణాల ద్వారా ఆదాయం పెంపు.
- దేశంలో మొట్టమొదటిసారిగా మన రాష్ట్రమే బడ్జెట్ కేటాయింపులకు ఆయా శాఖల పనితీరును ప్రాతిపదికగా తీసుకుంది.
- వివిధ రంగాలకు ప్రాధాన్యతలను, కేటాయింపులను స్పష్టంగా ప్రకటించి ప్రజల నుంచి సూచనలను కోరడం జరిగింది.
- 2003 జనవరి 22న వార్షిక ద్రవ్య ప్రణాళిక (ఎఎఫ్ఎఫ్)ను విడుదల చేసి, ఇంటర్నెట్‌లో కూడా పెట్టడం జరిగింది.
- అనంతరం విభాగాల పనితీరు బడ్జెట్ ముసాయిదాల విడుదల.
- 2003 జనవరి 27 నుంచి ఫిబ్రవరి 7 వరకు ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో గోష్ఠుల నిర్వహణ.
- ప్రజాస్పందన (ఫీడ్‌బ్యాక్) ఆధారంగా పనితీరు సూచికలు, వ్యయ ప్రాధాన్యతలు, బడ్జెట్ ప్రతిపాదనలు ఖరారు.
- బడ్జెట్ పరిమాణం కుదింపు.

## మానవ వనరుల నిర్వహణ, క్రమబద్ధీకరణ

- ప్రభుత్వ నియామకాలను నియంత్రించడం.
- ప్రత్యక్ష నియామకాలన్నీ ఆర్థిక శాఖ ద్వారానే జరిగేటట్లు చేయడం.
- జిల్లా స్థాయిలో ఇటీవల వికేంద్రీకరణ ప్రారంభం.
- 4,587 మంది సిబ్బందిని ఇతర విధులకు మళ్ళించడం జరిగింది.
- 15000 మందిని పంచాయతీ కార్యదర్శులుగా పంపించడం జరిగింది.
- 1997 నుంచి అత్యవసరం కాని సిబ్బంది బదిలీలపై నిషేధం.
- కంప్యూటరైజ్డ్ పేరోల్ వ్యవస్థను ప్రవేశపెట్టడం.
- 2002 ఏప్రిల్ నుంచి బ్యాంకుల ద్వారా ఉద్యోగులకు జీతాలు. ఇప్పటివరకు 25% మందికి ఈ సదుపాయం. 2002 అక్టోబర్ నుంచి బ్యాంకుల ద్వారా హెచ్.బి.ఎ. పథకం.

## వ్యవస్థాగత వ్యయాల తగ్గింపు

- రాష్ట్ర ఆదాయంలో 2000-01లో 71.41 శాతంగా ఉన్న జీతాలు, పెన్షన్ల వ్యయాన్ని 2003-04 (అంచనా)లో 56.80 శాతానికి తగ్గించడం జరిగింది.

## బడ్జెట్ అమలు

- 2000-01లో 'జీరో బడ్జెట్'
- పూర్తి స్థాయి జీరో బేస్‌డ్ కాదు.
- బడ్జెట్ పరిమితి, పొదుపు చర్యలు.
- వివిధ ఖాతాలకు సంబంధించి వెసులుబాటు
- ప్రభుత్వ విభాగాధిపతులకు సర్దుబాట్లకు బాగా అవకాశం ఇవ్వటం.
- కొన్ని ప్రభుత్వరంగ సంస్థల రుణాలను బడ్జెట్ పరిధిలో చేర్చడం.

- ఆంధ్రప్రదేశ్ జలవనరులు, రోడ్ల అభివృద్ధి, మౌలిక సదుపాయాల సంస్థ రుణం : రూ.1130 కోట్లు.
- ఎ.పి. విద్యుత్ బోర్డు - రూ.4,100 కోట్లు.
- బడ్జెట్ ద్వారా వడ్డీ చెల్లింపులు
- లోటును అదుపు చేయడం
- 2000-01లో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జిఎస్‌డిపి)లో 2.58%గా ఉన్న రెవిన్యూ లోటు 2002-03లో 2.02%కి తగ్గింపు (అంచనాలు)
- 2002-03లో రుణ మార్పిడిని ప్రవేశపెట్టడం. 2000-01లో సంఘటిత సింకింగ్ ఫండ్ ఏర్పాటు.
- ప్రభుత్వ హామీలు
- అమల్లో ఉన్న హామీలను బడ్జెట్‌కు అనుబంధించడం.
- 2002-03లో గ్యారంటీ రెడెంప్షన్ ఫండ్ ఏర్పాటు.
- జిఎస్‌డిపిలో 1999-2000లో 10.89% ఉన్న హామీలను 2002 డిసెంబర్ 31 నాటికి 8.72 శాతానికి తగ్గించడం.
- పెన్షన్లు
- కొత్త పథకాల రూపకల్పనకై అధ్యయనం.
- పెన్షన్ నిధి ఏర్పాటు.

## నగదు నిర్వహణ

- రెవెన్యూ ఆదాయాలపై ఎప్పటికప్పుడు సమీక్ష
- కేంద్ర, రాష్ట్ర పన్నులపై నెలవారీ సమీక్ష
- నిర్దేశిత లక్ష్యాలతో సరిపోల్చడం.
- స్థూల ఆర్థిక, ద్రవ్య పరిస్థితులను సమీక్షించడం. అప్పుల పరిమాణం, వ్యయాలను విశ్లేషించడం.
- వ్యయాల మధ్య నెలవారీ సంతులనాన్ని కాపాడటం, వేతనాలు, కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపు వగైరాలకు కొరత లేకుండా చూడటం.

## ఆటోమేషన్

- మొత్తం 297 సబ్‌ట్రెజరీలలో కంప్యూటర్లు.
- మొత్తం 34 వర్క్స్ పిఎఓలలో కంప్యూటరీకరణ.
- ఆర్థిక శాఖలో వసూళ్ళు, వ్యయాల సమాచార వ్యవస్థ 'రెయిన్స్' డేటా వేర్‌హౌస్ ఏర్పాటు.
- ట్రెజరీలు, విభాగాల అధిపతులు, బ్యాంకులు, ఎకౌంటెంట్ జనరల్, ఆర్‌బిఐల మధ్య ఆన్‌లైన్ లావాదేవీలకు వీలు కలిగించే సమీకృత ద్రవ్య సమాచార వ్యవస్థ (ఐఎఫ్ఐఎస్) ఏర్పాటు.

## ద్రవ్య పనితీరును మెరుగుపరచడం

- పన్ను వ్యయాలను దశల వారీగా రద్దు చేయడం.
- 2000 ఏప్రిల్ 1 నుంచి ఒకేవిధమైన అమ్మకం పన్ను ఫ్లోర్ రేట్లు. 2000 ఏప్రిల్ 1 నుంచి పన్ను ఆధార ప్రోత్సాహకాల ఎత్తివేత.

## రెవిన్యూ పెంపుదల

- రాష్ట్ర స్థూల ఆదాయం (జిఎస్‌డిపి)లో సొంత ఆదాయం శాతం 1999-2000లో 8.48% ఉండగా, 2001-02లో 9.64 శాతానికి, 2002-03లో 9.74%కి పెంపు.
- మొత్తం ఆదాయాలు 1999-2000లో 12.65% ఉండగా, 2002-03లో 14.64%కి పెంపు.





## మధ్యకాలిక ద్రవ్య సంస్కరణల వ్యూహం 2000-06

- మధ్యకాలిక ద్రవ్య ప్రణాళికను రూపొందించి 2002 జనవరిలో ప్రచురించడం.
- ఆరోగ్య, విద్యా రంగాలకు మధ్యకాలిక ద్రవ్య ప్రణాళికలు ప్రస్తుతం రూపకల్పన దశలో ఉన్నాయి.

## పనితీరుపై దృష్టి

- ఫలితాల సూచికల గుర్తింపు.
- జిల్లాలు, మండలాల వారీ పనితీరు ప్రమాణాలు, లక్ష్యాలు నిర్దేశం.
- ప్రోత్సాహకాలు ఇవ్వటం/ప్రోత్సాహకాల తగ్గింపు వ్యవస్థను ప్రవేశపెట్టడం.
- నియామకాలకు, ప్రమోషన్లకు కౌన్సెలింగ్ ప్రవేశపెట్టడం జరిగింది.
- సంస్థాగత, దూరవిద్య పద్ధతుల్లో భారీఎత్తున మానవ వనరుల అభివృద్ధి శిక్షణ.
- 2003-04కు పనితీరు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది.

## ఆర్థిక జవాబుదారీతనం

- ఈ కింది లాంఛనాలు పూర్తి చేస్తేనే జిల్లా అభివృద్ధి అధికారులకు ట్రెజరీ అధికారులు నిధులు విడుదల చేస్తారు.
- అంతకు ముందు విడుదల చేసిన నిధులు వినియోగమైనట్లు తెలిపే ధ్రువపత్రాలు.
- నెలవారీ ఎకౌంట్ల జాబితా
- పెండింగ్‌లో ఉన్న ఆడిట్ అభ్యంతరాలకు సంతృప్తికరమైన జవాబు.
- అడ్వాన్స్ కంటింజెన్సీ బిల్లుల పరిష్కారం.

## ట్రెజరీ అధికారుల బాధ్యతలు

- ఆర్థిక శాఖకు వారం వారీ లావాదేవీల నివేదిక.
- నెలవారీ బ్యాలెన్స్ షీటు.
- లెక్కలు అప్పగించని జిల్లా అభివృద్ధి అధికారులపై ప్రతినెలా నివేదిక.
- 1993-94లోని స్థిరమైన ధరల ప్రాతిపదికగా జి.ఎస్.డి.పి. (స్థూల రాష్ట్ర ఉత్పత్తి) సగటు పెరుగుదలకు సంబంధించి ఇండియాలో ఆంధ్రప్రదేశ్ స్థానం 1994-1997లో 10గా వుండగా 1997-2001 నాటికి 4వ స్థానానికి పెరిగింది.
- 1997-2001లో ఆంధ్రప్రదేశ్‌లో జి.ఎస్.డి.పి. సగటు పెరుగుదల 5.7 శాతం కాగా మొత్తం ఇండియాకు సంబంధించిన పెరుగుదల 5.33 శాతం మాత్రమే.
- 1994-1995 నుంచి 2000-2001 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాలు అఖిల భారత స్థాయితో పోల్చిచూస్తే అత్యధికంగా గ్రోత్‌రేట్ సాధించగలిగాయి.

  మెదక్ - 9.91%
  వరంగల్లు - 9.63%
  హైదరాబాదు - 8.60%

- 1999-2000 సంవత్సరం 2000-2001 సంవత్సరాలలో జి.ఎస్.డి.పి.లో మొత్తం స్థిర ఆస్తుల సృష్టి (ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఫార్మేషన్) అఖిల భారత స్థాయి కంటే చాలా ఎక్కువ.

### జి.ఎస్.డి.పి.లో తలసరి అభివృద్ధి తీరు

| క్ర.సం. | రాష్ట్రాలు | ప్రాతిపదిక : 1980-81=100<br>1981-82 నుంచి 1993-94 | ప్రాతిపదిక : 1993-94=100<br>1993-94 నుంచి 1999-2000 |
|---|---|---|---|
| 1. | కర్ణాటక | 4.5 | 4.5 |
| 2. | గుజరాత్ | 3.1 | 2.4 |
| 3. | పశ్చిమ బెంగాల్ | 2.9 | 5.6 |
| 4. | కేరళ | 3.7 | 3.5 |
| 5. | తమిళనాడు | 4.2 | 5.1 |
| 6. | ఒరిస్సా | 3.7 | 5.8 |
| 7. | మహారాష్ట్ర | 3.1 | 5.1 |
| 8. | ఆంధ్రప్రదేశ్ | 2.7 | 5.7 |
| 9. | పంజాబ్ | 3.2 | 3.7 |
| 10. | మధ్యప్రదేశ్ | 2.0 | 4.6 |
| 11. | ఉత్తరప్రదేశ్ | 3.6 | 2.5 |
| 12. | హర్యానా | 2.3 | 3.2 |
| 13. | బీహార్ | 1.7 | 2.0 |
| 14. | రాజస్థాన్ | 0.9 | 2.7 |
| 15. | ఇండియా | 3.2 | 4.8 |

## విద్యుత్ సంస్కరణలు

ప్రగతి చక్రాలను ముందుకు తీసుకెళ్ళడంలో అత్యంత ప్రధానపాత్ర నిర్వహించే విద్యుత్ రంగంలో ప్రభుత్వం పెను సంస్కరణలకు శ్రీకారం చుట్టి దేశంలో సంచలనం సృష్టించింది. విద్యుత్ సంస్కరణలపై దేశ వ్యాప్త చర్చ జరగడం, దానికి ప్రజల నుంచి సానుకూల ప్రతిస్పందన రావడం గమనించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దేశంలోనే ప్రప్రథమంగా విద్యుత్ సంస్కరణలను చేపట్టి విద్యుత్ ఉత్పత్తి, పంపిణీలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చింది. గత కొన్ని దశాబ్దాలుగా రాష్ట్రం అనుభవిస్తున్న విద్యుత్ కష్టాలను తొలగించి, రైతులకు, గృహ, పారిశ్రామిక రంగాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను అందించాలన్న తపనతో చేపట్టిన విద్యుత్ సంస్కరణలు విప్లవాత్మక ఫలితాలు అందించాయి. దశాబ్దాల ఛాందస విధానాల వెల్లువలో కొట్టుకుపోతున్న రాష్ట్ర పాలనా వ్యవస్థను సమూలంగా మార్చివేసిన ప్రభుత్వం సంస్కరణల వెలుగులో రాష్ట్రానికి కొత్తదశను, దిశను కల్పించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో ముందుచూపుతో విద్యుత్ రంగంలో ప్రవేశపెట్టిన సంస్కరణలు ఎన్నో సత్ఫలితాలనిస్తున్నాయి. ఫలితంగా రాష్ట్ర విద్యుత్ రంగం దేశంలోనే అగ్రగామిగా ఉంది.

**రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణల అమలుకు ప్రధానంగా ఈ కింది అంశాలపై దృష్టి సారించారు.**

- విద్యుత్ రంగం మెరుగుకావడానికి అవసరమైన చర్యలు.
- స్వతంత్రంగా వ్యవహరించే రెగ్యులేటరీ వ్యవస్థ ఏర్పాటు.





- పంపిణీ వ్యవహారాలను కార్పొరేట్ పరంచేసి వాణిజ్య పరమైన దిశలో నడపడం.
- ప్రైవేటు రంగంలో సంయుక్త సంస్థల ఏర్పాటు, పంపిణీ రంగాన్ని మైక్రో స్థాయిలో ప్రైవేటు పరం చేయడానికి చర్యలు.
- డిస్కాం బోర్డులను పునర్వ్యవస్థీకరించారు.
- డిస్కాం కంపెనీలలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఫైనాన్స్) పదవిని ఏర్పాటు చేశారు.
- డిస్కాం మేనేజింగ్ డైరెక్టర్ల హోదాను పెంచి వారిని ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్లు చేశారు.
- డిస్కాంలకు సంస్థాపరమైన నిర్ణయాలు, విధి విధానాలు రూపొందించారు.
- ఆపరేషనల్‌గాను, ఆర్థికంగాను ట్రాన్స్‌కో, డిస్కాంల పనితీరు మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం, ఆయా కంపెనీలు పలు చర్యలు చేపట్టాయి.
- విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాయి.
- ఐ.టి. ఆధారిత సేవల వినియోగానికి ఒక సమాచార వ్యవస్థ, అందుకు అనువైన ప్రణాళికను విద్యుత్ రంగం కోసం ఏర్పాటు చేశారు.

### మీటరింగ్ ప్రణాళిక

- అన్ని కనెక్షన్‌లకు కొత్త మీటర్లను అమర్చే బృహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.
- సమగ్ర ఎనర్జీ ఆడిట్ మరియు నష్టాల అంచనా.

### సంస్కరణల ఫలితాలు

- 10 వేల కోట్ల రూపాయల పెట్టుబడి. వచ్చే 5 ఏళ్లలో 7వేల కోట్ల రూపాయలు.
- విద్యుత్ సంస్కరణల కారణంగా వినియోగదారులలో విశ్వాసం, పెట్టుబడి పెట్టేవారిలో ధైర్యం ఏర్పడింది. ఫలితంగా పెట్టుబడులు పెరిగాయి. రుణాలు మంజూరవుతున్నాయి.
- రూ.4500 కోట్లు రుణంగా ఇవ్వడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించింది.
- వినియోగదారుల సౌకర్యం నిమిత్తం వివిధ జిల్లా కేంద్రాలలో కాల్‌సెంటర్లు, సేవా కేంద్రాల ఏర్పాటు.
- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, పట్టణాల్లో స్పాట్ బిల్లింగ్ ఏర్పాటు.

అత్యంత సమర్థవంతంగా, వినియోగదారుల సంతృప్తి మేరకు నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించే దిశగా రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు అమలు అవుతున్నాయి. అందుకు ఇప్పటివరకు లభించిన ఫలితాలే ఘనమైన భవిష్యత్తుకు సూచికలు.

### నష్టాల కష్టాలు గట్టెక్కిన ట్రాన్స్‌కో

- రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన తర్వాత ఎ.పి. ట్రాన్స్‌కో శరవేగంతో ప్రగతి పథంలో పయనిస్తోంది. గత నాలుగేళ్ళలో విద్యుత్ సరఫరా, పంపిణీల్లో నష్టాలను 10.8 శాతం మేరకు తగ్గించి ట్రాన్స్‌కో సరికొత్త రికార్డు నెలకొల్పింది.
- సంస్కరణల ఫలితంగా విద్యుత్ రంగ సామర్థ్యం గణనీయంగా రికార్డు స్థాయిలో పెరిగింది.
- విద్యుత్ సరఫరా, పంపిణీ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడం, అంతర్గత సామర్థ్యాన్ని మెరుగుపరచడం వల్ల పై విజయాలు సాధ్యమయ్యాయి.
- గత 1999-2000 సంవత్సరంలో విద్యుత్ నష్టాలు 36.9 శాతం ఉండగా, ఇటీవలే ముగిసిన 2002-03 ఆర్థిక సంవత్సరంలో నష్టాలు 26.13 శాతానికి తగ్గిపోయాయి.
- సగటున 2.7 శాతం మేరకు నష్టాలు తగ్గిపోయాయి. దేశంలోనే ఇది మెరుగైన సామర్థ్యానికి ప్రతీకగా చెప్పుకోవచ్చు.
- వచ్చే సంవత్సరంలో విద్యుత్ నష్టాలను మరింతగా తగ్గించడానికి ఒక సమగ్ర కార్యాచరణ పథకాన్ని రూపొందించారు.

సాధించిందని చెప్పవచ్చు.
◆ వివిధ రాష్ట్రాల్లో విద్యుత్ నష్టాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ మరింత మెరుగైన పరిస్థితిని
◆- సంస్కరణలను విజయవంతంగా అమలుచేసిన కారణంగా సంస్థ ఆర్థిక సామర్థ్యం కూడా గత ఏడాదితో పోలిస్తే గణనీయంగా పెరిగింది.
◆ విద్యుత్ సరఫరా-పంపిణీ నష్టాలు తగ్గిపోవడంతో వినియోగదారులకు తరచు విద్యుత్ అంతరాయాలు లేని మెరుగైన విద్యుత్ సరఫరాకు అవకాశం ఏర్పడింది.
◆- విద్యుత్ నష్టాలు తగ్గిపోవడం వల్ల వినియోగదారులకు సరసమైన ధరలకే తగ్గించిన టారిఫ్ ప్రకారం విద్యుత్ సరఫరాకు అవకాశం ఏర్పడింది.
◆ విద్యుత్ సరఫరా - పంపిణీ (టి అండ్ డి) రంగంలో గత నాలుగేళ్ళలో పెద్ద ఎత్తున 3457 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టినందున, రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితిని కూడా సంస్థ సమర్థవంతంగా ఎదుర్కొన్నది.

# ప్రభుత్వ రంగ సంస్థల్లో సంస్కరణలు

ప్రభుత్వ రంగ సంస్థల్లో మానవతా దృక్పథంతో సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 2005-2006 సంవత్సరం నాటికి 87 ప్రభుత్వ రంగ సంస్థలను ఈ సంస్కరణల కిందికి తీసుకురావాలని నిర్ణయించారు. ఇప్పటివరకు 39 ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి, పటిష్టపరిచి, పునర్వ్యవస్థీకరించడం జరిగింది. ఉద్యోగాలు కోల్పోయిన వారు ఇతర పరిశ్రమలలో తిరిగి నియామకం పొందేందుకు కౌన్సిలింగ్, పునర్ శిక్షణతో పాటు సామాజిక భద్రతా నెట్ కార్యక్రమం, ఉద్యోగులకు ఆకర్షణీయమైన 'ప్యాకేజీ'లను ప్రతిపాదిస్తున్నారు.

◆ పోటీ ఆర్థిక ప్రపంచంలో సామాజిక, ఆర్థిక ప్రగతిని వేగిరం చేయడం, పెట్టుబడులు, ఉపాధి, వాణిజ్యాన్ని మరింత అభివృద్ధి పరచడం.
◆ ప్రైవేటు రంగంలో ఆర్థిక యాజమాన్య కార్యకలాపాలను మరింత పెంపొందింపచేయడం.
◆ ప్రైవేటు వనరుల
◆ పేదరిక నిర్మూలన, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతికత వంటి రంగాలలో ప్రైవేటు వనరుల సక్రమ వినియోగం.

## సంస్కరణల ప్రయోజనాలు

◆ ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టం కావడం, ఫలితంగా ఉపాధి, జీవన ప్రమాణాలలో మరింత మెరుగుపడడం.
◆ ద్రవ్యలోటు తగ్గిపోయి రాష్ట్ర స్థూల ఆర్థిక పరిస్థితి పటిష్టం కావడం.
◆ ప్రభుత్వ యంత్రాంగం మొత్తంగా సమర్థవంతంగా రూపొందడం, ఫలితంగా ప్రజాధనం దుర్వినియోగం అరికట్టడం.
◆ రాజకీయ శక్తుల, వ్యాపారవేత్తల ప్రమేయంతో కొనసాగే అవినీతికి అడ్డుకట్ట వేయడం.
◆ సంస్థలో పోటీతత్వాన్ని పెంచి, సరైన వ్యాపార దృక్పథంతో నిర్ణయం తీసుకునే శక్తి సామర్థ్యాలను ఇనుమడింప చేయడం.
◆ సరైన సామర్థ్యంతో, పోటీతత్వంతో ప్రజల వద్దకు వచ్చే 'సర్వీసులు' అత్యంత తక్కువ ధరను కలిగి ఉండడమే కాకుండా సమున్నత ప్రమాణాలకు పట్టం కడతాయి.
◆ గత రెండేళ్ళలో రాష్ట్రంలో ప్రభుత్వరంగ సంస్థల్లో సంస్కరణల ప్రక్రియ వేగవంతం కావడంతో 31 ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం, మూసివేయడం, పునర్వ్యవస్థీకరించడం జరిగింది.
◆ సంస్కరణలకు మానవీయ కోణాన్ని ఆవిష్కరించాలని నిర్ణయించడంతో ప్రభుత్వ రంగ సంస్థల్లో సంస్కరణల ప్రక్రియ ఊహించని వేగంతో అమలు జరుగుతున్నది. ఈ సంస్కరణల వల్ల రాష్ట్ర ఆర్థిక శక్తి మరింత పటిష్టం కాగలదని అంచనా.





# గ్రామ పరిపాలనలో సంస్కరణలు

జాతిపిత మహాత్మాగాంధీ ఆశయమైన గ్రామ స్వరాజ్యానికి మరియు భారత రాజ్యాంగ 73వ సవరణకు అనుగుణంగా స్థానిక సంస్థలను బలోపేతం చేయాలన్న ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఈ వ్యవస్థలో గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీతో పాటు రెవిన్యూ కార్యకలాపాలను జతపర్చటం జరిగింది. ప్రతి పంచాయతీకి ఒక కార్యదర్శిని ప్రభుత్వం నియమించింది. గ్రామ సచివాలయ వ్యవస్థను మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు ది 1.1.2002 నాడు నిజామాబాద్ జిల్లా అట్లూరు గ్రామ పంచాయతీలో ప్రారంభించారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో నున్న 21,943 గ్రామ పంచాయతీలకు పంచాయతీ కార్యదర్శులను నియమించవలసి వచ్చింది. సదరు పోస్టులలో పూర్వము కార్యనిర్వహణాధికార్లను గ్రామాభివృద్ధి అధికార్లను, గ్రామ పరిపాలనాధికార్లను మరియు మిగులు సిబ్బందిచే భర్తీ చేయబడినది. పంచాయతీ కార్యదర్శి పోస్టుల భర్తీకి సంబంధించిన తాజా పరిస్థితి ఈక్రింద విధంగా వివరించడమైనది.

| | | |
|---|---|---|
| మొత్తము మంజూరు అయిన పోస్టులు | : | 21,943 |
| పూరించిన ఖాళీలు | : | 18,125 |
| హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం నిల్వ ఉంచినవి | : | 2,000 |
| పూరించవలసిన ఖాళీలు | : | 1,818 |

## శిక్షణా కార్యక్రమాలు

వారికి తమ విధులను సక్రమంగా నిర్వహించుటకు సమగ్రమైన శిక్షణను కల్పించవలెనని నిశ్చయించి వారికి అపార్డ్ ద్వారా శిక్షణా కార్యక్రమాలను ఇప్పించుట జరుగుచున్నది. శిక్షణలో భాగంగా ఈక్రింద పేర్కొనిన మెటీరియల్‌ను అందజేయడం జరిగినది.

గ్రామ సచివాలయ వ్యవస్థ
- గ్రామ పంచాయతీ
- రెవిన్యూ పాలన
- గ్రామాభివృద్ధి
- సమీకృత గ్రామీణ లెక్కల సంపుటి.

## అవగాహన సదస్సులు

గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శుల మధ్య మరియు గ్రామ కార్యదర్శి, గ్రామాభివృద్ధికి చెందిన సంబంధిత అధికారుల మధ్య గల అధికారిక బాధ్యత నిర్వహణలకు సంబంధించి, ప్రజల భాగస్వామ్యం గురించి - గ్రామ పరిపాలనకు సంబంధించి విధుల నిర్వహణలలోని అంశముల పట్ల అవగాహన కల్పించుటకై ఇదివరకే మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు మండల రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో సంయుక్తంగా "అవగాహన సదస్సు"లను మండల స్థాయిలో నిర్వహించడం జరిగింది. డివిజనల్ స్థాయిల్లో కూడా డివిజనల్ పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో సదరు "అవగాహన సదస్సు"లు నిర్వహించడం జరిగినది.

## గ్రామ పంచాయతీ కార్యాలయ ఏర్పాటు

పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ కార్యాలయమునందు రోజువారీ విధులను నిర్వహించవలసి యున్నందున పంచాయతీ భవనము లేని గ్రామాలలో గ్రామ చావడీలు, కమ్యూనిటీ హాల్స్, మహిళామండలి భవనాలు, సింగిల్ విండో సొసైటీ భవనాలు మున్నగు వాటిలో గ్రామ పంచాయతీ కార్యాలయములను ఏర్పాటు చేసుకొనుటకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది.

ప్రభుత్వము గ్రామ సచివాలయ వ్యవస్థను పటిష్టం చేసే ఉద్దేశ్యంతో ప్రస్తుతము ఖాళీగా నున్న పంచాయతీ కార్యదర్శి పోస్టులను మెడికల్ ఇన్‌వాలిడేషన్ కేటగిరికి సంబంధించిన వారితో కొన్ని పోస్టులను, మిగతా పోస్టులను జిల్లాకు సంబంధించిన నిరుద్యోగులతో నేరుగా రిజర్వేషన్ ప్రక్రియను పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

ఇంతేకాకుండా గ్రామ సచివాలయ వ్యవస్థను పటిష్టం చేయాలని ఉద్దేశ్యంతో వివిధ కార్యక్రమాల అమలు మంజూరు బాధ్యతలను అప్పగించడం జరిగింది. ఈనాడు గ్రామ పంచాయతీలకు రూ.2 లక్షల వరకు సంబంధించిన పనులను పంచాయతీలు నేరుగా చేపట్టుటకు అవకాశం ఏర్పడినది. త్వరలోనే ప్రభుత్వము అన్ని మేజరు పంచాయతీల పరిధిలో 'ఈ-సేవా' కేంద్రాలు ప్రారంభించి ప్రజలకు మరింత మేలైన సేవలు అందించాలని యోచిస్తున్నది. అంతేకాకుండా అన్ని గ్రామ పంచాయతీలకు కంప్యూటర్‌ను సమకూర్చాలని కూడా ప్రయత్నం చేయుచున్నది. మరియు 11వ ఆర్థిక సంఘ నిధుల ద్వారా పంచాయతీ భవనాలు లేనిచోట కట్టుకొనుటకు అనుమతి కూడా మంజూరు చేయడమైనది.

## పట్టణాభివృద్ధికై సంస్కరణలు

- మున్సిపాలిటీల ఆర్థిక పరిపుష్టి, స్వయం సమృద్ధికై 18 అంశాలను ప్రభుత్వం రూపొందించి వాటి అమలుకు ఆయా పట్టణాలను ఆదేశించింది. ఆస్తి పన్ను విధానంలోని మార్పు, సమర్థవంతమైన వసూళ్లు, పన్నుల రివిజన్, ఖాళీ స్థలాలపై పన్ను, అక్రమ పంపు కనెక్షన్‌ల గుర్తింపు - వాటిపై పన్ను అకౌంట్ల కంప్యూటీకరణ, ప్రత్యేక పన్నుల విధింపు, యూజర్ ఛార్జీల వసూళ్ల వంటి అంశాలను ఇందులో పొందుపర్చారు.
- మున్సిపాలిటీల ఆదాయ వనరులు పెంపులో ఇంకో ముఖ్యమైన అంశం భూమిని ఒక వనరుగా తీసుకొని అభివృద్ధి పరచి, వాణిజ్య సముదాయాలను నిర్మించి అద్దెకివ్వడం.
- ఆర్థిక వనరుల పెంపునకు మరొక కీలక నిర్ణయం మున్సిపల్ బాండ్ల విడుదల.
- దీనిని ప్రప్రథమంగా హైదరాబాద్ నగర సంస్థ చేపట్టి 80 కోట్లకు విడుదల చేసిన బాండ్లకి అనూహ్య స్పందన లభించింది.
- పార్కులు, కమ్యూనిటీ హాలులు ప్రయివేటీకరించి, రుసుముల ద్వారా ఆదాయం. అలానే పారిశుద్ధ్య కార్యక్రమాలకు అయ్యే ఖర్చును తగ్గించడానికి ప్రైవేటీకరణ, ఆస్పత్రులు, కళ్యాణ మండపాల నుండి వ్యర్థ పదార్థాల సేకరణకు యూజర్ ఛార్జీలు వసూళ్లు.
- అదేవిధంగా అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ పథకం ద్వారా 100 కోట్ల ఆదాయం మున్సిపాలిటీలకు సమకూరింది.
- నగరాల్లో, పట్టణాల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవ అందించడానికి సిటిజన్ చార్టర్లను, సర్వీస్ సెంటర్లను ఏర్పాటు చేయడమైనది. సిటిజన్ ఛార్టర్‌ల ద్వారా జనన, మరణ ఇతర సర్టిఫికెట్‌లు, బిల్డింగ్ ప్లానుల పర్మిషన్‌లు, ప్రజల ఫిర్యాదులపై చర్యలు, నిర్ణీత కాల వ్యవధిలోనే ప్రజలకు అందించడం ప్రభుత్వ ఉద్దేశ్యం.
- నిర్ణీత సమయంలో ప్రజలకు మున్సిపాలిటీ వారు సేవలందించడంలో విఫలమయితే వారికి రోజుకు 50 రూపాయల నష్టపరిహారం చెల్లించాలనే కొత్త సంస్కరణను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.
- భవన నిర్మాణ రంగంలో వినూత్నమైన సంస్కరణలను హేతుబద్ధత, పారదర్శకత ప్రాతిపదికగా ప్రవేశపెట్టింది.





- అలాగే భవన నిర్మాణ రంగంలో భూగర్భ జలాల పెంపు కోసం ఇంకుడు గుంటల నిర్మాణం తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులను జారీచేసింది.
- లే ఔట్‌లలో 40 అడుగుల వెడల్పుకు తగ్గని రోడ్లు, పార్కులు, ఆట స్థలాలు ఏర్పాటు చేసి క్రమ పద్ధతితో ఇళ్ల స్థలాలను ఏర్పాటు చేయాలని నిబంధన విధించింది.
- రాష్ట్రంలో నూతనంగా 209 ఇ-సేవా కేంద్రాలలో - ఎ.పి.యు.ఎస్.పి. పథకం క్రింద 32 మున్సిపాలిటీలకు 101 కేంద్రాలను, ప్రభుత్వ నిధులతో 82 పురపాలక సంఘాలకు 108 ఇ-సేవా కేంద్రాలను మంజూరు చేసింది. ఒక్కొక్క కేంద్రానికి 10 లక్షల రూపాయిలను వెచ్చిస్తూ నిర్మాణం జరుగుతున్నది.

## ప్రకృతి వైపరీత్యాలు

మానవాళి మనుగడకు, సమాజ శ్రేయస్సుకు, సమసమాజ స్థాపనకు, నవ సమాజ నిర్మాణానికి శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుంది. అయినప్పటికీ తుపానులు, కరవు వంటి ప్రకృతి వైపరీత్యాల తీవ్రత గురించి తెలుసుకోగలగుతున్నా, వాటిని రాకుండా ఆపలేకపోతున్నాం. అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల కారణంగా రాష్ట్ర ప్రజలు అనేకసార్లు చాలా క్లిష్టపరిస్థితులు ఎదుర్కోవలసి వస్తోంది. మన రాష్ట్ర భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా కొన్ని జిల్లాలు తరచూ వరదలు, తుపానులతో సతమతమౌతుంటే, మరికొన్ని జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అనేక కష్టనష్టాలు ఎదుర్కోవలసి వస్తున్నది. కరవు, తుపాను వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ప్రభుత్వ యంత్రాంగం సకాలంలో స్పందించి, తగిన చర్యలు తీసుకోవడం ద్వారా నష్టాన్ని చాలావరకు తగ్గించవచ్చునని ప్రభుత్వం నిరూపిస్తోంది.



ప్రకృతి వైపరీత్యాల సమయంలో గత ఎనిమిదేళ్లలో ఖర్చు చేసిన మొత్తాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

### ప్రకృతి వైపరీత్యాలు-వ్యయం

ఖర్చుచేసిన మొత్తం (లక్షలరూపాయల్లో)

| క్రమ సంఖ్య | వైపరీత్యం | 1995-96 | 1996-97 | 1997-98 | 1998-99 | 1999-2000 | 2000-01 | 2001-02 | 2002-03 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | కరువు | 3508.60 | 788.65 | 13977.78 | 10373.38 | 14329.26 | 23417.11 | 328506.30 | 217718.97 | 612620.05 |
| 2 | తుపాన్లు/ వరదలు | 9004.82 | 27462.63 | 3134.50 | 22795.37 | 3594.91 | 12605.02 | 6358.87 | 3705.33 | 88661.45 |
| | మొత్తం | 12513.42 | 28251.28 | 17112.28 | 33168.75 | 17924.17 | 38022.13 | 334865.17 | 221424.30 | 701281.50 |

## కరవు-అంశాల వారీగా వ్యయం

ఖర్చుచేసిన మొత్తం (లక్షలరూపాయల్లో)

| క్రమ సంఖ్య | అంశం | 1995-96 | 1996-97 | 1997-98 | 1998-99 | 1999-2000 | 2000-01 | 2001-02 | 2002-03 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | నీటి సరఫరా | 2763.87 | 281.42 | 4055.80 | 2040.23 | 7650.56 | 5645.12 | 6648.96 | 26582.01 | 55667.99 |
| 2 | కరవు పింఛన్లు | 322.48 | 387.23 | 4736.32 | 6815.97 | 492.29 | 1103.90 | 1520.07 | 2177.77 | 17556.03 |
| 3 | విత్తన సరఫరా ఉపకరణాల సరఫరా | 9.98 | | 2338.67 | 1051.35 | 2519.70 | 13013.20 | 1749.55 | 13238.68 | 33921.11 |
| 4 | ఉపాధి కల్పన | 390.18 | | | 100.00 | 3635.90 | 3623.89 | 3186.83 | 22501.01 | 33437.81 |
| 5 | పశుగ్రాసం | 22.09 | 120.00 | 143.35 | 309.83 | | | 400.89 | 2712.44 | 3708.60 |
| 6 | విద్యుత్ సరఫరా | | | 2500.00 | | | | | | 2500.00 |
| 7 | ప్రజారోగ్యం | | | 203.64 | 56.00 | 30.79 | 31.00 | | | 321.43 |
| 8 | బియ్యం, పనికి ఆహార పథకం, ఎస్‌జిఆర్‌వై (ఎన్‌సి) | | | | | | | 315000 (31.50ఎల్. మీటర్స్) | 150000 (15.00 ఎల్ మీటర్స్) | 465507.08 |
| | మొత్తం వ్యయం | 3508.50 | 788.65 | 13977.78 | 10373.38 | 14329.26 | 23417.11 | 328506.30 | 217718.97 | 612620.05 |

## వరదలు/తుపాన్లు - అంశాల వారీగా వ్యయం

ఖర్చుచేసిన మొత్తం (లక్షలరూపాయల్లో)

| క్రమ సంఖ్య | అంశం | 1995-96 | 1996-97 | 1997-98 | 1998-99 | 1999-2000 | 2000-01 | 2001-02 | 2002-03 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఎక్స్‌గ్రేషియా సహాయం | 2088.52 | 11116.75 | 522.32 | 777.41 | 126.28 | 5779.87 | 2183.70 | 651.39 | 23246.24 |
| 2 | పిఆర్,ఎంఐ నీటిపారుదల పనులు | 4358.14 | 8960.84 | 1886.54 | 9866.85 | 1168.57 | 4742.23 | 905.34 | 2434.24 | 34322.75 |
| 3 | మరమ్మతులు, రోడ్లు, దెబ్బ తిన్న ఇతర మున్సిపల్ ఆస్తుల పునరుద్ధరణ | 1930.02 | 2463.00 | | 508.37 | | 12.38 | 1364.56 | | 6278.33 |
| 4 | ఉపకరణలపై సబ్సిడీ | 516.90 | 1620.26 | 398.78 | 5540.61 | 750.61 | 213.39 | 687.71 | 126.80 | 9855.06 |
| 5 | ఎపిట్రాన్స్‌కో | 100.00 | 2163.20 | 6.22 | 5013.07 | | | 741.00 | | 8023.49 |
| 6 | గృహరక్ష | | | 300.43 | | 983.56 | 975.00 | 371.56 | 309.43 | 2940.08 |
| 7 | ఇంధన ఛార్జీలు/రక్షణ | 11.24 | 23.56 | | 331.67 | 76.58 | 22.32 | 105.00 | 183.47 | 753.84 |
| 8 | ఇతరములు | | 1115.02 | 20.21 | 757.39 | 489.21 | 859.83 | | | 3241.66 |
| | మొత్తం వ్యయం | 9004.82 | 27462.63 | 3134.5 | 22795.37 | 3594.91 | 12605.02 | 6358.87 | 3705.33 | 88661.45 |





## కరువుపై చర్యలు

ప్రకృతి అనుకూలించకపోవడంతో రాష్ట్రంలో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి కరవు కడచిన మూడు దశాబ్దాలలో ఎన్నడూ లేదు. రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే స్పందించి 1,041 మండలాలను కరువు పీడిత మండలాలుగా ప్రకటించింది. నైరుతీ రుతుపవనాలు, ఈశాన్య రుతుపవనాలు రెండూ విఫలమవడంతో కనీవినీ ఎరుగని వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలోని ప్రధాన రిజర్వాయర్లు సైతం ఎండిపోయాయి. అఖరుకు కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలలో కూడా నీటికి కరువు ఏర్పడింది. నాగార్జున సాగర్ అయకట్టు కింద మొట్టమొదటసారిగా ఇటు ఖరీఫ్, అటు రబీ పంటలకు నీరు విడుదల చేయలేని దుస్థితి ఏర్పడింది. సాగునీరు, మంచినీటి కొరతతోపాటు పశుగ్రాసం కొరత కూడా తీవ్రంగా ఏర్పడింది. తీవ్రమైన అనావృష్టి ఫలితంగా విద్యుదుత్పత్తి కూడా దెబ్బతిన్నది. ఇది ప్రకృతి వైపరీత్యం. దేశంలో ఇంకా 14 రాష్ట్రాలు ఇలాంటి కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. రాష్ట్రంలో నెలకొన్న తీవ్రమైన కరువు వల్ల వ్యవసాయ రంగంలో మొత్తం 5226.78 కోట్ల రూపాయల మేరకు నష్టం సంభవించింది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలు చేపట్టి విస్తృతంగా అమలు చేస్తున్నది.

- గత ఏడేళ్లలో రాష్ట్రంలో ఎన్నడూ లేనంత తక్కువ వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతంతో పోల్చుకుంటే 32 శాతం తక్కువ వర్షం కురిసింది.
- సాగునీరే కాదు మంచినీటికి కూడా తీవ్రమైన కొరత ఏర్పడింది.
- 2003 మే 20 తేదీ నాటికి 20,056 బోరుబావులు ఎండిపోయాయి. పరిస్థితి మరింతగా దిగజారుతున్నది.
- 5,268 గ్రామాలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి.
- ఈ సీజన్‌లో 45 లక్షల టన్నుల పశుగ్రాసం కొరత ఏర్పడుతుందని అంచనా వేశారు.
- రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుంబిగించింది. విత్తనాలను సబ్సిడీ ధరలకు అందజేసింది.
- విత్తనాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తి కారకాల (ఇన్‌పుట్స్) కోసం రూ.113.75 కోట్లు విడుదల చేసింది.
- 1,87,044 క్వింటాళ్ల విత్తనాలు రైతులకు సరఫరా అయ్యాయి.
- చెడిపోయిన బోరుబావులను, రక్షిత మంచినీటి పథకాలు (పిడబ్ల్యుఎన్), సామూహిక రక్షిత మంచినీటి పథకాల (సిపిడబ్ల్యుఎస్) క్రింద పరికరాలకు ఎప్పటికప్పుడు మరమ్మతులు నిర్వహిస్తున్నారు.
- మంచినీటి సదుపాయం కల్పనకు గత ఏడేళ్ల కాలంలో ప్రభుత్వం అమిత ప్రాధాన్యం ఇచ్చింది. గ్రామీణ నీటి సరఫరాను మెరుగు పరుచుతూ 1995-96 నుంచి 2003 డిసెంబర్ వరకు 26,271 జనవాసాలకు రూ.2629.58 కోట్ల ఖర్చుతో పూర్తిగా నీటిసరఫరా కల్పించింది.
- పట్టణ నీటి సరఫరా కింద 1997-2002 మధ్యకాలంలో రూ.620 కోట్ల వ్యయంతో 53 పథకాలను చేపట్టారు. వీటిలో 51 పథకాలు పూర్తి అయి ఇప్పటికే పని చేస్తున్నాయి. అదనంగా 385 ఎంఎల్‌డి నీరు పట్టణ ప్రజలకు లభిస్తున్నది.
- దీనితోపాటు కొత్తగా 38 పట్టణ మంచినీటి సరఫరా మెరుగుదల పథకాలను మంజూరు చేశారు.
- కొత్తగా 4,275 గొట్టపు బావులు, బోరుబావులు తవ్వారు.
- గ్రామాలు, పట్టణాలలో మంచినీటి సరఫరా కోసం రూ.266.80 కోట్లు విడుదల చేశారు.
- 4 లక్షల (నగదు) కరువు పింఛన్లు అందజేయడానికి 21 కోట్లు విడుదల చేయడం జరిగింది.
- 2002 ఏప్రిల్ తర్వాత వివిధ కరవు సహాయ కార్యక్రమాల కింద రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మొత్తం రూ.624.65 కోట్లు వివిధ శాఖలకు విడుదల చేయటం జరిగింది.

- రాష్ట్ర ప్రభుత్వం ఇలా శక్తివంచన లేకుండా సహాయ కార్యక్రమాలను చేపట్టడంతో పాటు రూ.2373.44 కోట్ల మేర ఆర్థిక సహాయం అందజేయాలనీ, 25 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు విడుదల చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.
- కరవు సహాయంపై ముఖ్యమంత్రి స్వయంగా ప్రధానమంత్రితో, ఉపప్రధానితో సంప్రదింపులు జరిపారు. లేఖలు రాశారు.
- రాష్ట్ర మంత్రుల బృందం, ఎంపిల బృందం కూడా ఒకసారి ఢిల్లీ వెళ్ళి కరవు సహాయం కోసం అభ్యర్థించింది.
- 2002 సెప్టెంబరులో ఒకసారి, మళ్లీ 2003 ఫిబ్రవరిలో మరొకసారి మొత్తం రెండుసార్లు కేంద్ర కరవు పరిశీలక బృందాలు రాష్ట్రంలో పర్యటించి వెళ్లాయి.
- కేంద్రం ఇంతవరకు - మొత్తం 15 లక్షల టన్నుల బియ్యం సంపూర్ణ రోజ్‌గార్ యోజన (యస్.సి) క్రింద అందజేయడం జరిగింది.
- ఎన్‌సిసిఎఫ్ కింద రూ.59.45 కోట్ల కరువు ఆర్థిక సహాయం విడుదల అయింది.
- రాష్ట్ర ప్రభుత్వం సొంత వనరులతో సాధ్యమైనంతగా కరువు సహాయ చర్యలను చేపడుతున్నది.
- పేద విద్యార్థుల కడుపు నింపడానికి ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నది.
- పశుగ్రాసం కొరకు రూ.45 కోట్లు విడుదల చేయటం జరిగింది.
- పశుగ్రాసం కొరతను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు జరుపుతున్నది. రాష్ట్రంలోని అడవులలోని గడ్డి కోయించి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నది. ఫలితంగా 47,939 మెట్రిక్ టన్నుల గడ్డి ప్రకాశం జిల్లాలో సేకరించి, పంపిణీ చేయడం జరిగింది. అంతేకాక, 13,907 మెట్రిక్ టన్నుల ఎండుగడ్డిని కొనుగోలుచేసి 59 ప్రత్యేక రైళ్ళలో 10 జిల్లాలకు పశుగ్రాసం పంపిణీ చేయటం జరిగింది.
- 20,310 పశువుల కోసం నీటి తొట్లు నిర్మించడం జరిగింది.
- 6,335 చేతితో పనిచేసే "చాప్ కట్టర్స్"ను సరఫరా చేయడం జరిగింది.
- రాష్ట్ర ప్రభుత్వం ఇలా పెక్కు తక్షణ చర్యలు, స్వల్పకాలిక, దీర్ఘకాలిక పథకాలతో కరువులో రాష్ట్ర ప్రజలను ఆదుకోవడానికి ముమ్మరంగా కృషి చేపట్టింది.

## శాంతి సౌభాగ్యాలు

అలజడి లేని సమాజం అభివృద్ధికి సోపానమౌతుందనే నిత్యసత్యాన్ని ఆంధ్రప్రదేశ్ ఆచరణలో చూపిస్తోంది. సహజీవనాన్ని పాటిస్తూ శాంతినికాపాడుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది. శాంతి భద్రతలు పరిరక్షించుకుంటూ సమాజంలోని అన్ని వర్గాల వారిని కలుపుకుని వెళుతూ అభివృద్ధి సాధించడమనే కష్ట సాధ్యమైన విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆచరణలో చూపిస్తోంది. సామాజిక, ఆర్థిక, సాంఘిక అసమానతలు ముఖ్యంగా ఆందోళనలకు దారితీస్తాయి కాబట్టి ముందుగా అలాంటి సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తోంది. దళిత, బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందివ్వడంలో కూడా ప్రభుత్వం తన వంతు పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా అశాంతి ప్రబలినపుడు బలయ్యేది మహిళలే. అందుకే మహిళలపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారి ఆర్థిక, సామాజిక పరిపుష్టికి రాష్ట్రప్రభుత్వం ఊతమిస్తోంది.

- రాష్ట్ర ప్రభుత్వం మత సామరస్యాన్ని పరిరక్షించేందుకు కట్టుబడి ఉంది. అందుకే గత కొద్ది కాలంగా రాష్ట్రంలో ఎక్కడా మతకలహాలు జరగలేదు.
- రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఎంతో మెరుగుపడింది.
- ఐ. ఎస్. ఐ కార్యకలాపాలను నిరోధించడంలో కూడా రాష్ట్ర పోలీసులు ప్రశంసాపూర్వకమైన పాత్ర పోషించారు. రాష్ట్రంలో పోలీసుల చర్యల వల్ల ఎస్.సి, ఎస్. టిలపై అత్యాచారాలు గణనీయంగా తగ్గాయి.





- గత ఐదేళ్లలో నక్సలైట్ల హింస కూడా దాదాపు 50 శాతం తగ్గింది. గత ఏడాదిలో 736 మంది ముఖ్య నాయకులను అరెస్టు చేయగా 348 మంది నక్సలైట్లు ప్రభుత్వానికి లొంగిపోయారు.
- విజన్ 2020 లక్ష్యాల ప్రకారం పోలీసు వ్యవస్థను క్రమపద్ధతిలో పటిష్టపరచడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో నేరాల సంఖ్య దేశంలోనే తక్కువగా ఉంది.
- 1998లో అఖిలభారత సగటు (ప్రతి లక్ష జనాభాకు) నేరాలు 178.8 కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 165.2గా ఉంది. దేశంలోని చాలా రాష్ట్రాల్లో సగటు ఇంతకన్నా ఎక్కువ ఉంది.
- అదే విధంగా 1999లో అఖిల భారత స్థాయిలో సగటు నేరాలు 200.9 కాగా, మన రాష్ట్రంలో 148.6గా ఉంది.
- గత నాలుగు సంవత్సరాలలో హత్యలు, ఘర్షణలు తగ్గుముఖం పట్టాయి. 1996లో 2395 హత్యలు జరగగా, 1997లో 2688 జరిగాయి. 1998లో 2751 జరగగా 1999లో 2519 జరిగాయి. అదే విధంగా 2000 సంవత్సరంలో 2505, 2001లో 2428 జరిగాయి. 2002లో 2351 హత్యలు జరగగా 2003 మార్చి ఆఖరు వరకు 788 హత్యలు జరిగాయి.
- ఘర్షణల విషయానికి వస్తే, 1998లో 3530, 1999లో 2673 జరిగాయి. 2000 సంవత్సరంలో 2131, 2001 సంవత్సరంలో 2700, 2002 సంవత్సరంలో 1860, 2003 మార్చి వరకు 713 ఘర్షణలు జరిగాయి. అదే విధంగా బందిపోటు దొంగతనాలు, దోపిడీలు కూడా గణనీయంగా తగ్గాయి. చోరీ కేసుల్లో కూడా ఎంతో తగ్గుముఖం కనిపిస్తోంది.
- గత ఆరు సంవత్సరాలలో రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో ముఠాకక్షలు తగ్గుముఖం పట్టాయి. పోలీసు శాఖ ఆధునీకరణకు రాష్ట్రప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంది. పోలీసులకు ఆధునిక ఆయుధాలను సమకూర్చడం, శిక్షణనిప్పించడంలో ప్రగతి సాధించింది. 7006 మైత్రి సంఘాలు ఏర్పాటు చేసి అందులో 2,74,895 మంది సభ్యులను చేర్చుకోవడం జరిగింది.
- కంప్యూటరీకరణలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ ముందంజవేస్తోంది. పోలీసు స్టేషన్ వరకు కంప్యూటరీకరణ పూర్తి అయింది. దాదాపు 2 లక్షల మంది నేరస్తుల వేలి ముద్రలను భద్రపరచడం జరిగింది. మన రాష్ట్రంలో అత్యంత అధునాతన ఫోరెన్సిక్ ల్యాబ్‌లు ఉన్నాయి. రాష్ట్రంలోని 8 కేంద్రాల్లో ప్రాంతీయ ఫోరెన్సిక్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది.
- ఇ-కాప్స్ కార్యక్రమాన్ని నాలుగు జిల్లాల్లో అమలు చేస్తుండగా, మరి కొన్ని జిల్లాలకు విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గత 8 ఏళ్లలో దాదాపు వెయ్యి మంది అధికారులను రిక్రూట్‌చేసి శిక్షణనివ్వడం జరిగింది.
- జైళ్ల పరిపాలనలో కూడా గణనీయమైన సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగింది. న్యాయస్థానాలు, జైళ్లను అనుసంధిస్తూ చేసే వీడియో కాన్ఫరెన్సింగ్ ఎంతో సమర్థవంతమైనదిగా రుజువైంది. ప్రయాణీకుల్లో భద్రతాభావాన్ని కలుగచేసేందుకు ప్రభుత్వం హైవేస్ పెట్రోలింగ్‌ను ప్రవేశపెట్టింది.
- ఇలాంటి అన్ని చర్యల వల్ల ఆంధ్రప్రదేశ్ సురక్షిత ప్రాంతంగా మారింది.

## సుపరిపాలన

- ★ దేశంలో తొలిసారిగా "సుపరిపాలన కేంద్రం" రాష్ట్రంలో ఏర్పాటు.
- ★ దేశంలోనే ప్రజలకు సుపరిపాలన అందించడానికి పెర్‌ఫార్మెన్స్ ఇండికేటర్ సిస్టమ్ ఏర్పాటు చేసిన తొలి రాష్ట్రం.
- ★ పది వేల మందికి పైగా మేనేజర్ స్థాయి సిబ్బందికి శిక్షణ పూర్తి.
- ★ ప్రతి విభాగానికీ కింది స్థాయి నుంచి పనితీరు మదింపుతో ఎక్కడికక్కడ బాధ్యతాయుతంగా వ్యవహరించేలా చూడడం. ఇప్పటికే పలు నిబంధనల సరళీకృతం.
- ★ ఫైళ్ళ పరిష్కారంలో జాప్యాన్ని నివారించేందుకు అనవసర స్థాయిలను తొలగించడం.
- ★ సచివాలయంలో ఒక ఫైలుపై నిర్ణయం తీసుకోవడానికి గరిష్ఠంగా మూడు స్థాయిల నిర్దేశం.

★ జాప్యాన్ని నివారించేందుకు, సత్వర నిర్ణయాలకు వీలుగా వీడియో కాన్ఫరెన్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభుత్వం వినియోగించుకోవడం.

ప్రజల కోసం నిబద్ధతతో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సేవలను, పథకాలను కూడా మెరుగైన రీతిలో అందించడానికి ఎంతో తపనపడుతోంది. ఇందుకోసమే సుపరిపాలనపై ప్రభుత్వం 1999లో ఒక టాస్క్‌ఫోర్స్‌ను నెలకొల్పింది. ప్రజలకు అందించే సేవలను మెరుగుపరచడానికి గల అవకాశాలను పరిశీలించే బాధ్యతను ఈ టాస్క్‌ఫోర్స్‌కి అప్పగించారు. ఈ టాస్క్‌ఫోర్స్ చేసిన సిఫార్సుల్లో ముఖ్యమైనది సుపరిపాలనా కేంద్ర స్థాపన. పరిపాలనను మెరుగుపరచడానికి, ఆ క్రమంలో ప్రభుత్వానికి సహాయపడటానికి 2002 జనవరిలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ప్రాంగణంలో సుపరిపాలనా కేంద్రాన్ని ప్రారంభించారు. విజన్ 2020 లక్ష్యాలను చేరుకోవటంలో ప్రభుత్వానికి ఈ సుపరిపాలనా కేంద్రం సహాయపడుతుంది.

### సుపరిపాలనా కేంద్రం లక్ష్యాలు

- ప్రభుత్వ వ్యవస్థను సరళీకృతం చేయటం : ప్రజల దృక్కోణం నుంచి ప్రభుత్వ వ్యవహారాల ప్రక్రియను మెరుగుపరచటం.
- బాధ్యత వహించే విధానాలు : వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును అంచనా వేసే విధానాల రూపకల్పన. వివిధ శాఖలకు 'సిటిజన్ చార్టర్ల'ను రూపొందించటం.
- ఆర్థిక వ్యవహారాల నిర్వహణ : పారదర్శకత, బాధ్యత వహించటం, స్థానిక సంస్థలను బలోపేతం చేయటం.
- మానవ వనరుల నిర్వహణ : ప్రజలకు సేవ చేసే విధానాలు, నిర్వహణా పద్ధతుల రూపకల్పన
- స్పందించే ప్రభుత్వం : వికేంద్రీకరణను ప్రోత్సహించటం, భాగస్వామ్య యంత్రాంగాలను మెరుగుపరచటం.
- విధానాలు, పనితీరు : ముఖ్యమైన శాఖల పనితీరును వ్యూహాత్మకంగా సమీక్షించటం, విధాన సామర్థ్యాన్ని పెంపొందించటం.

- రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం ధ్యేయంగా సరళమైన, నైతిక, బాధ్యతాయుత, ప్రతిస్పందించే పారదర్శకత కలిగిన పరిపాలనను అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.
- పాలనా తీరుతెన్నులను మరింత మెరుగుపర్చేందుకు విస్తృత చర్యలు తీసుకొంటోంది.
పెంచేందుకు 'ఇ-గవర్నమెంట్'
- నాణ్యమైన సేవలను అందించేందుకు, పాలనా యంత్రాంగంలో అంతర్గత సామర్థ్యాన్ని దిశగా కృషి చేస్తోంది.
- ప్రభుత్వపరమైన సమాచారాన్ని ఇంటర్నెట్ ద్వారా పొందేందుకు, విస్తృత ఏర్పాట్లతో పనితీరులో అత్యంత పారదర్శకతను సాధించడానికి కృషి చేస్తున్నది.
- పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు స్వయం సహాయక బృందాల ద్వారా కృషి.
- సుపరిపాలనను అందించేందుకు, ప్రగతి సాధనకు ప్రభుత్వం ఇ-గవర్నెన్స్‌కు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది.
- పాలనా వ్యవస్థలో అవినీతి నిర్మూలనకు పటిష్ఠ చర్యలు. అన్ని రంగాలలో సంస్కరణల అమలుకు సమగ్ర కార్యక్రమం. విద్యుత్తు రంగమే ఇందుకు నిదర్శనం.
- ఆదాయ వృధాను అరికట్టడానికి అన్నిచోట్లా సంస్కరణలు అమలు.
- ఇటీవల కాలంలో ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఆర్థిక యాజమాన్యంలో గణనీయమైన మెరుగుదల.
- పరిశ్రమల ఏర్పాటుకు అడ్డంకులు తొలగించి, సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెట్టడం. భారత పరిశ్రమల సమాఖ్యచే పారిశ్రామిక పెట్టుబడులకు "మంచి వాతావరణం గల రాష్ట్రం"గా గుర్తింపు.
- ఐ.టి. ఎనేబుల్డ్ సర్వీసుల పరిశ్రమల ఏర్పాటుకు మంచి కేంద్రంగా హైదరాబాద్ నగరం గుర్తింపు.
- గత మార్చి నాటికి పారిశ్రామిక పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చిన మూడవ అతిపెద్ద రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.
- పౌర సేవలను బాగా మెరుగుపరచడం ద్వారా, వరుసగా నాలుగోసారి కూడా హైదరాబాద్ దేశంలో కెల్లా అత్యంత పరిశుభ్ర నగరం అవార్డును పొందగలిగింది.





- ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రాష్ట్రంలో 117 మున్సిపాలిటీలలో ఇ-సేవ విస్తరణ. సెలవు దినాల్లోనూ చెల్లింపు సౌకర్యం, సమయం, డబ్బు ఆదా. వినియోగ బిల్లుల చెల్లింపు. ధృవ పత్రాల జారీతో పాటు పలు ఇతర సేవలు అందుబాటు. మరిన్ని ఇతర సేవలకు ఇ-సౌకర్యం త్వరలో విస్తరణ.
- పరిపాలనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అభిలషిస్తున్న ముఖ్యాంశం ప్రజలకు SMART (S-Simple, M-Moral, A-Accountable, R-Responsive, T-Transparent) ప్రభుత్వాన్ని అందించటం.
- ప్రభుత్వ పరిపాలనకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు అర్థవంతమైన పరిష్కారాలు రూపొందించడం.

# పనితీరు సూచికలు

ప్రభుత్వంలోని వివిధ శాఖల పనితీరుని మెరుగుపరిచి, పరిపాలనను సక్రమంగా నడిపించడానికి, తద్వారా అభివృద్ధి సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూనే వుంది. ఈ ప్రయత్నాల్లో ఒక భాగమే పనితీరు సూచికల వ్యవస్థ ఏర్పాటు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ వ్యాసం వివరిస్తుంది. 200కు పైగా విభాగాల్లో అమలు చేస్తున్న ఈ విధానం కింద అట్టడుగు స్థాయి నుంచి పై వరకు వివిధ స్థాయిల సిబ్బంది పనితీరును నెలవారీ, త్రైమాసిక, వార్షిక నివేదికల ద్వారా ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు సమీక్షిస్తారు. నిర్ణీత లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యోగుల పనితీరు ప్రాతిపదికగా వారికి నెలవారీ గ్రేడ్లు, సంచిత (క్యుములేటివ్) గేడ్లు ఇస్తారు. విజన్ 2020 లక్ష్యాల కోసం పనితీరు సూచికలను ఆంధ్రప్రదేశ్ ఒక సాధనంగా ఉపయోగించుకోవాలనుకుంటోంది. ప్రజలకు సేవలు, మౌలిక సదుపాయాలను అందించడంలో మెరుగైన ప్రమాణాలు సాధించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పనితీరు నిర్వహణపై దృష్టి సారించింది.

- ప్రజలకు జవాబుదారీ వహించేందుకు గాను అన్ని శాఖలు, విభాగాలు సిటిజన్ చార్టర్లను, పనితీరు నిర్వహణ వ్యవస్థలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- సిటిజన్ ఛార్టర్లు, సేవా ప్రమాణాలు ఆయా శాఖలు, విభాగాలు, సంస్థల నుంచి ప్రజలు ఏయే సేవలను ఆశించవచ్చు. వాటి విషయంలో పౌరులకు గల హక్కులు లేదా అధికారాలేమిటో తెలియజేసే జాబితాలు.
- అభివృద్ధి లక్ష్యాలు, విధానాలు, ప్రాధాన్యాలు, ప్రణాళికలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులు, బడ్జెట్లు, కార్యాచరణ ప్రణాళికలను ఈ పనితీరు నిర్వహణ వ్యవస్థ పనితీరుతో ముడిపెడుతుంది.
- పనితీరు సూచికలు, పర్యవేక్షణ, పనితీరు కొలమానాలు, పనితీరు ఆధారంగా అంచనా, సమీక్ష, సాఖ్యాల ప్రాతిపదికగా విధానాల రూపకల్పన మొదలైనవి ఇందులో భాగంగా ఉంటాయి.
- పనితీరు పరిశీలన అనేది ఒక నిరంతర ప్రక్రియ. ఇందులో భాగంగా ఒక ప్రాజెక్టు, కార్యక్రమం లేదా విధానం ఏవిధంగా అమలవుతోంది, ఆశించిన ఫలితాలు ఒనగూరుతున్నాయా లేదా అని నిర్ధారించుకోడానికి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి విశ్లేషించడం, నిర్దేశిత ప్రమాణాలతో సరిపోల్చుకోవడం జరుగుతుంది.
- పనితీరు సూచికలు, లక్ష్యాల రూపంలో ఫలితాలను క్రోడీకరించడం, విశ్లేషించడమే పనితీరు కొలమానం. అలాగే ఒక కార్యక్రమం లక్ష్యాలు ఎంతవరకు సమంజసమైనవో నిర్ధారించడం, పొదుపు, ప్రయోజకత్వాలను తెలుసుకోవడాన్ని అంచనాగా పరిగణించవచ్చు.
- కార్యక్రమాలు, పథకాలు అనుకున్న విధంగానే అమలు జరుగుతున్నాయా లేదా అని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవడమే 'పనితీరు ఆధారిత సమీక్ష'.

- ప్రక్రియతో సంబంధం ఉన్న భాగస్వాములందరూ అన్ని స్థాయిల్లో పాల్గొనే విధంగా పనితీరు నిర్వహణ వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తోంది.
- పనితీరు సూచికలను ఎంపిక చేయడం, కొలవదగిన లక్ష్యాలను నిర్దేశించడం, పరిశీలించడం, భిన్న ప్రమాణాల ప్రాతిపదికగా పనితీరును అంచనా వేయడం ఈ ప్రక్రియలో అత్యంత కీలకమైన అంశాలు.
- రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విభాగాలను 8 గ్రూపులుగా వర్గీకరించింది. విజన్ 2020 ప్రకారం ప్రభుత్వం నిర్వర్తించవలసి వున్న పాత్ర ఆధారంగా ఈ వర్గీకరణ సాగింది.
- పనితీరు సూచికలు అంటే ఏ సంస్థ అయినా తన లక్ష్యాలు, విలువలు సాధించడానికి అత్యంత ముఖ్యమైన కొలవదగిన అంశాలు.
- పనితీరు సూచికలను 1) ఇన్‌పుట్ సూచికలు : పొదుపు (ఒక యూనిట్‌కు అయ్యే ఖర్చు), సమర్థత (సమయం, డబ్బు, ఉద్యోగులు మొదలైన వనరుల వినియోగం)లకు సంబంధించినవి. 2) ఔట్‌పుట్ సూచికలు : ప్రయోజకత్వానికి సంబంధించినవి 3) ఫలితం సూచికలు : ఫలితం నాణ్యత, ప్రభావాలను కొలిచే సూచికలుగా విభజించవచ్చు.
- రెండున్నర సంవత్సరాలు తీవ్రంగా శ్రమించి మన రాష్ట్ర ప్రభుత్వం ఈ పనితీరు సూచికలను రూపొందించింది. స్వయంగా గౌరవనీయ ముఖ్యమంత్రి 300 గంటలు ఈ పనికి వెచ్చించారు.
- ప్రభుత్వానికి చెందిన వివిధ విభాగాలు, శాఖలు తమ ఇన్‌పుట్, ఔట్‌పుట్, ఫలితాల సూచికలను తయారుచేసి, కొన్ని పనితీరు సూచికలను రూపొందించి వాటిని కోర్, ఫంక్షనల్, డిపార్టుమెంటల్ సూచికలుగా వర్గీకరించాయి.
- ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో వివిధ విభాగాలు, ప్రభుత్వరంగ సంస్థల అధిపతులు అనుసరిస్తున్న సూచికలు 200కు పైగానే ఉన్నాయి.
- పనితీరు పరిశీలనలో కార్యక్రమాలు, పథకాల అమలుతో పాటు ఫలితాల విశ్లేషణ కూడా అంతర్భాగం.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్ల అటు అమలును, ఇటు ఫలితాలను రెండింటినీ ప్రతినెలా పరిశీలిస్తుంది.
- పనితీరును ఎప్పటికప్పుడు గమనిస్తూ కొలవడానికి ప్రభుత్వం నాలుగు 'ఎఫ్'ల నమూనాను అనుసరిస్తోంది. అవి : ఫంక్షన్ (విధి), ఫంక్షనరీ (నిర్వాహకుడు), ఫైనాన్స్ (నిధులు), ఫీల్డ్ (కార్యరంగం లేదా క్షేత్రం).
- ప్రతి విభాగం ప్రణాళికా శాఖకు ప్రతినెలా పనితీరు ఫలితాలను నివేదిస్తే ప్రణాళికా శాఖ సత్పరిపాలనా కేంద్రం సాయంతో వాటిని క్షుణ్ణంగా విశ్లేషించి, మదింపు చేస్తుంది.
- సత్పరిపాలనా కేంద్రం రూపకల్పన చేసిన ఏడు నమూనాలలో సమాచారాన్ని సేకరిస్తారు. నెలవారీ, సంచిత పనితీరు, ప్రక్రియ సూచికల తయారీకి ఇది ఉపయోగపడుతుంది.
- సాధించిన సంచిత లక్ష్యాల శాతం ఆధారంగా అన్ని విభాగాలకు, పరిధులకు, ఉద్యోగులకు ప్రతినెలా గ్రేడింగ్ ఇస్తారు.
- ముఖ్యమంత్రి, మంత్రులు ప్రతినెలా అన్ని విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును క్షుణ్ణంగా సమీక్షించి పురోగతిని గమనించి పనితీరు మెరుగుదలకై సిఫార్సులు చేస్తారు.
- పనితీరును మెరుగుపరిచేందుకు ఆయా విభాగాలు, సంస్థలు చేపట్టిన చర్యల నివేదికలను ఈ సమావేశాల్లో సమీక్షిస్తారు.
- అదేవిధంగా విభాగాల అధిపతులు, జిల్లా కలెక్టర్ల సమావేశం మూడు నెలలకు ఒకసారి జరుగుతుంది. ముఖ్యమంత్రి, అందరు మంత్రులు, అందరు కార్యదర్శులు, విలేఖరులు దీనికి హాజరవుతారు. వివిధ స్థాయిల్లో పనితీరును మెరుగుపరిచేందుకు ఒత్తిడి తెచ్చే సాధనాలుగా ఈ బహిరంగ సమావేశాలు పనిచేస్తాయి.





- పనితీరు ఆధారంగా ప్రోత్సాహకాలు, ఆంక్షల వ్యవస్థ ఒక దాన్ని ప్రవేశపెట్టే అంశాలన్నీ ప్రభుత్వం పరిశీలిస్తోంది.
- మంచి పనితీరు నిర్వహణా వ్యవస్థలను రూపొందించడానికి అభివృద్ధి చెందిన దేశాలకే అనేక దశాబ్దాల కాలం పట్టింది.
- ఆంధ్రప్రదేశ్ ఈ ప్రయోగాన్ని చేపట్టి రెండున్నర సంవత్సరాలే అయ్యింది. ఒకటి, రెండేళ్ళలో ఈ వ్యవస్థ మరింత సంపూర్ణతను సంతరించుకోవచ్చు.
- ప్రైవేటు రంగమైనా, ప్రభుత్వ రంగమైనా పనితీరును మెరుగుపరచాలంటే దాన్ని కొలవక తప్పదు. పనితీరును మెరుగుపరిచేందుకు ఈ పనితీరు నిర్వహణ వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ఒక సాధనంగా పరిగణిస్తోంది.

## నాడు - నేడు

## కీలక రంగాలపై పెరిగిన వ్యయం

| విభాగం | 1990-91 నుంచి 1994-95 వరకు (కోట్ల రూపాయలలో) | 1995-96 నుంచి 2000-01 వరకు (కోట్ల రూపాయలలో) | పెరుగుదల (శాతంలో) |
|---|---|---|---|
| మొత్తం ప్రణాళికా వ్యయం | 10,712.35 | 25,743.45 | 140.32 |
| విద్యారంగంలో మొత్తం వ్యయం | 6,695.81 | 15,877.57 | 137.13 |
| ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం | 2,211.36 | 5,711.73 | 158.29 |
| నీటి సరఫరా, పారిశుధ్యం, గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి | 1,279.66 | 3,559.20 | 178.14 |
| ఎస్.సి.,ఎస్.టి.,బి.సి.ల సంక్షేమం | 2,379.72 | 4,507.84 | 89.43 |
| వ్యవసాయం,అనుబంధరంగాలు | 2,068.96 | 3,901.66 | 88.58 |
| సాగు నీరు,వరదల నియంత్రణ | 5,424.28 | 11,771.79 | 117.02 |
| గ్రామీణాభివృద్ధి | 3,055.24 | 5,766.41 | 88.74 |
| రవాణా | 1,297.91 | 3,951.98 | 304.49 |
| పరిశ్రమలు, ఖనిజాలు | 891.02 | 1454.38 | 63.23 |

# అవినీతిపై సమరం

రాష్ట్ర ప్రజలకు అవినీతి లేని స్వచ్ఛమైన, సరళమైన పరిపాలనను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నది. రాష్ట్రంలో 'స్మార్ట్' (SMART, S=Simple, M=Moral, A=Accountable, R=Responsive, T=Transparent) పరిపాలనను అందించాలని ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకున్నది. సరళమైన, నైతికత కలిగిన, బాధ్యతాయుతమైన, స్పందించగలిగే, పారదర్శకతతో కూడిన పరిపాలనను నెలకొల్పడం ద్వారా అవినీతిని నిర్మూలించాలని ప్రభుత్వ వ్యూహం. ఈ దిశలో ప్రభుత్వం అనేక పరిపాలనా సంబంధమైన చర్యలు తీసుకుంది.

- ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదిలీల విషయంలో అవినీతిని నిర్మూలించి, పారదర్శకత పాటించేందుకుగాను కౌన్సిలింగ్ విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తోంది. ఎమ్‌సెట్ తదితర పరీక్షలకు హాజరైన విద్యార్థులకు సబ్జెక్టులు, సీట్ల కేటాయింపులో కూడా కౌన్సిలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.
- వివిధ ప్రభుత్వ శాఖలు చేసే కొనుగోళ్లలో అక్రమాలను నివారించడానికి ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని అవలంబించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.
- టెండర్ల అవకతవలను తొలగించడానికి టెండర్ సంస్కరణలను కూడా ప్రభుత్వం చేపట్టింది.
- ప్రభుత్వ సేవలను సరళం చేయడానికి ప్రభుత్వం ఇ-సేవను ప్రారంభించింది. త్వరలో ఇ-సేవా కేంద్రాలను రాష్ట్ర మంతటికీ విస్తరిస్తున్నది.
- ఫైళ్లను సత్వరం పరిష్కరించి పరిపాలనను వేగవంతం చేయడానికి ఫైళ్ల పరిష్కార వారోత్సవాలు నిర్వహించింది. 'స్మార్ట్ గవ్' కూడా ఈ దిశలో చేపట్టిన చర్యే.
- అవినీతి నిరోధక శాఖను బాగా చురుగ్గా పనిచేయిస్తూ, అవినీతిని నిర్మూలించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.
- ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, ప్రభుత్వ అధికారుల చుట్టూ ప్రజలు తిరగనవసరం లేకుండా, ప్రభుత్వాధికారులే ప్రజల దగ్గరకు వెళ్లి, వారి సమస్యలను పరిష్కరించడానికి; ప్రజలకు సాధికారత కల్పించడానికి ప్రభుత్వం 'జన్మభూమి' కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేసింది.
- అదేవిధంగా ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనుల వివరాలను, వ్యయాన్ని ప్రజలు తెలుసుకునేందుకు వీలుగా 'సోషల్ ఆడిట్' విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

# ప్రశంసలజల్లు

★ **I.T. in Andhra Pradesh is 'wonderful' and the Vision of its Chief Minister is 'amazing'.**
Ron Mason, President,
Jackson State University, Mississippi.
(Newstime - 6.9.2002)

★ **The Chief Minister N. Chandrababu Naidu seems to have an almost superhuman stamina! He leaves his entourage panting behind as he power walks from one appointment to another.**
(Times of India - 22.9.2002)





★ **Chandrababu Naidu is secular and he is doing several works for the uplift of minorities, particularly the Muslim community.**
A.R.Antualay, Senior Congress Leader,
Former Chief Minister of Maharashtra.
(Newstime-27.8.2002)

★ **Andhra Pradesh pioneered a change in the political agenda of the country and the State was instrumental in bringing development to the top of the National agenda.**
Arun Jaitely, Union Informatio & Broadcasting
Minister.
(Deccan Chronicle-3.11.2002)

★ **Andhra Pradesh has the distinction of winning 3 National Awards given to succesful SSIs by the Union Ministry of Small Scale Industries for the second consecutive year.**
(The Hindu - 21.8.2002)

★ **The Little Flower High School in Chirag Ali Lane bagged runners-up National Computer Literacy Award in 2002.**
(The Hindu - 5.9.2002)

★ Chandrababu Naidu : India's Virtual Visionary
World News / Asia - Pacific, January 31, 2000

★ **Hyderabad Ranks among the top 25 cyber cities in the world**
(Except from Global Finance, New York)

★ **Chandrababu Naidu has used his decisiveness and drive to transform the state.**
Business week, July 3rd, 2000

★ **Andhra Pradesh Chief Minister N.Chandrababu Naidu is one step ahead of the times.**
Mantram, March 2002

★ పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న ఉత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సి.ఎస్.ఐ) 2002 ఇ-గవర్నెన్స్ అవార్డును పొందింది. (ఈనాడు 17.10.2002)

★ జనాభా నియంత్రణ అన్ని రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యతాంశం కావాలి. జనాభా నియంత్రణలో వెనుకబడిన రాష్ట్రాలన్నీ ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ జనాభా విధానాలను ఆదర్శంగా తీసుకోవాలి.
కె.సి.పంత్, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు. (వార్త 26.9.2002)

★ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు చక్కని పరిపాలన అందిస్తున్నారు. బిజయ్ చక్రవర్తి, కేంద్ర జలవనరుల సహాయ మంత్రి.
(వార్త 26.8.2002)

★ సాంకేతిక విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా మారుతోంది. అద్భుత విజ్ఞానకేంద్రంగా రూపుదిద్దుకుంటోంది.
ఏ.ఐ.సి.టి. ఛైర్మన్ ఆర్.నటరాజన్. (ఈనాడు 3.9.2002)

★ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక పథకాల అమలులో డైనమిక్‌గా వ్యవహరిస్తున్నారు. రాబోయే సంవత్సరాలలో భారత దేశానికి చంద్రబాబు నాయుడు లాంటి నాయకులు అవసరం.
షాంగ్జి ప్రావిన్స్ వైస్ గవర్నర్ క్యూజన్. (ఈనాడు 28.8.2002)

★ దేశానికే ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకంగా మారే విధంగా, ఒక ఆర్థికశక్తిగా రూపుదిద్దుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ముందుచూపుతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు.

శ్రీలంక ప్రధాని రణిల్ విక్రమసింఘే. (ఈనాడు 24.8.200)

★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుపరిచే డ్వాక్రా, వెలుగు వంటి కార్యక్రమాలు ప్రశంసనీయం నేషనల్ కాంగ్రెస్ పార్టీ నేత శరద్ పవార్.

(వార్త 4.9.2002)

★ న్యూయార్క్‌లోని ఇల్యూమినేషన్ ఇంజనీరింగ్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా ప్రపంచంలోని వివిధ నగరాల ఎంట్రీలను పరిశీలించి హైదరాబాద్-సికిందరాబాద్ జంటనగరాల్లోని మోడర్న్ స్ట్రీట్‌లైటింగ్ డిజైనును తక్కువ విద్యుత్ వినియోగంతో ఎక్కువ కాంతినిచ్చే డిజైన్‌గా అంతర్జాతీయ అవార్డుకు ఎంపికచేసింది.

(ఈనాడు 23.8.2002)

★ రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుచూపు, డైనమిజమ్ వల్ల నేడు ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో త్వరితగతిన అభివృద్ధిని సాధిస్తోంది.

జపాన్ రాయబారి హిరాబాయాషి. (వార్త 19.8.2002)

★ పేదరిక నిర్మూలనకు, ఇ-గవర్నెన్స్‌ను సాధ్యమైనంతగా ప్రవేశపెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం.

గోబింద్ నాన్‌కాని, వైస్ ప్రెసిడెంట్, ఎకనామిక్ మేనేజిమెంట్ వర్క్, ప్రపంచబ్యాంకు. (ఈనాడు 3.8.2002)

★ ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పౌరులకు సేవలందిస్తున్న ఇ-సేవ కేంద్రాల నిర్వహణ అభినందనీయం.

మెక్సికో ట్రేడ్ జోన్ ఛైర్మన్ ఫ్లోరెన్సి మోమారిన్. (ఈనాడు 7.5.2002)

★ సమాచార, సాంకేతిక రంగం, ఇ-గవర్నెన్స్‌లో ఆంధ్రప్రదేశ్‌ను మా ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుంటుంది.

పాండిచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి. (ఆంధ్రప్రభ 22.6.2002)

★ ఆంధ్రప్రదేశ్ అతి తక్కువ కాలవ్యవధిలో ఉన్నత, సాంకేతిక విద్య, ఐ.టి, బయోటెక్నాలజీలలో గణనీయమైన ప్రగతి సాధించింది.

అమెరికా కాన్సుల్ జనరల్ బెర్నార్డ్ అల్బర్ట్. (ఈనాడు 23.7.2002)

★ ఆంధ్రప్రదేశ్‌ను చంద్రబాబు నాయుడు చక్కగా అభివృద్ధి చేశారు. ఈ విషయంలో ఆయన నుంచి నేను ఎంతో నేర్చుకునేందుకే ఇక్కడకు వచ్చాను.

ఓమ్ ప్రకాష్ చౌతాలా. (ఆంధ్రప్రభ 29.4.2002)

★ ఎస్.సి., ఎస్.టిల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆదర్శప్రాయం; ఇటువంటి కార్యక్రమాలను అనుసరించాలని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాస్తాము.

ఎస్.సి., ఎస్.టి. కమిషన్ ఛైర్మన్ బి.ఎస్.శాస్త్రి. (ఈనాడు 24.10.2002)

★ ఆంధ్రప్రదేశ్‌లో టూరిజం, ఫైనాన్షియల్ సర్వీసులు, హెల్త్‌కేర్ రంగాలలో పెట్టుబడులు పెట్టేందుకు ఆస్ట్రేలియా దేశపు వాణిజ్యవేత్తలు ఆసక్తి చూపుతున్నారు.

పెన్నె వెన్‌స్లే, ఆస్ట్రేలియా హై కమిషనర్, న్యూఢిల్లీ. (వార్త 24.9.2002)

★ భారతదేశంలో మిగతా నగరాలతో పోలిస్తే, హైదరాబాద్ పచ్చదనంతో కళకళలాడుతోంది. మలేషియా ప్రధాని మహతీర్ మహ్మద్.

(వార్త 17.10.2002)



